Published from Visakhapatnam

PRGI NO:APTEL/25/A1888

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com




విశాఖపట్నం | సంపుటి : 01 | సంచిక : 59 | ఆదివారం | ఫిబ్రవరి 1, 2026 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు : 12 | వెల : 3 రూ

Visakhapatnam | Vol.No : 01 | Issue No :59 | Sunday | 1 FEBRUARY 2026 | Editor : Ankireddypalle Ramamohan Reddy | Pages 12 | Rs 3/-

Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana

# ప్రజా సంక్షేమమే పరమావధి

ప్రజాభూమి ప్రతినిధి, చిత్తూరు/కుప్పం :

గత ఎన్నికల్లో సైకిల్ కు ఓటేసి ప్రజలు అభివృద్ధికి చోటిచ్చారని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. ప్రజా సంక్షేమమే పరమావధిగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని ఆయన స్పష్టం చేశారు. కుప్పం నియోజకవర్గం గుడిపల్లె మండలం బెగ్గిలపల్లెలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. బెగ్గిలపల్లెలో ముగ్గురు లబ్దిదారుల నివాసాలకు వెళ్లిన సీఎం మునెమ్మ అనే వృద్ధురాలికి వృద్ధాప్య పింఛను, చిన్న తాయమ్మ అనే మహిళకు వితంతు పింఛను, వెంకట రామప్ప అనే లబ్ధిదారుకు వృద్ధాప్య పింఛను అందించారు.

- మీ ఓటే మాకు మాకు శ్రీరామ రక్ష
- అభివృద్ధి కార్యక్రమాలకు కుప్పమే ప్రయోగశాల
- 2026లో రాష్ట్రవ్యాప్తంగా సంజీవని ప్రాజెక్టు అమలు
- ల్యాండ్ టైట్లింగ్ లాంటి నల్లచట్టం తెచ్చి గొప్పచట్టం అని చెప్పుకుంటున్నారు
- నివాసం నుంచి ప్రజావేదిక వరకూ ఇ-సైకిల్ తో ర్యాలీగా వచ్చిన సీఎం
- 24 గంటల్లో 5555 ఇ-సైకిళ్ల పంపిణీతో కుప్పానికి గిన్నీస్ రికార్డు
- కుప్పంలో పేదల సేవలో కార్యక్రమం ప్రజావేదికలో ముఖ్యమంత్రి చంద్రబాబు



లబ్ధిదారుల కుటుంబ సభ్యులతో మాట్లాడి వారి బాగోగులు అడిగి తెలుసుకున్నారు. ఆ గ్రామానికి వెళ్లే మార్గంలో తనను చూసేందుకు తరలి వచ్చిన మహిళలకు సీఎం చంద్రబాబు అప్యాయంగా పలకరించారు. గ్రామస్థుల నుంచి వినతిపత్రాలను స్వీకరించారు. అంతకుముందు బెగ్గిలపల్లె మండల పరిషత్ పాఠశాల విద్యార్థులతో సీఎం ముచ్చటించారు. అనంతరం పేదల సేవలో ప్రజా వేదిక బహిరంగ సభలో పాల్గొని ప్రసంగించారు. దేశంలోని ఏ రాష్ట్రమూ ఇవ్వనంత సంక్షేమాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అందిస్తున్నామని సీఎం వివరించారు. ప్రతీ నెలా రూ. 2730 కోట్ల మేర పెన్షన్ల రూపంలో లబ్ధిదారులకు అందిస్తున్నామని స్పష్టం చేశారు. పొరుగున తమిళనాడులో నెలకు రూ. 315 కోట్లు, కర్ణాటకలో రూ. 392 కోట్లు పెన్షన్లు నిమిత్తం ఖర్చు చేస్తున్నారని సీఎం అన్నారు. ఈ అంశాలను పరిగణనలోకి తీసుకుని ఏపీలో పేదలకు ఏ స్థాయిలో పెన్షన్ అందచేస్తున్నామనేది గుర్తించాలన్నారు.

2 - పేజీలో..



## కాంగోలో కోల్టన్ గనిలో కొండచరియలు విరిగిపడి 200 మందికి పైగా మృతి

కాంగో : తూర్పు డెమోక్రటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో (డిఆర్‌సి)లోని రుబయాలో కోల్టన్ గనిలో కొండచరియలు విరిగిపడి 200 మందికి పైగా మృతి చెందారు. ఈ విషయాన్ని విపత్తుశాఖ వెల్లడించింది. అయితే ప్రమాదం జరగడానికి గల కారణాలను విపత్తు శాఖ స్పష్టం చేయలేదు. ఈ ఘటన ఉత్తర కివు ప్రావిన్స్‌లోని రుబయా ప్రాంతంలో జరిగినట్లు స్థానిక, అంతర్జాతీయ మీడియా తెలిపింది. శుక్రవారం నాటికి ఉత్తర కివు ప్రాంత అధికారులు మృతుల సంఖ్యను 200గా ధృవీకరించినట్లు ప్రాంతీయ ప్రెస్ సర్వీస్ ప్రకటించింది. మృతులలో మైనర్లు, చిన్నారులు, వ్యాపారులు ఉన్నట్లు గవర్నర్ ప్రతినిధి లుబుంబా కాంబెరే ముయిసా రాయిటర్స్ మీడియాకు వెల్లడించారు. ఈ ప్రమాదంలో రక్షించిన వారిలో కొంతమందికి తీవ్ర గాయాలయ్యాయని ఆయన అన్నారు.

- మిగతా 2లో..



## నేడు పార్లమెంట్ ముందుకు కేంద్ర బడ్జెట్

- ఉదయం 11 గంటలకు బడ్జెట్ ప్రసంగం
- ప్రవేశ పెట్టనున్న నిర్మలాసీతారామన్
- ఆదాయపు పన్ను మినహాయింపులపైనే అందరి చూపు

న్యూఢిల్లీ : కేంద్రమంత్రి నిర్మలా సీతరామన్ ఆదివారం బడ్జెట్ ప్రవేశ పెట్టనున్నారు. ఈ వార్షిక బడ్జెట్ ఎప్పటిలాగే కొన్ని మెరుపులు, మరికొన్ని విరుపులు ఉండేలా ఉంటుందన్న చర్చ సాగుతోంది. పెద్దగా ప్రభావితం కాకపోవచ్చన్న అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ఉదయం 11 గంటలకు సభ ప్రారంభం కాగానే లోక్‌సభలో బడ్జెట్ ప్రవేశ పెడతారు.బడ్జెట్ ప్రసంగం అనంతరం సభ వాయిదా పడుతుంది. అయితే ఆదివారం ప్రవేశ పెట్టనున్న కేంద్ర ఆర్థిక బ్జడెట్ 2026 కోసం అందరూ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

2 - పేజీలో..

## ఎపిలో రెడ్ బుక్ రాజ్యాంగమే నడుస్తోంది



- చట్టాలకు పాతరేసి పానల చేస్తున్నారు
- లడ్డూలో కల్తీ లేదన్న అబద్దాలు ప్రచారం చేస్తారా
- నన్ను తిట్టిన వారిని మాత్రమే తిట్టాను..చంద్రబాబును కాదు
- వైకాపా నేత అంబటి రాంబాబు వివరణ

ప్రజాభూమి ప్రతినిధి, గుంటూరు :

ఏపీలో చట్టం లేదని, రెడ్‌బుక్ పరిపాలన మాత్రమే కొనసాగుతుందని వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు ధ్వజమెత్తారు. రాష్ట్రంలో పోలీసు రాజ్యాంగమే నడుస్తుందని ఆయన మండిపడ్డారు. శనివారం గుంటూరులో మీడియాతో మాట్లాడిన అంబటి.. కూటమి ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. లడ్డూలో జంతువుల కొవ్వు కలిసిందని చంద్రబాబు అన్నారు. ఎలాంటి కల్తీ జరగలేదని సీబీఐ నివేదిక చెప్పింది.

టీడీపీ మళ్లీ దుష్ప్రచారం చేస్తూ మళ్లీ ఫ్లెక్సీలు పెట్టింది. ఆ ఫ్లెక్సీలు తీసేయమని చెప్పా. నన్ను బూతులు తిడుతూ నానా హంగామా చేశారు. నన్ను తిట్టిన వారిని మాత్రమే తిట్టా. నేను చంద్రబాబున బూతులు తిట్టలేదు. నేను తిట్టి ఉండాల్సింది కాదు.. కానీ ఆవేశంలో తిట్టేశా. నన్ను తిట్టిన వాళ్లను తిట్టడం నా అంతరాత్మకు తప్పనిపించింది. కేసు పెట్టుకుంటే పెట్టుకోండి.. అరెస్ట్ చేస్తే చేసుకోండి.

2 - పేజీలో..

## సభ్య సమాజం తలదించుకునేలా అంబటి వ్యాఖ్యలు

- సీఎం పై అలాంటి వ్యాఖ్యలు చేయడం ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు
- అంబటి వ్యాఖ్యలను జగన్ రెడ్డి, ఆ పార్టీ నేతలు సమర్థిస్తారా?
- ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్



ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి:

చంద్రబాబు నాయుడు గారిని ఉద్దేశించి అంబటి రాంబాబు చేసిన వ్యాఖ్యలు అత్యంత జుగుప్సాకరంగా, సభ్యసమాజం తలదించుకునేలా ఉన్నాయని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ పేర్కొన్నారు. వైసీపీ మాజీ మంత్రులు అడ్డూ అదుపు లేకుండా రోడ్లపై తిరుగుతూ అసభ్య పదజాలంతో దూషణలకు దిగడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదని అన్నారు.

2 లో..



## మహారాష్ట్ర ఉపముఖ్యమంత్రిగా ప్రమాణం చేసిన సునేత్ర పవార్

ముంబయి : మహారాష్ట్ర ఉపముఖ్యమంత్రిగా ఎన్‌సిపి నేత అజిత్ పవార్ భార్య సునేత్ర పవార్ శనివారం ప్రమాణస్వీకారం చేశారు. ముంబయిలోని లోక్‌భవన్‌లో గవర్నర్ ఆచార్య దేవవ్రత్ సునేత్రా పవార్‌తో ప్రమాణస్వీకరాం చేయించారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి మహారాష్ట్ర మ్యుమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్, డిప్యూటీ ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే హాజరయ్యారు. కాగా, జనవరి 28న బారామతిలో జరిగిన విమాన ప్రమాదంలో అజిత్ పవార్ దుర్మరణం చెందారు. ఆ తర్వాత డిప్యూటీ సిఎం పదవికి మహాయతి కూటమి, ఎన్‌సిపి పార్టీ నేతలు సునేత్ర పవార్ ఎన్నుకున్నారు. దీంతో శనివారం సాయంత్రం ఈమె డిప్యూటీ సిఎంగా ప్రమాణం చేశారు.

## కల్తీ నెయ్యి వ్యవహారంలో వైసీపీ గుట్టురట్టు..

- ఇవిగో ఆధారాలు: పయ్యావుల కేశవ్
- టీటీడీ నెయ్యి కల్తీకి వైసీపీ ప్రభుత్వమే కారణమన్న పయ్యావుల
- 2022లోనే కల్తీపై సీఎఫ్‌టీఆర్ఐ నివేదిక ఇచ్చినా తొక్కిపెట్టారని ఆరోపణ
- నెయ్యిలో జంతువుల కొవ్వు ఉన్నట్లు ఎన్డీడీబీ రిపోర్ట్ నిర్ధారించిందని వెల్లడి
- దోషులను వదిలిపెట్టే ప్రసక్తే లేదని స్పష్టీకరణ



ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి :

తిరుమల లడ్డూ ప్రసాదం తయారీలో వాడిన నెయ్యిలో జంతువుల కొవ్వు కలిపారన్న ఆరోపణలపై ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ సంచలన విషయాలు వెల్లడించారు. ఈ కల్తీ వ్యవహారానికి పునాది వేసింది గత వైసీపీ ప్రభుత్వమేనని, ఇందుకు సంబంధించిన స్పష్టమైన ఆధారాలు ఉన్నాయని ఆయన తెలిపారు.

2 లో..

## కుప్పకూలిన బంగారం, వెండి..

- భారీగా పతనమైన ధరలు
- రికార్డు ర్యాలీ తర్వాత లాభాల స్వీకరణకు మొగ్గు చూపిన ఇన్వెస్టర్లు
- బలపడిన డాలర్.. పసిడి, వెండిపై తీవ్ర ప్రభావం
- ఇది తాత్కాలికమేనని, దీర్ఘకాలంలో సానుకూల సంకేతాలంటూ విశ్లేషకుల అంచనా



న్యూఢిల్లీ : రికార్డు స్థాయిలో పరుగులు పెట్టిన బంగారం, వెండి ధరలు ఈ వారం భారీ పతనాన్ని చవిచూశాయి. డాలర్ బలపడటం, ఇన్వెస్టర్లు పెద్ద ఎత్తున లాభాల స్వీకరణకు మొగ్గు చూపడంతో విలువైన లోహాల ధరలు ఒక్కసారిగా కుప్పకూలాయి. ఈ పరిణామంతో శుక్రవారం

2 - పేజీలో..

ప్రజాభూమి



# నేడు పార్లమెంట్ ముందుకు కేంద్ర బడ్జెట్

మొదటి పేజీ తరువాయి




ముఖ్యంగా పన్ను చెల్లింపుదారులు తమకు ఊరట లభించేలా బ్జడెట్ ఉంటుందనే ఆశతో ఉన్నారు. వారి ఆశలు నిజం చేసే దిశగానే కేంద్రం బ్జడెట్ ఉండనుందని సమాచారం. పన్నుల విషయంలో కీలక మార్పులు జరగవచ్చని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. బడ్జెట్ 2026లో ఆదాయపు పన్ను నిబంధనలో పలు మార్పులు రానున్నాయి. ముఖ్యంగా ఉద్యోగులు, స్వయం ఉపాధి పొందుతున్న వ్యక్తులు, సీనియర్ సిటిజన్లకు లాభం చేకూరేలా ఈ మార్పులను కేంద్రం తీసుకువస్తుందని సమాచారం. పన్ను నిర్మాణాన్ని సరళీకృతం చేయడం, పన్ను విషయంలో భారాన్ని తగ్గించడం, పారదర్శకత, డిజిటల్ పన్ను వ్యవస్థను ఎంచుకోవడానికి ఎక్కువ మందిని ప్రోత్సహించడమే లక్ష్యంగా బడ్జెట్ ఉండనుందన్న వార్తలు వస్తున్నాయి. పాత ఆదాయపు పన్ను చట్టం 1961 నుంచి.. కొత్త ఆదాయపు పన్ను చట్టం 2025 వరకు సరళమైన పరివర్తనలపై ప్రభుత్వం దృష్టి సారిస్తోంది. సత్వర పన్ను వాపసులు, సరళీకృత సమ్మతి కీలక లక్ష్యాలుగా ఉండనున్నాయని సమాచారం. వార్షిక సమాచార ప్రకటన, పన్ను చెల్లింపుదారుల సమాచార సారాంశం వంటి వ్యవస్థలు పన్ను దాఖలును సులభతరం చేశాయి. డిజిటల్ వ్యవస్థను మరింత నమ్మదగినదిగా, పారదర్శకంగా మార్చడంపై బడ్జెట్ 2026 దృష్టి సారించే అవకాశముంది. ఏఐని సరిగ్గా ఉపయోగించినట్లయితే పన్ను రిటర్న్‌లను ఆటోమేటిక్‌గా దాఖలు చేయొచ్చని, లోపాలను తగ్గించవచ్చని ఆర్థిక నిపుణులు అభిప్రాయపడుతున్నారు. పన్ను వాపసుల కోసం రియల్‌టైమ్ ట్రాకింగ్ వ్యవస్థ కూడా సాయపడనుంది. ఆదాయపు పన్ను కేసుల వేగవంతమైన పరిష్కారంపై ప్రాధాన్యం, క్రిప్టో, డిజిటల్ ఆస్తులపై స్పష్టమైన నియమాలకు ఉపయోగ పడుతుంది. మరోవైపు.. కొత్త పన్ను విధానం వచ్చినప్పటికీ కొన్ని అంశాల్లో పాత పన్ను విధానం అందుబాటులో ఉంటుందని సమాచారం. ముఖ్యంగా గృహ రుణాలు, బీమా ప్రీమియంలు, పదవీ విరమణ పొదుపులు, ఇతర పెట్టుబడులకు సంబంధించిన పన్ను తగ్గింపులకు సంబంధించి పాత విధానాలే ఉంటాయని తెలుస్తోంది. బాగా పన్ను రాయితీ కలిగిన వారు పాత పన్ను విధానం నుంచి ప్రయోజనం పొందడం కొనసాగించవచ్చు. అయితే తక్కువ పన్ను మినహాయింపులు ఉన్న వ్యక్తులు కొత్త విధానాన్ని మరింత ఆకర్షణీయంగా భావించవచ్చని నిపుణులు చెబుతున్నారు. సరైన విధానాన్ని ఎంచుకోవడం ప్రతి ఆర్థిక సంవత్సరంలో ఒక ముఖ్యమైన నిర్ణయం అవుతుంది. విద్యా, గృహ ఖర్చులు, రోజువారీ జీవన వ్యయాలను నిర్వహించే కుటుంబాలకు ఈ మార్పులు ఆర్థికంగా ఊపిరి పీల్చుకునే అవకాశాన్ని అందించవచ్చు. 2026లో ఆదాయపు పన్ను నియమాల మార్పు నుంచి సీనియర్ సిటిజన్లు కూడా ప్రయోజనం పొందవచ్చు. ముఖ్యంగా పెన్షన్ ఆదాయం, వాటి వడ్డీ ఆదాయాలపై సరళీకృత పన్ను విధించడం ద్వారా పన్ను దాఖలును సులభతరం చేస్తాయి. ఏది ఏమైనప్పటికీ.. ట్యాక్స్ ప్లేయర్లకు కేంద్రం శుభవార్త చెప్పనుందని ఆర్థిక నిపుణులు బలంగా చెబుతున్నారు. గత సంవత్సరం ప్రవేశ పెట్టిన పన్ను విధానం పెద్దగా ప్రయోజనకారిగా లేదన్న విమర్శలు వచ్చాయి.

## సంపాదకీయం

### బడ్జెట్ అంటేనే..పన్నులు, రాయితీలు.. కోతలు..!



బడ్జెట్ అంటేనే..పన్నులు, రాయితీలు.. కోతలు..కేటాయింపులు అన్న సంగతి తెలిసిందే. అయితే ఎన్ని బడ్జెట్లు వచ్చినా సగటు భారతీయుడి బతుకుమారడం లేదు. ఉద్యం రాక కొందరు, చేసిన అప్పలు తీర్చ లేక కొందరు..పంటలకు గిట్టుబాటు లేక కొందరు రైతులు..పంటల కోసం చేసిన అప్పలు తీర్చలేక మరికొందరు రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. దేశంలో మౌళికంగా మార్పులు తీసుకుని వచ్చేలా బడ్జెట ప్రభావం చేయలేకపోతోంది. అనేక విధాలుగా చేసే అవకావం ఉన్నా ప్రభు త్వాలు అచేతనంగా ఉంటున్నాయి. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను అర్థం చేసుకోని బడ్జెట్లు ఎన్ని ప్రవేశ పెట్టినా భారత్ ఆర్థిక ప్రగతి గొర్రతోక బెత్తెడే అన్న చందంగా ఉండిపోతోంది. యన ఆరథిక వ్యవస్థలను అర్థం చేసుకోలేక పోతున్నారు. వచ్చే సంపదను వృధా చేస్తు న్నారు. ప్రధానంగా రాజకీయంగా వారి దుబారా ఖర్చులకు ఎక్కువ మొత్తం వృదా అవుతోంది. రాజకీయ నేతల జీతాలు, పెన్షన్ల, విమాన ప్రయాణాలు, అద్దెలు, అలవెన్సులు ఇలా చెప్పకుంటూ పోతే చాంతాండంత జాబితా తయారవుతుంది. వీటిలో కోతపెట్టే పని ఏ బడ్జెట్ చేయలేక పోయింది. మోడీ గత 12 ఏళ్లుగా కూడా ఈ పనిచేయలేదు. ఇకముందు చేస్తారన్న గ్యారెంటీ లేదు. రాజకీయ నాయకుల విలాసాలకు ప్రజల డబ్బు ఖర్చు పెట్టాల్సి వస్తోంది. ప్రజలేమో అధికర ధరలు, పన్నులు, అప్పలతో తిప్పలు పడుతున్నారు. ఇక బడ్జెట్ విషయానికి వస్తే...గతంలో.. సంప్రదాయకంగా ఫిబ్రవరి చివరి రోజున సాయంత్రం 5 గంటలకు బడ్జెట్ ను ప్రవేశపెట్టేవారు. ఇంగ్లాండ్, భారత్ లలో ఒకేసారి ప్రకటనలు చేయగలిగే వలసరా జ్యాల యుగం నాటి సంప్రదా యంగా ఈ సమయం ఉంది. అయితే భారతదేశం లండన్ సమయం కంటే 4 గంటల 30 నిమిషాలు ముందుంది. కాబట్టి ఇండియా లో సాయంత్రం 5 గంటలకు బడ్జెట్ ను సమర్పించడం వల్ల యూకేలో మరుసటి రోజు ఉదయం పూట జరుగుతుంది. అయితే 1999లో అటల్ బిహారీ వాజ్‌పేయి ప్రభుత్వంలో అప్పటి ఆర్థిక మంత్రి యశ్వంత్ సిన్హా ఉదయం 11 గంటలకు బడ్జెట్‌ను ప్రవేశపెట్టి.. తొలిసారి సమయాన్ని మార్చారు. అప్పటి నుంచి బడ్జెట్‌లను ఉదయం 11 గంటలకు ప్రవేశపెడుతు న్నారు. ఒకప్పుడు బడ్జెట్‌ను ఫిబ్రవరి నెల చివరి రోజున ప్రవేశపెట్టేవారు. ఇది బ్రిటీష్ కాలం నుంచి వస్తున్న ఆచారం. అయితే 2017లో మోదీ ప్రభుత్వం ఈ పాత సంప్రదాయాన్ని మార్చేసింది. నాటి ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ బడ్జెట్ తేదీని ఫిబ్రవరి 1కి మార్చారు. మన దేశంలో కొత్త ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ 1న మొదలవుతుంది. ఫిబ్రవరి చివరలోబడ్జెట్ ప్రవేశపెడితే, దానిపై చర్చలు ముగిసిన.. నిధులు విడుదలయ్యే సరికి మే లేదా జూన్ నెల వచ్చేది. దీనివల్ల కొత్త పథకాలు ప్రారంభం కావడానికి ఆలస్యమయ్యేది. అందువల్ల ఫిబ్రవరి 1నే బడ్జెట్ ప్రవేశపెడితే.. ఏప్రిల్ 1 నాటికి అన్ని పక్రియలు పూర్తవుతాయి. 2017 నుంచి ఈ కారణంతోనే ఫిబ్రవరి 1న బడ్జెట్ ప్రవేశ పెడుతున్నారు. ఇకపోతే దేశ చరిత్రలోనే తొలిసారిగా ఆదివారం నాడు కేంద్ర బడ్జెట్ ప్రవేశపెట్టబోతున్నారు. ఫిబ్రవరి 1 ఆదివారం అయినా సంప్రదాయం మేరకు బడ్జెట్ ప్రతిపాదనలకు పార్లమెంట్ సిద్ధంగా ఉంది. వరుసగా 9వసారి ఫిబ్రవరి 1న ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంటులో బడ్జెట్ ను ప్రవేశపెడతారు. ఆదాయపు పన్ను స్లాబ్‌లలో ఏవైనా మార్పులు ఉంటాయా? అని మధ్యతరగతి ప్రజలు ఆశగా ఎదురుచూస్తున్నారు. ముఖ్యంగా స్టాండర్డ్ డిడక్షన్ పరిమితిని పెంచుతారని ప్రచారం జరుగుతోంది. ఈ ప్రకటనలు మీ భవిష్యత్తు పొదుపు, పన్ను బాధ్యతలపై నేరుగా ప్రభావం చూపుతాయి. గ్యాస్ సిలిండర్ ధరల సవరణ ప్రతి నెల ఒకటో తేదీన ఆయిల్ కంపెనీలు ఎల్‌పీజీ ధరలను సమీక్షిస్తాయి. అంతర్జాతీయంగా క్రూడ్ ఆయిల్ ధరల్లో వస్తున్న మార్పుల వల్ల ఫిబ్రవరి 1 ఉదయం 6 గంటలకే కొత్త ధరలు వెల్లడికానున్నాయి. కమర్షియల్ సిలిండర్లతో పాటు డొమెస్టిక్ గ్యాస్ ధరలు తగ్గుతాయా లేదా పెరుగుతాయా అనేది నేడు తేలిపోతుంది.బ్యాంకింగ్, సేవింగ్స్ ఖాతాల్లో మార్పులు ఫిబ్రవరి 1 నుంచి ఐసీఐసీఐ , హెచ్‌డిఎఫ్‌సి వంటి ప్రధాన బ్యాంకులు తమ సేవా రుసుములను మార్చుతున్నాయి. ముఖ్యంగా క్రెడిట్ కార్డ్ రివార్డ్ పాయింట్లు, రెంట్ పేమెంట్స్‌పై అదనపు ఛార్జీలు , మినిమమ్ బ్యాలెన్స్ మెయింటెనెన్స్ నియమాలు మారబోతున్నాయి. కొన్ని బ్యాంకులు తమ ఫిక్స్‌డ్ డిపాజిట్ వడ్డీ రేట్లను కూడా సవరించే అవకాశం ఉంది. ఇవన్నీ ఇలావుంటే దేశ ద్రవ్యలోటు 2025 డిసెంబరు చివరకు రూ.8.55 లక్షల కోట్లుగా నమోదైంది. 2025-26 ఆర్థిక సంవత్సరానికి ద్రవ్యలోటు, జీడీపీలో 4.4శాతం లేదా రూ.15.69 లక్షల కోట్లుగా ఉండొచ్చని కేంద్రం అంచనా వేసింది. ఈ అంచనాల్లో తాజా గణాంకాలు 54.5 శాతానికి సమానం. 2024-25 ఇదే సమయంలో ద్రవ్యలోటు బడ్జెట్ లక్ష్యంలో 56.7 శాతంగా ఉంది. ప్రభుత్వ ఆదాయ, వ్యయాల వ్యత్యాసాన్ని ద్రవ్యలోటుగా పరిగణిస్తారు. కంట్రోలర్ జనరల్ ఆఫ్ అకౌంట్స్ గణాంకాల ప్రకారం.. డిసెంబరు చివరకు ప్రభుత్వానికి రూ.25.25 లక్షల కోట్ల ఆదాయం వచ్చింది. బడ్జెట్ అంచనాల్లో ఈ మొత్తం 72.2 శాతానికి సమానం. ఇందులో రూ.19.39 లక్షల కోట్లు పన్నుల రూపేణ, రూ.5.39 లక్షల కోట్లు పన్నేతర ఆదాయంగా లభించింది. రుణ రహిత పెట్టుబడి సాధనాల్లో రూ.46,047 కోట్లు సమకూరాయి. ఏప్రిల్- డిసెంబరు నెలల్లో పన్ను ఆదాయంలో వాటా రూపేణ రాష్ట్రాలకు రూ.10.38 లక్షల కోట్లు బదిలీ చేశారు. 2024-25 ఇదే కాలంలో బదిలీ చేసిన మొత్తం కంటే ఇది రూ.1.37 లక్షల కోట్లు అధికం. ఏప్రిల్-డిసెంబరులో మొత్తం ప్రభుత్వ వ్యయాలు రూ.33.8 లక్షల కోట్లకు చేరాయి. బ్జడెట్ అంచనాల్లో ఇవి 66.7 శాతానికి సమానం. ఇందులో రూ.25.93 లక్షల కోట్లు రెవెన్యూ వ్యయాలు కాగా.. రూ.7.87 లక్షల కోట్లు పెట్టుబడి వ్యయాలు. రెవెన్యూ వ్యయాల్లో రూ.9.11 లక్షల కోట్లు వడ్డీ చెల్లింపులకు, రూ.3.17 లక్షల కోట్లు ప్రధాన రాయితీలకు వెచ్చించారు. ఇంతగా లోటు ఉన్నప్పటికీ ఆదాయం బాగానే ఉంటోంది. అంటే వృధా ఖర్చుల కారణంగా ద్రవ్యలోటు పెరుగుతోంది. దీనికి నిర్మలమ్మ సమాధానం బడ్జెట్‌లో లభిస్తుందా లేదా అన్నది చూడాలి. వృధాఖర్చుల, అనవసర పథకాలు వంటివన్నీ పక్కన పెడితే తప్ప దేశం గట్టెక్కదు.

# ప్రజా సంక్షేమమే పరమావధి



కూటమి అధికారంలోకి వచ్చాక అమలు చేసిన సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్ అయ్యాయని అన్నారు. ఎంత మంది పిల్లలున్నా అందరికీ తల్లికి వందనం పథకం వర్తింప చేశామన్నారు. దీపం-2.0 పథకం కింద గ్యాస్ సిలిండర్లు ఇచ్చామని వివరించారు. అన్ని రంగాల్లోనూ మహిళలకు ప్రాధాన్యం కల్పించింది టీడీపీనే అని అన్నారు. ఆస్తిలో సమాన హక్కు ఎన్టీఆర్ కల్పిస్తే తాను 33 శాతం రిజర్వేషన్లను ఉద్యోగాలు, విద్యా సంస్థల్లో అమలు చేసినట్టు వివరించారు. త్వరలో చట్ట సభల్లో 33 శాతం రిజర్వేషన్లు రానున్నాయన్నారు. సమీప భవిష్యత్తులో మహిళలు ఎంపీలు, ఎమ్మెల్యేలు ప్రజాప్రతినిధులుగా ఎదుగుతారని అన్నారు. వన్ ఫ్యామిలీ వన్ ఎంట్రప్రెన్యూర్ ద్వారా లక్ష మంది మహిళా పారిశ్రామిక వేత్తలను తయారు చేసే లక్ష్యాన్ని మరింత పెంచుతామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. డ్వాక్రా సంఘాల్లోని మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని సీఎం ఆకాంక్షించారు.

**అభివృద్ధి కార్యక్రమాలకు కుప్పం ఓ ప్రయోగశాల**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు కుప్పం నియోజకవర్గమే ఓ ప్రయోగశాల అని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. అక్కడ అమలు చేసి విజయవంతమైన మోడళ్లను రాష్ట్రవ్యాప్తంగా అమలు చేసి విజయం సాధిస్తున్నామని తెలిపారు. కుప్పంలో పైలట్ గా ప్రారంభించి విజయవంతమైన డిజిటల్ హెల్త్ రికార్డుల ప్రాజెక్టు సంజీవనిని ఈ ఏడాదిలో రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తామని సీఎం అన్నారు. మెరుగైన వైద్యాన్ని సేలవను ప్రజల ఇంటి వద్దకే అందుబాటులోకి తెచ్చేలా ఈ సంజీవని ప్రాజెక్టు అమలు చేయాలని నిర్ణయించినట్టు స్పష్టం చేశారు. ఫోన్ల ద్వారా వైద్యుల అప్పాయింట్మెంట్లు, నాణ్యమైన వైద్య సేవలు అందేలా ఈ ప్రాజెక్టు ఉపకరిస్తుందన్నారు. సోలార్ రూఫ్ టాప్ ద్వారా ప్రజలకు విద్యుత్ భారం తగ్గేలా చూస్తున్నామని.. కుప్పం నియోజకవర్గంలో ఈ ప్రాజెక్టును సమర్థంగా అమలు చేస్తామన్నారు. హంద్రీనీవా ద్వారా కృష్ణా జలాలను తీసుకువచ్చి రైతులకు నీళ్లు అందించామని సీఎం అన్నారు. నియోజకవర్గంలో వర్షపు నీటిని కూడా సద్వినియోగం చేసుకునేలా లింక్ కెనాల్స్, చెరువులను అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందించామని వివరించారు. కుప్పంలోని యువత ఉపాధి కోసం ఇతర ప్రాంతాలకు వలస వెళ్లకుండా ఇండస్ట్రియల్ పార్కును ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. రూ. 7088 కోట్ల పెట్టుబడులతో 16 పరిశ్రమలు వచ్చాయని వీటి ద్వారా 34 వేల పైచిలుకు మందికి ఉద్యోగాలు వస్తాయన్నారు. ప్రత్యక్షంగా, పరోక్షంగా 70 వేల మందికి ఉపాధి లభించేలా చేస్తున్నామని సీఎం స్పష్టం చేశారు. ప్రస్తుత పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా ఆదిత్య బిర్లా సంస్థతో కలిసి మల్టీ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ను ప్రారంభించామని తెలిపారు. వర్క్ ఫ్రం హోం చేసుకునే వారికి... ఆఫీసు స్పేస్ లేని వారికి ఉపయోగపడేలా కుప్పంలో రాష్ట్రంలోనే తొలి కో-వర్కింగ్ స్పేస్ ను ఏర్పాటు చేశామని అన్నారు. కంగుంది ప్రాంతాన్ని పర్యాటకంగా తీర్చిదిద్దుతున్నామని అన్నారు. రాక్ క్లైబింగ్ పార్కును కూడా అభివృద్ధి చేశామన్నారు. ఫ్లవర్ ఫెస్టివల్ ద్వారా పర్యాటకానికి దారులు తెరిచామని.. ఇక్కడ హోం స్టేలు కూడా అద్భుతంగా తీర్చిదిద్దారన్నారు. మొత్తంగా కుప్పంలో ప్రతీ ఒక్కరికీ ఉపాధి కల్పించే ప్రయత్నం చేస్తున్నామని దానిని సద్వినియోగం చేసుకోవాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. హంద్రీనీవా, గాలేరు నగరి సహా రాయలసీమలోని అన్ని ప్రాజెక్టులూ పూర్తి చేస్తామన్నారు. స్వర్ణాంధ్ర విజన్ తో ఏపీని అగ్రస్థానంలో నిలబెడతామని కుప్పం అభివృద్దే దానికి మొదటి మెట్టని ముఖ్యమంత్రి వివరించారు.

**ఐదేళ్ల పాటు పట్టి పీడించటం వల్లే రాష్ట్రానికి కష్టాలు**

విధ్వంస పాలనతో రాష్ట్ర అభివృద్ధిని వెనక్కు నెట్టారని.. వైసీపీ ఐదేళ్ల పాలన కారణంగానే కూటమి ప్రభుత్వానికి వారసత్వ సమస్యలు వచ్చాయని ముఖ్యమంత్రి ఆక్షేపించారు. ప్రజల ఆస్తులపై ఫొటోలు వేసుకున్నారని, గెలాక్సీ గ్రానైట్ తో సరిహద్దు రాళ్లు తయారు చేయించి వాటిపై బొమ్మలు ముద్రించారని అన్నారు. దీనికోసం రూ.700 కోట్ల ప్రజాధనం దుర్వినియోగం చేశారన్నారు. దుర్మార్గం చేసింది చాలక తమ పాలనే బెటర్ అంటూ ఇప్పుడు మాట్లాడుతున్నారని ముఖ్యమంత్రి ఎద్దేవా చేశారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్టు పేరుతో ఓ నల్ల చట్టం తెచ్చారని.. భూ వివాదాలు వస్తే స్థానిక కోర్టులకు వెళ్లే అవకాశం లేకుండా చేశారన్నారు. ప్రజల ఆస్తులు కాజేసే ఘోరమైన చట్టం చేసి తనదే గొప్ప చట్టం అంటూ బుకాయిస్తున్నారని సీఎం అన్నారు. 22 ఏ పేరుతో భూ వివాదాలు సృష్టించారని ఆ వివాదాలు పరిష్కరించేందుకు ఆయన పెట్టుకున్న గుమస్తాకే అప్పగించేలా చట్టం చేసుకున్నారని ఆక్షేపించారు. గత ప్రభుత్వం చేసిన నల్ల చట్టాన్ని రద్దు చేసి... ఆ పాలనలో జరిగిన సర్వే తప్పిదాలను సరిచేస్తున్నామని అన్నారు. ఎవరూ ట్యాంపర్ చేయలేని విధంగా ఆధునిక టెక్నాలజీని వినియోగించి పట్టాదారు పాస్ పుస్తకాలను ముద్రించి అందిస్తున్నామని అన్నారు. పేదలకు అండగా ఉండేలా వివిధ రకాల కార్యక్రమాలను కూటమి ప్రభుత్వం చేపట్టిందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు, జిల్లా కలెక్టర్ సహా ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

**పర్యావరణ పరిరక్షణ- మహిళా సాధికారిత లక్ష్యంగా ఇ-సైకిళ్ల పంపిణీ :** పర్యావరణ పరిరక్షణ- సాధికారత లక్ష్యంగా మహిళలకు ఇ-సైకిళ్లను ముఖ్యమంత్రి పంపిణీ చేశారు. 24 గంటల వ్యవధిలో 5555 సైకిళ్లను లబ్దిదారులకు పంపిణీ చేసి గిన్నీస్ వరల్డ్ రికార్డును కుప్పం నియోజకవర్గం నమోదు చేసింది. ఇ-సైకిళ్లను ఇంత పెద్ద సంఖ్యలో పంపిణీ చేయటంపై ఈ రికార్డు నమోదు అయినట్టు గిన్నీస్ వరల్డ్ బుక్ అజుడికేటర్ ప్రకటించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, సైకిళ్ల తయారీ సంస్థ ఇ-మోటరాడ్ ప్రతినిధులకు సర్టిఫికెట్ అందించారు. కుప్పాన్ని కాలుష్య రహితంగా చేసేందుకు తీసుకున్న చర్యల్లో భాగంగా 5555 ఇ-సైకిళ్లను పంపిణీ చేసినట్టు ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ఇ- సైకిళ్లకు సూపర్ సైకిల్ అని పేరుపెట్టినట్టు సీఎం వివరించారు. 60 కిలోమీటర్ల వరకూ సైకిల్ పైనే ప్రయాణించి పనులు చేసుకోవచ్చని సీఎం తెలిపారు. వీటి ద్వారా ప్రజారోగ్యాన్ని కాపాడటంతో పాటు కాలుష్యాన్ని కూడా తగ్గించేలా చూస్తున్నామని అన్నారు. ఇ-సైకిళ్ల వినియోగం ద్వారా ప్రతీ కుటుంబం రూ.1000 నుంచి 1500 వరకూ ఆదా చేసుకోవచ్చని అన్నారు. స్కూటర్ ద్వారా ప్రతీ కిలోమీటరు ప్రయాణానికి 68 గ్రాముల మేర కార్బన్ డై ఆక్సైడ్ విడుదలై కలుషితం అవుతుందని.. ఇ-సైకిల్ ద్వారా కేవలం 15 గ్రాములు మాత్రమే పరోక్షంగా వస్తుందని తద్వారా 75 శాతం ఉద్గారాలు తగ్గుతాయన్నారు. ప్రతీ వెయ్యి ఇ- సైకిళ్ల ద్వారా ఏడాదికి 37 టన్నుల కార్బన్ డై ఆక్సైడ్ తగ్గుతుందని ముఖ్యమంత్రి అన్నారు. సైకిల్ అంటే పురోగతికి చిహ్నమని.. ఇ-సైకిల్ ఈ తరానికి సింబల్ గా నిలుస్తుందని అన్నారు. కడుపల్లెలోని తన నివాసం నుంచి ముఖ్యమంత్రి ఇ- సైకిళ్లపై ర్యాలీగా ప్రజా వేదిక వద్దకు చేరుకున్నారు. దాదాపు ఏడు కిలోమీటర్ల మేర హుషారుగా సైకిల్ తొక్కిన ముఖ్యమంత్రి మార్గమధ్యంలో ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు సాగారు.

## కాంగోలో కోల్టన్ గనిలో కొండచరియలు విరిగిపడి 200 మందికి పైగా మృతి

కాగా, ప్రపంచ కోల్టాన్ ఉత్పత్తిలో రుబయా గనులు దాదాపు 15 శాతం వాటా కలిగి ఉన్నాయి. ఈ ఖనిజాన్ని టాంటలమ్‌ను పొందెందుకు ప్రాసెస్ చేస్తారు. దీనిని మొబైల్ ఫోన్లు, కంప్యూటర్లు, ఏరోస్పేస్ భాగాలు, గ్యాస్ టర్బైన్‌ల తయారీలో ఉపయోగిస్తారు.

## సభ్య సమాజం తలదించుకునేలా అంబటి వ్యాఖ్యలు

మొదటి పేజీ తరువాయి

కల్తీ లడ్డు వ్యవహారంలో అడ్డంగా దొరికిన వైసీపీ ఇప్పుడు ప్రజల దృష్టిని మళ్లించేందుకు డైవర్షన్ పాలిటిక్స్‌కు పాల్పడుతోందని మంత్రి విమర్శించారు. అందులో భాగంగానే అంబటి రాంబాబు చేస్తున్న వ్యాఖ్యలు ఉన్నాయని స్పష్టం చేశారు. "అంబటికి వయసు పెరిగింది కానీ బుద్ధి మారలేదు. ఆయన వ్యాఖ్యలు కుటుంబ సభ్యులు కూడా అసహ్యించుకునే స్థాయిలో ఉన్నాయి" అని మంత్రి ఘాటుగా వ్యాఖ్యానించారు. ఒకసారి ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత తిరిగి అసెంబ్లీకి రావడానికి పాతికేళ్లు పట్టిన వ్యక్తి, ఇప్పుడు ఇతరులపై నోటి దూలతో విరుచుకుపడడం హాస్యాస్పదమని ఎద్దేవా చేశారు. ఇలాంటి భాష, ఇలాంటి ప్రవర్తనతో అంబటి ఇకపై ప్రజా ప్రతినిధిగా మారే అవకాశం లేదని మంత్రి గొట్టిపాటి స్పష్టం చేశారు. చంద్రబాబు నాయుడు గారిని ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలు వాస్తవానికి అంబటికే వర్తిస్తాయని ఆయన అన్నారు. చివరగా, "అంబటి వ్యాఖ్యలపై వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి ఏం సమాధానం చెబుతారు? పార్టీ ఇలాంటి దూషణల సంస్కృతిని సమర్థిస్తుందా?" అంటూ మంత్రి గొట్టిపాటి ప్రశ్నించారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారని, తగిన సమయంలో తగిన తీర్పు ఇస్తారని ఆయన హెచ్చరించారు.


## కుప్పకూలిన బంగారం, వెండి..

మొదటి పేజీ తరువాయి

ఒక్కరోజే ఎంసీఎక్స్ గోల్డ్ ఫ్యూచర్స్ 9 శాతం పడిపోగా, సిల్వర్ ఫ్యూచర్స్ ఏకంగా 25 శాతం మేర నష్టపోయింది.


ఎంసీఎక్స్ మార్కెట్లో బంగారం ఫ్యూచర్స్ ధర రూ. 1,49,075 వద్ద ఉండగా, కిలో వెండి ఫ్యూచర్స్ ధర రూ. 2,91,922 వద్ద ట్రేడవుతోంది. ఇండియా బులియన్ అండ్ జువెలర్స్ అసోసియేషన్ (×దీజీూ) లెక్కల ప్రకారం 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం గత ముగింపు ధర రూ. 1,75,340 నుంచి రూ. 1,65,795కి తగ్గింది. అమెరికా ఫెడరల్ రిజర్వ్ తదుపరి ఛైర్మన్‌గా కెవిన్ వార్ష్‌ను అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నామినేట్ చేయడంతో డాలర్ విలువ పుంజుకుంది. ద్రవ్యోల్బణాన్ని నియంత్రించేందుకు వార్ష్ కఠిన వైఖరితో ఉంటారని, వడ్డీ రేట్ల పెంపును సమర్థిస్తారనే అంచనాలు వెలువడ్డాయి. దీంతో డాలర్ బలపడి, బంగారం, వెండి వంటి విలువైన లోహాలలో అమ్మకాలు వెల్లువెత్తాయి. అయితే, మార్కెట్ విశ్లేషకులు దీనిని 'హెల్తీ కరెక్షన్'గా అభివర్ణిస్తున్నారు. ఇది తాత్కాలికమేనని, దీర్ఘకాలికంగా మార్కెట్ బలహీనపడినట్లు కాదని స్పష్టం చేశారు. వివిధ దేశాల సెంట్రల్ బ్యాంకులు నిరంతరం బంగారం కొనుగోలు చేస్తుండటం, అలాగే గ్రీన్ ఎనర్జీ, ఎలక్ట్రిక్ వాహనాలు, ఏఐ, ఎలక్ట్రానిక్స్ రంగాల నుంచి వెండికి భారీగా పారిశ్రామిక డిమాండ్ ఉండటం వంటి అంశాలు భవిష్యత్తులో ధరలకు మద్దతు ఇస్తాయని వారు పేర్కొంటున్నారు. వెండి ధర రూ. 3 లక్షల నుంచి రూ. 3.10 లక్షల స్థాయికి పడిపోతే, మళ్లీ కొనుగోళ్ల ఆసక్తి పెరిగి రూ. 3,40,000 నుంచి రూ. 3,50,000 స్థాయికి చేరే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు.

## ఎపిలో రెడ్ బుక్ రాజ్యాంగమే నడుస్తోంది



రాష్ట్రంలో పోలీసు రాజ్యాంగం నడుస్తోంది నేను అరెస్టుకు సిద్ధం. నాపై దాడికి యత్నించిన వారిపై పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. రెడ్‌బుక్‌కు నా కుక్క కూడా భయపడదు. నాపై దాడి చేస్తుంటే పోలీసులు మాత్రం? చోద్యం చూస్తున్నారు. పోలీసుల సమక్షంలోనే టీడీపీ గూండాలు దాడికి యత్నించారు. ఏపీలో చట్టం లేదు.. రెడ్‌బుక్ పాలనే నడుస్తోంది' అని అంబటి రాంబాబు మండిపడ్డారు. ముఖ్యమంత్రి చంద్రబాబుపై అసభ్యకర వ్యాఖ్యలు చేసిన వైసీపీ నేత అంబటిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. ఈ నేపథ్యంలో తనపై వ్యక్తమవుతున్న విమర్శలపై తాజాగా అంబటి స్పందించారు. తాను అలా మాట్లాడకుండా ఉండాల్సిందని అంబటి వ్యాఖ్యానించారు నేను చంద్రబాబును బూతులు తిట్టలేదు. చంద్రబాబును తిట్టాల్సిన అవసరం లేదు. రాజకీయ విమర్శ చేస్తాను. కార్యకర్తలను మాత్రం తిట్టకుండా ఉండాల్సింది. నన్ను చంపే ప్రయత్నం చేశారు. కర్రలు పట్టుకొని తిరిగిన వాళ్లను, నన్ను తిట్టే వాళ్ళని పోలీసులు ఆపగలిగారా. అరెస్టు చేస్తామని బెదిరిస్తే భయపడే ప్రసక్తే లేదు. అరెస్టుకు సిద్ధంగా ఉన్నాను. వాళ్ళు నన్ను తిట్టారు. నేను వాళ్లను తిట్టాను' అని అంబటి పేర్కొన్నారు. బూతులు మాట్లాడానన్న మనో వేదన నాలో ఉంది. అరెస్టుకు భయపడి నేను ఇలా మాట్లాడటం లేదు. ముందస్తు బెయిల్ కూడా తీసుకోను. చంద్రబాబు సంగతి తేలుస్తాను. లాయర్ గా ఉన్నాను. నాకు చట్టం తెలుసు నాకు. చంద్రబాబు, లోకేష్ అరెస్టు చేయమన్నారు.. పోలీసులు చేస్తున్నారు' అని అంబటి వ్యాఖ్యానించారు.

# కల్తీ నెయ్యి వ్యవహారంలో వైసీపీ గుట్టురట్టు...




శనివారం మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. వైసీపీ నేతలు చేస్తున్న అసత్య ప్రచారాలను తీవ్రంగా ఖండించారు. 2019లో జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకే టీటీడీ నెయ్యి సరఫరా నిబంధనలను అనర్హులకు అనుకూలంగా మార్చారని పయ్యావుల ఆరోపించారు. గతంలో సరఫరాదారులకు ఉండాల్సిన రూ.250 కోట్ల టర్నోవర్‌ను రూ.150 కోట్లకు, మూడేళ్ల అనుభవాన్ని ఏడాదికి తగ్గించి కల్తీకి తలుపులు తెరిచారని విమర్శించారు. 2022లోనే నెయ్యి నాణ్యతపై అనుమానంతో మైసూరులోని సెంట్రల్ ఫుడ్ టెక్నలాజికల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ కి పంపగా, అందులో జంతు అవశేషాలున్నట్లు నివేదిక వచ్చిందని తెలిపారు. కానీ, నాటి టీటీడీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి, ఈవో ధర్మారెడ్డి ఆ నివేదికను తొక్కిపెట్టి భక్తుల మనోభావాలతో ఆడుకున్నారని ఆయన ధ్వజమెత్తారు. ప్రస్తుత ప్రభుత్వం ఏర్పాటు చేసిన సిట్ దర్యాప్తులో విస్తుపోయే నిజాలు బయటపడ్డాయని మంత్రి తెలిపారు. ఈ వ్యవహారంలో సుమారు రూ.240 కోట్ల అవినీతి జరిగినట్లు ప్రాథమికంగా తేలిందన్నారు. నాటి ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి పీఏ చిన్న అప్పన్న ఈ కల్తీ కథలో కీలక వ్యక్తి అని, అతడు లీటరుకు రూ.25 చొప్పున లంచం డిమాండ్ చేసినట్లు సిట్ నివేదిక స్పష్టం చేసిందని పేర్కొన్నారు. చిన్న అప్పన్న ఖాతాకు నేరుగా రూ.4 కోట్లు బదిలీ అయ్యాయని, దీని వెనుక ఉన్న పెద్ద తలలు ఎవరో తేలాల్సి ఉందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలతో టీటీడీ ప్రక్షాళన చేపట్టామని పయ్యావుల వివరించారు. నెయ్యి నమూనాలను నేషనల్ డైరీ డెవలప్‌మెంట్ బోర్డ్ (చీణణదీ)కు పంపగా, అందులో జంతువుల కొవ్వు కలిసినట్లు శాస్త్రీయంగా నిర్ధారణ అయ్యిందని తెలిపారు. సిట్ చార్జ్‌షీట్‌లోని 35వ పేజీలో కూడా ఈ విషయం స్పష్టంగా ఉందని చెప్పారు. ఇంత స్పష్టమైన నివేదికలు ఉండగా, వైసీపీ నేతలు తమకు క్లీన్‌చిట్ వచ్చిందంటూ సంబరాలు చేసుకోవడం సిగ్గుచేటని మండిపడ్డారు.

"దేవుడి విషయంలో తప్పు చేసి పశ్చాత్తాపం లేకుండా సంబరాలు చేసుకుంటున్నారు. మీకు జైళ్లు, బెయిళ్లు కొత్త కాదు, వాటిపై సంబరాలు చేసుకోండి కానీ, స్వామివారి విషయంలో అబద్ధాలు ఆడకండి" అని పయ్యావుల హితవు పలికారు. తిరుమల పవిత్రతను కాపాడటమే తమ ప్రభుత్వ ప్రథమ కర్తవ్యమని, ఈ వ్యవహారంలో దోషులు ఎంతటివారైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి పర్యటన నుంచి తిరిగి వచ్చాక, ఈ అంశంపై ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించి తదుపరి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన వెల్లడించారు.

## విరమణ పొందిన పోలీస్ అధికారులకు ఆత్మీయ వీడ్కోలు

**సుదీర్ఘ కాలం క్రమశిక్షణతో, బాధ్యతాయుతంగా విధులు నిర్వహించి, పదవి వీరమణ పొందడం అభినందనీయం.**

**ఇన్ని రోజులు చట్టాలకు అనుగుణంగా విధులు నిర్వహించారు, మనమంతా ఒకే పోలీసు కుటుంబం.**

**పోలీసు డిపార్ట్మెంట్ లో ప్రజా సేవకే మీ సమయం, శక్తి అన్ని వినియోగించినందుకు డిపార్ట్మెంట్ తరపున ధన్యవాదాలు**

**.... అడ్మిన్ డి.సి.పి. కె.జి.వి.సరిత**

**ప్రజా భూమి ప్రతినిధి విజయవాడ**



ఎన్.టి.ఆర్.జిల్లా నగర పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తించి, కర్తవ్య నిర్వహణలో చిత్తశుద్ధి, అంకిత భావంతో పోలీస్ శాఖ ద్వారా ప్రజలకు విశిష్ట సేవలందించి పదవీ విరమణ చేస్తున్న ఆరుగురు పోలీస్ అధికారులకు ఈ రోజు పోలీస్ కమీషనర్ వారి కార్యాలయం నందు పోలీసు కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్. ఆదేశాల మేరకు అడ్మిన్ డి.సి.పి. కె.జి.వి. సరిత ఇతర పోలీస్ అధికారులతో కలిసి సుదీర్ఘకాలం పాటు పోలీస్ శాఖ ద్వారా ప్రజలకు సమర్ధవంతమైన సేవలు అందించినందుకు గాను పదవీ విరమణ చేసిన అధికారులను అభినందించి పోలీస్ మర్యాదలతో శాలువాలతో సత్కరించి ఆత్మీయ వీడ్కోలు పలికినారు.



పదవీవిరమణ పొందిన వారి వివరాలు : పి. ఎస్. ప్రకాష్ రావు సబ్ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీసు భవానీపురం పి.ఎస్.ఎన్. నాగ సుబ్బారావు , సబ్ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీసు, నాల్గవ ట్రాఫిక్ పి. ఎస్, జి. శ్రీనివాస బాబ్జి, అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్, కొత్త పేట పి. ఎస్. ఎం. వి. ఎన్. కుమారి మహిళా హోంగార్డు, హోంగార్డు యూనిట్, వి. చిన్ని , మహిళా హోంగార్డు, హోంగార్డు యూనిట్.కె. శేషు మహిళా హోంగార్డు, హోంగార్డు యూనిట్

ఈ సంధర్భంగా డి.సి.పి. మాట్లాడుతూ... పధవీ విరమణ చేస్తున్న పోలీస్ అధికారులకు మరియు వారి కుటుంబ సభ్యులకు ధన్యవాధములు తెలియజేశారు. ఈ నేపథ్యంలో వారి కుటుంబ సభ్యులను ఆత్మీయంగా పలకరించి వారి యోగక్షేమాల గురించి తెలుసుకున్నారు. వారితో మాట్లాడుతూ ఇప్పటి వరకు 24 గంటలూ ఉద్యోగ వీధి నిర్వహణలో బాగంగా చాలా బిజీగా గడిపారు. ఇప్పటి నుండి ఒక్కసారిగా ఖాళీ అయితే చాలా ఇబ్బందిగా ఉంటుంది కనుక అధ్యాత్మిక పరంగా వెళ్లడమో లేధా ఏదో ఒక వ్యాపకం చూసుకోవాలి అని అన్నారు. ఆరోగ్యమే మహాభాగ్యం అని ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా జీవించాలని తెలియజేశారు.

అనంతరం వారిని అభినందించి పోలీస్ మర్యాదలతో శాలువాలతో సత్కరించి ఆత్మీయ వీడ్కోలు పలికినారు.ఈ కార్యక్రమంలో అడ్మిన్ డి.సి.పి.కె.జి.వి.సరిత పాటు, ఏ.ఓ. సునీత , ఎ. ఆర్. ఎ. డి.సి. పి. కె. కోటేశ్వరరావు , ఎ. ఆర్. ఎ. సి. పి. ప్రేమ్ కుమార్ , ఆర్.ఐ.లు శ్రీనివాసరావు. సురేష్ రెడ్డి. ఎన్.టి.ఆర్ జిల్లా పోలీస్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం. సోమయ్య, అసోసియేషన్ సంఘ సభ్యులు మరియు అధికారులు, సి.పి.ఓ. సిబ్బంది, పోలీస్ కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు

## 40 సూచికల్లోనూ 100 శాతం ప్రగతికి సమష్టి కృషి

**- మరో ఆరు సూచికల్లో శత శాతం లక్ష్యంగా సంపూర్ణతా అభియాన్ 2.0**

**- తొలి దశ విజయం స్ఫూర్తితో మలిదశకు కార్యాచరణ**

**- ఆకాంక్షిత బ్లాకు ఆదర్శ బ్లాకు స్థాయికి ఎదగాలి**

**- ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

**ప్రజా భూమి ప్రతినిధి విజయవాడద**




కేంద్ర ప్రభుత్వ ఆకాంక్షిత బ్లాకు అయిన ఇబ్రహీంపట్నంలో సంపూర్ణతా అభియాన్ తొలిదశ కార్యక్రమం విజయవంతం కావడంతో ఈ స్ఫూర్తితో సంపూర్ణతా అభియాన్ 2.0ను ప్రారంభించినట్లు కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు.ఇబ్రహీంపట్నం మండల ఎంపీడీవో కార్యాలయంలో శనివారం జరిగిన సంపూర్ణతా అభియాన్ 2.0 ప్రారంభోత్సవ కార్యక్రమంలో కలెక్టర్ లక్ష్మీశ.. శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఆకాంక్షిత బ్లాకులు అయిన ఇబ్రహీంపట్నం, పెనుగంచిప్రోలులో సంపూర్ణతా అభియాన్ తొలిదశ కార్యక్రమంలో భాగంగా ఆరు ముఖ్య సూచికల్లో 100 శాతం ప్రగతి సాధించాయని.. ఇప్పుడు మరో ఆరు కీలక సూచికల్లో 100 శాతం లక్ష్యాల సాధనకు సంపూర్ణతా అభియాన్ రెండోదశ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమం ఫిబ్రవరి మొదలు ఏప్రిల్ వరకు కొనసాగుతుందన్నారు. పోషణ విభాగంలో పిల్లలకు పోషకాహారం అందించడం, పిల్లల ఎదుగుదల, అంగన్వాడీ కేంద్రాల్లో మరుగుదొడ్లు, అంగన్వాడీ కేంద్రాల్లో తాగునీటి సదుపాయం ఈ నాలుగు సూచికల్లో 100 శాతం లక్ష్యాలను చేరుకోవాల్సి ఉందన్నారు. ఇదేవిధంగా విద్యాశాఖకు సంబంధించి అన్ని పాఠశాలల్లో బాలికలకు ప్రత్యేక మరుగుదొడ్లు సౌకర్యం కల్పించడం, పశుసంవర్ధక శాఖకు సంబంధించి అన్ని పశువులకు నోటిపూత వ్యాధి నివారణ టీకాలు వేయించడంలో శత శాతం ప్రగతి సాధించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఈ ఆరు సూచికల్లో ఇప్పటికే మెరుగైన ప్రగతి ఉందని.. అయితే శతశాతం అనేది కార్యక్రమం లక్ష్యమన్నారు. లక్ష్యాల సాధనకు అవసరమైన సహాయసహకారాలు అందించడం జరుగుతుందని వెల్లడించారు.ఆరోగ్యం - పోషణ, విద్య, వ్యవసాయం-అనుబంధ రంగాలు, ప్రాథమిక మౌలిక వసతులు, సామాజిక అభివృద్ధిలోని 40 సూచికల్లోనూ పూర్తి ఫలితాలు సాధించేవరకు ప్రగతిని నిరంతరం పర్యవేక్షించడం జరుగుతోందన్నారు. వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర లక్ష్యాల సాధనకు ఈ సూచికల్లో పురోగతి ఎంతో కీలకమని పేర్కొన్నారు. ఆకాంక్షిత బ్లాకులను ఆదర్శ బ్లాకులుగా తీర్చిదిద్దేందుకు వివిధ శాఖలు, ఫ్రంట్ లైన్ వర్కర్లు, ప్రజలు, ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో ముందుకెళ్తున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ వివరించారు.దేశాన్ని అత్యున్నతంగా నిలబెట్టాలి: ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్మన దేశాన్ని ప్రపంచంలో అత్యున్నత స్థానంలో నిలబెట్టేందుకు ప్రధానమంత్రి కృషిచేస్తున్నారని.. అదేవిధంగా గౌరవ ముఖ్యమంత్రి విజన్ ఏ 2047ను ఆవిష్కరించారని శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్ అన్నారు. అభివృద్ధికి సంబంధించి ఎక్కడ లోపం ఉందో గుర్తించి.. అక్కడ ప్రత్యేకంగా దృష్టిపెట్టి శతశాతం అభివృద్ధిని సాధించడమే ఆకాంక్షిత బ్లాకు కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతిఒక్కరికీ చేర్చాల్సిన బాధ్యత అధికారులు, ప్రజాప్రతినిధులపై ఉందన్నారు. బడుగుబలహీన వర్గాల ప్రజలు ఎక్కువగా ఉన్న ఇబ్రహీంపట్నం మండలంలో విద్య, వైద్యం, ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టిపెట్టినట్లు తెలిపారు. ఆరోగ్య ఆంధ్ర సాకారానికి ప్రతిఒక్కరూ కృషిచేయాల్సిన అవసరముందన్నారు. అమృత్ 2.0 ద్వారా త్వరలో తాగునీటి సమస్య తీరనుందన్నారు.కార్యక్రమంలో భాగంగా మహిళా శిశు సంక్షేమం, విద్యాశాఖ, పశుసంవర్ధక శాఖల ఆధ్వర్యంలో మొత్తం ఆరు స్టాళ్లు ఏర్పాటు చేశారు. వీటిద్వారా స్థానిక ప్రజలకు అవగాహన కల్పించారు. అదేవిధంగా ఇగ్నైట్ సెల్‌ను ఏర్పాటు చేశారు. వీటిద్వారా వివిధ శాఖల పరిధిలో అందుబాటులో ఉన్న పథకాలు, వాటిని సద్వినియోగం చేసుకునేందుకు అందుబాటులో ఉన్న మార్గాలపై అవగాహన కల్పించారు. ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను గుర్తించి ప్రోత్సహించేందుకు ఇగ్నైట్ సెల్ ఉపయోగపడుతోంది. సంపూర్ణతా అభియాన్ 2.0కు సంబంధించి థీమ్ వారీగా పోస్టర్లను, లోగోను ఆవిష్కరించారు.కార్యక్రమంలో ఎంపీపీ పాలడుగు జ్యోత్స్న, విజయవాడ ఆర్డీవో కావూరి చైతన్య, డీఈవో ఎల్.చంద్రకళ, ఐసీడీఎస్ పీడీ రుక్సానా సుల్తానా బేగం, పశు సంవర్ధక అధికారి డా. ఎం.హనుమంతరావు, ఎంపీడీవో డి.శకుంతల, ఏబీపీ బ్లాక్ కోఆర్డినేటర్ పి.శ్రీనివాస్, స్థానిక ప్రజాప్రతినిధులు హాజరయ్యారు.

## అమరజీవి, విద్యా ప్రదాత చుండూరు వెంకటరెడ్డి సేవలు చిరస్మరణీయం

**ఘనంగా 45వ సంస్మరణ సభ విద్యార్థులకుస్కాలర్‌షిప్‌లు, మహిళలకు వస్త్ర వితరణ**

**ప్రజా భూమి ప్రతినిధి విజయవాడ**



ధర్మదాత, విద్యా ప్రధాత, అపర కర్ణుడు చుండూరు వెంకట రెడ్డి (సి.వి. రెడ్డి) 45వ సంస్మరణ సభ శనివారం విజయవాడలోని సి.వి. రెడ్డి చారిటీస్ ప్రాంగణంలో భక్తిశ్రద్ధలతో, ఘనంగా జరిగింది. శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ బొర్రా రాధాకృష్ణ (గాంధీ) అధ్యక్షత వహించగా, ఆలయ ఈవో శీనా నాయక్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.కార్యక్రమం ప్రారంభంలో శాస్త్రోక్తంగా దేవస్థానం అర్చకులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం సి.వి. రెడ్డి విగ్రహానికి చైర్మన్, ఈవో, ధర్మకర్తల మండలి సభ్యులు పూలమాలలు సమర్పించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ ప్రసంగిస్తూ "మనిషి మరణించినా ఆయన చేసే ధర్మం బ్రతికే ఉంటుంది" అనడానికి చుండూరు వెంకట రెడ్డి ఒక నిలువెత్తు నిదర్శనం. ఆయన ఒక వ్యక్తి కాదు, విజయవాడ గడ్డపై మొలిచిన ఒక 'సేవా వృక్షం' అని అన్నారు.సి.వి. రెడ్డి విజయవాడ నగరానికి చేసిన సామాజిక సేవలను చైర్మన్ కొనియాడారు.ఆలయ ఈవో శీనా నాయక్ మాట్లాడుతూ ?సి.వి. రెడ్డి ప్రత్యేకత ఏమిటంటే, ఆయన తన సంపాదనను తన కుటుంబం కోసం దాచుకోకుండా, సమాజం కోసం 'ట్రస్ట్' రూపంలో ధారపోశారు. స్వార్థం లేని సేవ చేయడం వల్లే, ఆయన మరణించి 45 ఏళ్లు దాటినా, నేటికీ ప్రభుత్వం, దేవస్థానం ఆయనకు అధికారికంగా సంస్మరణ సభలు నిర్వహిస్తున్నారని, సివి రెడ్డి వలే విద్యార్థులు ఎదిగి దాన గుణం అలవర్చుకొని సమాజానికి మేలు చేయాలని అన్నారు.ఆలయ ప్రజాసంబంధాల అధికారి, సహాయకార్యనిర్వాహణాధికారి డాక్టర్ కె. గంగాధర్ మాట్లాడుతూ విజయవాడతో పాటు వివిధ ప్రాంతాలలో ఎన్నో విద్యా సంస్థలను, సత్రాలను స్థాపించి వేలాది మంది విద్యార్థులకు, నిరుపేదలకు అండగా నిలిచిన సివి రెడ్డి ఆశయాలు నేటికీ స్ఫూర్తిదాయకమని,?ఆ రోజుల్లోనే చదువు విలువను గుర్తించిన మహానుభావుడు అయిన సివిరెడ్డి "డబ్బు లేక ఏ బిడ్డ చదువు ఆగకూడదు" అనే సంకల్పంతో వేలాది మంది పేద విద్యార్థులకు ఆయన ఆర్థికంగా అండగా నిలిచారని పేర్కొన్నారు.ధర్మకర్తలమండలి సభ్యుడు బి. ధర్మారావు మాట్లాడుతూ విజయవాడ నగరానికి విద్య కోసం, కనకదుర్గమ్మ దర్శనం కోసం వచ్చే పేదలకు వసతి పెద్ద సమస్యగా ఉండే రోజుల్లో ఆ సమస్యను తీర్చడానికి ఆయన నగరంలోని కీలక ప్రాంతాల్లో సత్రాలు, ధర్మశాలలు నిర్మించారని అన్నారు.ఎస్ ఎస్ ఆర్ ఒసివి ఆర్ కళాశాల పూర్వ విద్యార్థి, దేవస్థానం పూర్వ ధర్మకర్త జి. పద్మ శేఖర్ మాట్లాడుతూ మహిళా అభ్యున్నతికి సివి రెడ్డి కృషి చేశారని,మహిళల గౌరవాన్ని కాపాడటం, వారికి వస్త్ర దానం చేయడం వంటి కార్యక్రమాల ద్వారా సమాజంలో స్త్రీల పట్ల తనకున్న గౌరవాన్ని చాటుకున్నారని అన్నారు.ఈ సందర్బంగా సంస్మరణ సభను పురస్కరించుకుని చుండూరు వెంకట రెడ్డి సేవా దృక్పథాన్ని కొనసాగిస్తూ పలు కార్యక్రమాలు నిర్వహించారు.విద్యార్థి వేతనాలు: వేద పాఠశాల విద్యార్థులకు మరియు నగరంలోని పలు పాఠశాలలు, కళాశాలల విద్యార్థులకు ఉన్నత చదువుల నిమిత్తం ఉపకార వేతనాలను చైర్మన్, ఈవో స్కాలర్‌షిప్‌లు అందజేశారు.వస్త్ర వితరణ: పేద మహిళలకు చీరల పంపిణీ చేశారు.అన్నప్రసాదం: కార్యక్రమం అనంతరం విచ్చేసిన భక్తులకు, అతిథులకు భారీ ఎత్తున అన్నప్రసాద వితరణ జరిగింది.?ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి సభ్యులుబడేటి ధర్మారావు, అవ్వారు శ్రీనివాసరావు, గూడపాటి సరోజినీ దేవి, ప్రత్యేక ఆహ్వానితులు వెలగపూడి శంకరబాబు, ఆలయ సహాయ కమీషనర్ సి హెచ్ రంగారావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి. రాంబాబు, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్స్ పి. సుధారాణి, పి. చంద్రశేఖర్, ఎన్. రమేష్ బాబు, ఎం. తిరుమలేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు..

## రాష్ట్రములో మైనారిటీల మీద వివక్ష చూపుతున్న కూటమి ప్రభుత్వం

**వైయస్సార్సీపి రాష్ట్ర కార్యదర్శి మైనారిటీ. బాజీ బాబా**

**ప్రజా భూమి ప్రతినిధి విజయవాడ**



కొండపల్లి ప్రసిద్ధిగాంచిన సూఫీ మత గురువు హజ్రత్ సయ్యద్ షాబుహారీ బాబా.( అవులియా) వారినీ దర్శించుకునిరాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబుని మంచిబుద్ధినీప్రసాదించ మని బాబా కోరుకున్నారు మ్యానిఫెస్టోలో మైనారిటీలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారుగత.వైయస్సార్ కాంగ్రెస్పార్టీప్రభుత్వంలో.మాజీముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిలిమాట ఇచ్చాడు అంటే దాన్నిపూర్తిచేసేజనహితనేత,జన సంక్షేమ నేత, ఆంధ్ర రాష్ట్ర ప్రజల సుస్థిర సంక్షేమ సారధి జగనన్న మాత్రమేలిఇచ్చిన మేనిఫెస్టోను పవిత్ర గ్రంధాలుగా వాటిని అమలు పరిచి ప్రతి హామీని నెరవేర్చిన దేశ రాజకీయాల్లోనే ఒకే ఒక్క నాయకుడు జగనన్న మాత్రమే. బాజీ బాబా తెలియజేసినారుచంద్రబాబు మేనిఫెస్టోలో మైనారిటీలకు ఇచ్చిన హామీలు ఎప్పుడు నెరవేరుస్తారురాష్ట్రంలో విజయవాడ నడిబొడ్డున రాష్ట్ర హజ్ హౌస్ నిర్మాణం ముస్లిం మైనారిటీలకు 50 సంవత్సరాలకే పెన్షన్మైనారిటీలకు ముఖ్య పట్టణాలలో ఈద్గాలకు ఖబరస్తాన్లకు స్థలాలు కేటాయింపులిరాష్ట్రంలో మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా రుణాలులిరాష్ట్రములో చిన్నమసీదులకు నిర్వహణకు ప్రతి నెల 5000 రూపాయల ఆర్థిక సాయం మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీని నెరవేర్చలేని చంద్రబాబు నాయుడు మైనారిటీలకు మోసం చేశారని రాష్ట్రంలో మైనారిటీలకు కేటాయించిన బడ్జెట్ ఏ విధంగా ఎంత ఖర్చు పెట్టారో శ్వేత పత్రం విడుదల చేయాలని బాజీ బాబా డిమాండ్ చేసినారు.

## సైబర్ నేరాలపై సరైన అవగాహన ముఖ్యం

**- సాంకేతికత వినియోగం, భద్రత విషయంలో జాగ్రత్తగా ఉండాలి**

**- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

**ప్రజా భూమి ప్రతినిధి విజయవాడ**




ప్రస్తుత సాంకేతిక యుగంలో టెక్నాలజీ మన జీవితాలను సులభతరం చేస్తున్నప్పటికీ, అదే సమయంలో సైబర్ నేరాలు రోజురోజుకు పెరుగుతున్నాయని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఆందోళన వ్యక్తం చేశారు. సాంకేతికతను వినియోగించే ప్రతిఒక్కరూ అత్యంత అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని, సైబర్ భద్రత విషయంలో రాజీపడొద్దని స్పష్టం చేశారు. శనివారం కేబీఎన్ కళాశాల కంప్యూటర్ సైన్స్ అండ్ అప్లికేషన్స్ విభాగం, నక్ష్ ఫౌండేషన్ (ప్రాజెక్ట్ సైబర్ షీల్డ్ ఇనీషియేటివ్) సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన వర్క్‌షాప్‌లో జిల్లా కలెక్టర్ లక్ష్మీశ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో మనం చేసే ప్రతి ఆన్‌లైన్ చర్యపై పూర్తి అవగాహనతో ముందుకు సాగాలని సూచించారు. చిన్న పొరపాటు కూడా సైబర్ నేరగాళ్లకు అవకాశం కల్పించి, మన కష్టార్జితాన్ని కోల్పోయే పరిస్థితికి దారితీయవచ్చని హెచ్చరించారు. ప్రత్యేకంగా ఆన్‌లైన్ బ్యాంకింగ్, యూపీఐ లావాదేవీలు, ఈ-కామర్స్ కొనుగోళ్లు, సోషల్ మీడియా వినియోగం విషయంలో అప్రమత్తత చాలా అవసరమని తెలిపారు. తెలియని నంబర్ల నుంచి వచ్చే కాల్స్, మెసేజ్‌లు, ఈమెయిల్స్‌కు స్పందించకుండా ఉండాలని, అనుమానాస్పద లింక్‌లను క్లిక్ చేయరాదని సూచించారు. ఓటీపీలు, పాస్‌వర్డ్‌లు, బ్యాంక్ వివరాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతరులతో పంచుకోకూడదని స్పష్టం చేశారు. ఈ వయసు ఆ వయసు అనే తేడా లేకుండా ఏ వయసు వారైనా తప్పనిసరిగా సైబర్ భద్రతపై అవగాహన పెంచుకోవాలన్నారు. విద్యార్థులు సాంకేతికతను సమర్థంగా ఉపయోగించడమే కాకుండా, దాని భద్రతా అంశాలపై కూడా పూర్తి అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ సూచించారు. సైబర్ నేరాల నివారణలో అవగాహనే ప్రధాన ఆయుధమని, ఇలాంటి వర్క్‌షాప్‌లు విద్యార్థులను భవిష్యత్తుకు సిద్ధం చేయడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు.పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో సైబర్ నేరాలు, సైబర్ భద్రతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని డీసీపీ కృష్ణ ప్రసన్న తెలిపారు.కార్యక్రమంలో కేబీఎన్ కళాశాల ప్రిన్సిపల్ కృష్ణవేణి, కార్యదర్శి టి.శ్రీనివాస్, ఏవో వి.నారాయణరావు, డీసీపీ కృష్ణ ప్రసన్న, నక్ష్ ఫౌండేషన్ ఫౌండర్ రిషబ్ సింగ్, కో ఫౌండర్ రాషి భాటియా, ప్రాజెక్ట్ సైబర్ షీల్డ్ సౌత్ జోనల్ కోఆర్డినేటర్ యశశ్విని, విద్యార్థులు హాజరయ్యారు. సైబర్ నేరాల నుంచి తమను తాము ఎలా రక్షించుకోవాలన్న అంశాలపై విద్యార్థులు స్పష్టత పొందారు.

## ఇంద్రకీలాద్రిపై ఘనంగా ఉద్యోగుల పదవీ విరమణ

**ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ**



శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి పై సుదీర్ఘకాలం సేవలందించి పదవీ విరమణ పొందుతున్న ఉద్యోగుల వీడ్కోలు సభ శనివారం సాయంత్రం అత్యంత వైభవంగా జరిగింది. మల్లేశ్వర మహా మంటపంలోని 6వ అంతస్తులో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో దేవస్థానం అధికారులు, సిబ్బంది పాల్గొని రిటైర్ అవుతున్న సహచర ఉద్యోగులను ఘనంగా సన్మానించారు.భక్తుల సేవలో తరించడం వీరి అదృష్టమనిఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆలయ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బండారు రాంబాబు అన్నారు. పదవీ విరమణ పొందుతున్న పి. ప్రసాద్ (డ్రైవర్) మరియు ఎం. ఆదిలక్ష్మి (రికార్డ్ అసిస్టెంట్) ల సేవలను కొనియాడారు. లోకమాత కనకదుర్గమ్మ సన్నిధిలో దశాబ్దాల కాలం పాటు విధులు నిర్వహించడం సామాన్యమైన విషయం కాదని, ఇది వారి పూర్వజన్మ సుకృతమని ఆయన పేర్కొన్నారు.ఎంతోమంది భక్తులు వచ్చే ఈ పుణ్యక్షేత్రంలో, నిరంతరం అంకితభావంతో పనిచేసి ఏ మచ్చా లేకుండా పదవీ విరమణ చేయడం అభినందనీయమన్నారు.పదవీ విరమణ పొందుతున్న ఉద్యోగులను దేవస్థానం మర్యాదలతో, శాలువాలు మరియు జ్ఞాపికలతో అధికారులు ఘనంగా సత్కరించారు. అమ్మవారి శేషవస్త్రాలను, ప్రసాదాలను అందజేసి వారి శేష జీవితం ఆయురారోగ్యాలతో సాగాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా పదవీ విరమణ పొందుతున్న సిబ్బంది మాట్లాడుతూ.. అమ్మవారి సేవలో ఇన్నేళ్లు గడపడం తమ జీవితానికి దక్కిన గొప్ప వరమని, అధికారుల సహకారం మరువలేనిదని భావోద్వేగానికి లోనయ్యారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్స్ బి వి రెడ్డి, ఎన్. రమేష్ బాబు, డాక్టర్ కె. గంగాధర్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వి. కోటేశ్వరరావు, పర్యవేక్షకులు డివివి సత్యనారాయణ, రాజు, ట్రాన్స్పోర్ట్, ఇంజినీరింగ్ సిబ్బంది మరియు అర్చక స్వాములు పాల్గొన్నారు.

## కూటమి నేతలఅబద్ధపు కోటలు బద్దలు అయ్యాయి

**వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి తన్నీరు నాగేశ్వరరావు**

**జగ్గయ్యపేట, ప్రజాభూమిప్రతినిధి**



చంద్రబాబు అబద్ధాల తో కోటలు కట్టాలి అనుకున్న సిబిఐ నివేదికతో ఆ కోటలు బద్దలు అయ్యాయనిహిందూ భక్తుల విశ్వాసాలతో కూటమి ప్రభుత్వం రాజకీయాలు చేస్తోందని ఆరోపిస్తూ జగ్గయ్యపేట వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి తన్నీరు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో మండలంలోని ప్రఖ్యాత పుణ్యక్షేత్రం తిరుమలగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయం వద్ద స్వామి వారి పాదాలను శుద్ధి చేసే కార్యక్రమం నిర్వహించారు.జగ్గయ్యపేట మండలం, తిరుమలగిరి స్వయంభు శ్రీ వెంకటేశ్వర స్వామివారి సన్నిధి నందు రాష్ట్ర లో కూటమి నాయకులు కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వర స్వామివారి ప్రతిష్ఠను భంగపరిచేలా జరిగిన కుట్రలు వీడి, భక్తుల మనోభావాలను దైవమే కాపాడారన్న భావనతో నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఆలయంలో శ్రీవారి పాదాలను, ఆవు పాలు నీటితో శుద్ధి చేసి కొబ్బరికాయలు కొట్టి, పూజలనునియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్-ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు వైస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు కార్యకర్తలతో కలిసి నిర్వహించారు.ఈ సందర్భంగా తన్నీరు నాగేశ్వరరావు మాట్లాడుతూస్వామివారి లడ్డులో జంతు కొవ్వు లేదని సీబీఐ కోర్టు స్పష్టం చేసిందని అన్నారు.తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి లడ్డు ప్రసాదంలో జంతు కళేబరాలు, జంతు కొవ్వు కలిసిందని కావాలనే తప్పుడు ప్రచారం చేసిన కూటమి ప్రభుత్వానికి గట్టి ఎదురు దెబ్బ తగిలింది అన్నారు.ఈ ఆరోపణలకు ఎలాంటి ఆధారాలు లేవని స్పష్టం చేస్తూ, స్వామివారి లడ్డు ప్రసాదంలో ఎటువంటి జంతు కొవ్వు లేదా జంతు సంబంధిత పదార్థాలు లేవని సీబీఐ స్పష్టంగా తేల్చి చెప్పిందన్నారు.కోట్లాది మంది హిందూ భక్తుల ఆరాధ్య దేవాలయమైన తిరుమల తిరుపతి దేవస్థానంపై కావాలనే అపవాదులు మోపి, భక్తుల మనోభావాలను దెబ్బతీయాలనే దురుద్దేశంతో కూటమి ప్రభుత్వం వ్యవహరించిందని ఈ తీర్పుతో మరోసారి రుజువైందని పేర్కొన్నారు.ఈ నేపథ్యంలో శనివారం తిరుమలగిరి వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయం బయట కొబ్బరికాయలు కొట్టారు. స్వామివారి ఆశీస్సులతో సత్యం గెలిచిందని, అసత్య ప్రచారాలు చేసిన వారికి ఇది తగిన గుణ పాఠమని తన్నీరు నాగేశ్వరరావు అన్నారు.ఇప్పటికైనా కూటమి నేతలు హిందువులకి బహిరంగంగా క్షమాపణ చేసి, తప్పును ఒప్పుకోవాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ, రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల, గ్రామ నాయకులు, మహిళలు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## కనకదుర్గమ్మ భక్తులకు మెరుగైన వసతులు

**సీవీ రెడ్డి చారిటీస్‌లో మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు**

**ప్రజా భూమి ప్రతినిధి విజయవాడ**



ఇంద్రకీలాద్రిపై కొలువైన శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దర్శనానికి వచ్చే భక్తులకు సురక్షితమైన తాగునీరు, మెరుగైన వసతులు కల్పించడమే తమ ప్రథమ ప్రాధాన్యతని ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ బొర్రా రాధాకృష్ణ (గాంధీ), ఆలయ కార్యనిర్వహణాధికారి వి.కె. శీనా నాయక్ స్పష్టం చేశారు.?శనివారం ఉదయం విజయవాడ రైల్వే స్టేషన్ సమీపంలోని సి.వి. రెడ్డి చారిటీస్ ప్రాంగణాన్ని వారు ఉన్నతాధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు భక్తుల సౌకర్యార్థం చేపట్టబోయే పలు అభివృద్ధి పనులను వెల్లడించారు.భక్తుల ఆరోగ్య రక్షణ కోసం సీవీ రెడ్డి చారిటీస్ ప్రాంగణంలో అత్యాధునిక మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసి, వాటర్ బాటిల్స్ కొండమీదకు వచ్చే భక్తులకు ఉచితంగా ఇవ్వడానికి ప్రయత్నం చేస్తున్నామని, దీనిపై దేవాదాయ శాఖ కమీషనర్ వారి అనుమతితో ముందుకు వెళతామని, ఇంజనీరింగ్ అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో చర్చించి, ప్లాంట్ ఏర్పాటుకు అనువైన స్థలాన్ని పరిశీలిస్తున్నామని చెప్పారు..ఈ ప్రాంగణాన్ని భక్తులకు పూర్తి స్థాయిలో ఏ విధంగా ఉపయోగించాలి అనే అంశంపై ధర్మకర్తల మండలి సభ్యులు, ఆలయ సిబ్బందితో కూడిన ఒక సమన్వయ కమిటీని నియమిస్తున్నట్లు ప్రకటించారు. ఈ కమిటీ భక్తుల అవసరాలను అధ్యయనం చేసి తగు సూచనలు అందిస్తుంది.ప్రస్తుతం ఇక్కడ అందుబాటులో ఉన్న హాల్స్‌లో భక్తులకు ఉచిత వసతి కల్పిస్తున్నారు. భవిష్యత్తులో ఈ వసతులను మరింత ఆధునీకరించి, భక్తులు హాయిగా విశ్రాంతి తీసుకునేలా చర్యలు తీసుకోనున్నారు.ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి సభ్యులు బడేటి ధర్మారావు, అవ్వారు శ్రీనివాసరావు, గూడపాటి సరోజినీ దేవి పాల్గొన్నారు. అలాగే ప్రత్యేక ఆహ్వానితులు వెలగపూడి శంకరబాబు, ఆలయ సహాయ కమిషనర్ సి.హెచ్. రంగారావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి. రాంబాబు మరియు ఇతర ఆలయ అధికారులు ఈ పర్యటనలో భాగస్వాములయ్యారు.దూరప్రాంతాల నుండి వచ్చే భక్తులు రైల్వే స్టేషన్‌లో దిగగానే వారికి తక్కువ దూరంలోనే మెరుగైన వసతి, స్వచ్ఛమైన నీరు అందించడం ద్వారా అమ్మవారి దర్శనం మరింత సులభతరం అవుతుందని చైర్మన్, ఈవో ఆశాభావం వ్యక్తం చేశారు.

# ప్రజాభూమి

ఏలూరు, పశ్చిమగోదావరి 4

ఆదివారం 1, ఫిబ్రవరి 2026


## కె.కోట ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా




ప్రజా భూమి ప్రతినిధి-కామవరపుకోట

కామవరపుకోట మండలం ఆడమిల్లి నందు గల ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ మరియు చింతలపూడి శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ అధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహించారు. ఈ జాబ్ మేళా నందు ఇంటర్వ్యూలకు 112 మంది యువతీ యువకులు హాజరు కాగా 54 మంది వివిధ కొలువులకు ఎంపిక చేసినట్లు ఇంఛార్జి ప్రిన్సిపాల్ ఎం మల్లేశ్వరరావు పేర్కొన్నారు. ఈ జాబ్ మేళాలో 17 కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా చింతలపూడి శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు కిలారు సత్యనారాయణ, సర్పంచ్ గూడపాటి కేశవ రావు, జిల్లా ఉపాధి అధికారి కె ప్రవీణ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

### ఆగిరిపల్లి మండలంలో సహజ సాగు రైతుల భూసార పరీక్షలు ప్రారంభం

ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి



ఆగిరిపల్లి మండలంలో సహజ సాగు పాటిస్తున్న రైతుల పొలాల్లో భూసార పరీక్షలు ప్రారంభిం చారు.మండల వ్యవసాయ అధికారి ఆధ్వర్యంలో సంబంధిత సిబ్బంది ఎన్ఎఫ్ ఫీల్డులకు వెళ్లి మట్టి నమూనాలు సేకరించారు. రాష్ట్ర స్థాయి నుంచి సాయి పరీక్షల కోసం 1748 మంది సహజ సాగు రైతుల పేర్లు పంపినట్లు అధికా రులు తెలిపారు.సేకరించిన మట్టి నమూనాలను భూసార పరీక్షల కోసం ప్రయోగశాలకు పంప నున్నారు.ఈ కార్యక్రమానికి డివిజన్ ఎంపీ కాంతం, మం డల ఇన్చార్జి అల్ఫాన్సా రాణి హాజం˘య్యారు.యూనిట్ ఇన్చార్జి మహా లక్ష్మయ్యతో పాటు వడ్డీ కాసులు, సత్యనారాయణ, శ్రీనివాసరావు పాల్గొన్నారు.సహజ సాగు విధానాన్ని బలోపేతం చేయడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు.

### గ్రూప్-2 విజేత చందుబాబుకు సన్మానం



ప్రజా భూమి ప్రతినిధి - ఆగిరిపల్లి

గ్రూప్-2 ఫలితాల్లో కో-ఆపరేటివ్ శాఖలో అసిస్టెంట్ రిజిస్ట్రార్‌గా ఎంపికైన దొక్క చందు బాబును జగజ్జీవన్ రామ్ యువసేన ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ చందుబాబు సాధించిన విజయం ఆగిరిపల్లి మండల యువతకు ఆదర్శ మని, దళిత సామాజిక వర్గానికి గర్వకారణమని పేర్కొన్నారు.సర్పంచ్ లక్ష్మీ విక్టర్ బాబు, ఇందు పల్లి రవికుమార్‌లు శాలువాతో సత్కరించి మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని అభినందనలు తెలిపారు. యువసేన నాయకులు ప్రభుత్వ సేవతో పాటు సామాజిక సేవలోనూ ముందుం డాలని, పేదలు మరియు చదువులో వెనుకబడిన పిల్లలకు సహాయం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు, ఉద్యోగులు, వివిధ పార్టీల నాయకులు, జగజ్జీవన్ రామ్ యువసేన సభ్యులు పాల్గొని చందుబాబుకు శుభాకాంక్షలు తెలిపారు.

### కుష్టు వ్యాధిపై అవగాహన సదస్సు

ప్రజా భూమి ప్రతినిధి - ఆగిరిపల్లి




ప్రపంచ కుష్టు వ్యాధి దినోత్సవాన్ని (ఈనెల 30న) పురస్కరించుకొని శారదా స్వచ్ఛంద సంస్థ వారు ఆగిరిపల్లి ప్రాథమిక వైద్యశాలలో శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సంద ర్భంగా డాక్టర్ జగన్‌మోహన్‌రావు మాట్లాడుతూ కుష్టు వ్యాధి మైక్రోబాక్టీరియం లెప్రే అనే క్రిమి వల్ల కలుగుతుందని, ఇది చర్మం మరియు నరాలపై ప్రభావం చూపుతుందని తెలిపారు. సకాలంలో గుర్తించి చికిత్స తీసుకుంటే ఈ వ్యాధి పూర్తిగా నయం అవుతుందని అన్నారు.శారద స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు మరియు ఆనంద మహిళ మండలి డైరెక్టర్ సంధ్యా నాని మాట్లాడుతూ కుష్టు వ్యాధి నివారణపై ప్రజల్లో చైతన్యం కల్పించేందుకే ఈ సదస్సు నిర్వహించా మని తెలిపారు. శరీరంపై మచ్చలు కనిపించి స్పర్శ లేకపోతే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

### ఉంగుటూరు మండల పరిషత్ కార్యాలయాన్ని ఆకస్మిత తనిఖీ చేసిన జడ్పీ చైర్ పర్సన్.

ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా



ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ ఉంగుటూరు మండలంలోని, ఉంగుటూరు మండల పరిషత్ కార్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించారు. ఈ ఆకస్మిక తనిఖీలో భాగంగా కార్యాలయంలోని సిబ్బంది హాజరు, కార్యాలయ శుభ్రత, ప్రజలకు అందిస్తున్న సేవలపై సమగ్రంగా పరిశీలించారు. అనంతరం మండల పరిషత్ అభివృద్ధి అధికారితో కలిసి ఉంగుటూరు గ్రామంలోని పలు ప్రాంతాలను సందర్శించి గ్రామ పారిశుధ్య పరిస్థితులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రోడ్ల ప్రక్కన చెత్త పేరుకుపోవడం, డ్రైనేజీ వ్యవస్థ, నీటి నిల్వలు, పారిశుద్ధ్య కార్మికుల పనితీరు వంటి అంశాలను పరిశీలించి సంబంధిత అధికారులను వివరణ కోరారు.గ్రామంలో పారిశుద్ధ్య నిర్వహణ మరింత పటిష్టంగా ఉండాలని, చెత్తను నిర్దిష్ట ప్రదేశాలలోనే నిల్వ చేసి శాస్త్రీయంగా నిర్వహించాలని, చెత్త ను ప్రక్కనే ప్రవహించే కాలవ లోకి జారి కాలువ కలషితం అవ్వ కుండా ప్రత్యకంగా దృష్టి సారించి చర్యలు వెంటనే చేపట్టాలని ఆదేశించారు. గ్రామాన్ని శుభ్రంగా ఉంచేందుకు అధికారులు, సిబ్బంది సమన్వయంతో నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## లేబర్ కోడ్స్ రద్దు చేయాలని ఈనెల 12న దేశవ్యాప్త సమ్మె.

### సిఐటియు జిల్లా ఉపాధ్యక్షురాలు మొడియం నాగమణి.



ప్రజాభూమి ప్రతినిధి-బుట్టాయగూడెం.

ఈనెల 12వ తేదీన లేబర్ కోడ్స్ రద్దు చేయాలని దేశవ్యాప్త సమ్మెకు పిలుపునిచ్చినట్లు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షురాలు మరియు నాగమణి ప్రకటించారు. సమ్మెకు పిలుపునిచ్చిన గోడ పత్రికలను శనివారం బుట్టాయిగూడెంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా నాగమణి మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం వచ్చిన తర్వాత కార్మికుల పట్ల కార్మిక చట్టాలు అమలు చేయకపోగా కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను మార్పు చేస్తూ కార్మికులకు ఏమాత్రం ఉపయోగపడని నాలుగు లేబర్ కోడ్స్ ను తెచ్చారని ధ్వజమెత్తారు. లేబర్ కోడ్స్ లో ఏ ఒక్కటైనా కార్మికులకు ఉపయోగపడే అంశాలు ఉన్నాయా అని సవాల్ చేస్తున్నట్లు చెప్పారు. పనిగంటలను ఎనిమిది నుంచి 12 గంటలకు పెంచి, ఓవర్ టైంకి అదనపు జీతం చెల్లించకుండా చేశారని విమర్శించారు. కార్పొరేట్ల ఒత్తిడితో, వారికి అనుకూలంగా పాలకవర్గం లేబర్ కోడ్ లను అమల్లోకి తెచ్చిందని అన్నారు. కార్మిక వర్గానికి ఇప్పుడున్న హక్కులను తొలగించడమే లేబర్ కోడ్ ల ప్రధాన ఉద్దేశం అన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని, ఫిబ్రవరి 12వ తేదీన దేశవ్యాప్త సమ్మెలో కార్మికులంతా పెద్ద ఎత్తున పాల్గొని,జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కో కన్వీనర్ తెల్లం రామలక్ష్మి, అంగన్వాడి ప్రాజెక్టు ప్రధాన కార్యదర్శి కె.పుష్ప, సుధ, కృపామణి, భూదేవి, సీత రామయమ్మ, పార్వతి, మున్ని, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ వైర్లు తగలడంతో కొబ్బరి బొండాల లారీ దహనం

### రైతు కూలీ సజీవ దహనం

ప్రజాభూమి ప్రతినిధి-కామవరపుకోట



రోజు కూలి కోసం పొట్ట చేత పట్టుకుని కొబ్బరి బొండాల్లోడుకొచ్చిన కూలీలకు సరాఘవతమైంది. ఒక తోటలో కొబ్బరిబోండం లోడ్ చేసుకొని మరో తోటలోనికి వెళ్తు ఉండగా విద్యుత్ వైర్లు వాళ్ళ ప్రాణానికి యముడులో అడ్డ పడు ప్రాణం తీసేయ్. ఈ విషాద సంఘటన దృశ్యాలు హృదయ విదారకంగా ఉన్నాయి.ఏలూరు జిల్లా కామవరపుకోట మండలం తడికలపూడి గ్రామంలో మోడల్ డైరీ దగ్గరలో కొబ్బరి లోడు చేస్తుండగా వాడికి విద్యుత్ వైర్లు తాగడం కారణంగా అగ్ని ప్రమాదం దగ్ధమైన లారీ పూర్తిగా దగ్ధమైపోయింది. ఒక వ్యక్తి సజీవ దహనం అయ్యారు. పలువురు సిబ్బందికి స్వల్ప గాయాలయ్యాయి.ఈ విషయం తెలుసుకొని ఫైర్ సిబ్బందికి సమాచారం ఇచ్చిన చుట్టుపక్కల వ్యవసాయ రైతులు సంఘటనకు చేరుకునిమంటలు అదుపులోనికి తీసుకుని వచ్చారు. ఏలూరు ఫైర్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని విషయాలు చేపట్టారు.తడికలపూడి పోలీస్ ఎస్సై చెన్నారావు జంగారెడ్డిగూడెం సీఐ విచారణ చేపట్టారు. సంఘటన స్థలానికి సజీవ దహనం అయిన పామర్తి మల్లికార్జున రావు పంచినామ నిర్వహించారు.బంధువులు కన్నీటి పర్వంతం అయ్యారు. అతనితోపాటు వచ్చిన తోటి కూలీలు ఏడుస్తూ బాధను దిగమింగుతున్నారు. ఈ విషయం తెలుసుకొని సంఘటన స్థలానికి చేరుకున్న చింతలపూడి నియోజకవర్గ ఎమ్మెల్యే సొంగ రోషన్ కుమార్ మాజీ ఎమ్మెల్యే గంటా మురళి రామకృష్ణ టిడిపి నాయకులు గ్రామంలోని పెద్దలు చుట్టుపక్క వ్యవసాయ పొలాల రైతులు పోలీస్ వారు సంఘటన స్థలానికి చేరుకుని విచారం వ్యక్తం చేశారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్ చేస్తున్నట్లు చెప్పారు.



### బాల్య వివాహాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### ఎమ్మెల్సీ వంక రవీంద్ర

ప్రజా భూమి ప్రతినిధి-పాలకొల్లు

బాల్య వివాహాలు పట్ల ప్రజాప్రతినిధులు అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్సీ వంక రవీంద్ర అన్నారు. పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీపీ చిట్టూరి రు కనక లక్ష్మి అధ్యక్షతన జరిగిన శనివారం ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా అందరిచేత ప్రతిజ్ఞ చేయించారు. మరో ముఖ్య అతిథి, ఏఎంసీ చైర్మన్ కోడి విజయ భాస్కర్ మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు రాకపోయినా సరే అధికారులు సమైక్యంగా ప్రజల సమస్యలను పరిష్కరించాలని కోరారు. చింతపర్రు సర్పంచ్ గుమ్మపు పెద్దిరాజు మాట్లాడుతూ పంచాయతీ కొబ్బరి చెట్లు దింపు సమయంలో విద్యుత్తు నిలపాలని కోరగా ఏఈ శ్రీనివాస్ మాట్లాడుతూ శుక్ర శనివారాల్లో ఒక గంట మాత్రమే సాధ్యమవుతుందని సమాధానం ఇచ్చారు. సమావేశంలో పలువురు పలు సమస్యలపై మాట్లాడగా ఎంపీడీవో ఉమా మహేశ్వర్ రావు,ఈవోపీఆర్డి మూర్తి బాబు సమాధానం తెలిపారు. ఈ సమావేశంలో నీటి సంఘం అధ్యక్షులు పుల ఖండం వీరరాఘవులు, సెగ సత్యనారాయణ, పలు గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రొయ్యల మేత ధరలు పెంచితే ఆందోళన చేపడతాం

### రైతు సంఘాల అధ్యక్షుడు గాంధీ భగవాన్ రాజు హెచ్చరిక

ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు



రొయ్యల మేతదరలు పెంచితే రాష్ట్రవ్యాప్తంగా రైతులందరితో కలిపి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని జై భారత్ క్షీరా రామ ఆక్వా రైతు సంఘం అధ్యక్షులు గొట్టుముక్కల గాంధీ భగవాన్ రాజు హెచ్చరించారు. పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు లో ఆక్వా రైతుల సంఘాల సభ్యులు, నాయకులతో కలిసి ఏర్పాటుచేసిన సమావేశంలో శనివారం ఆయన మాట్లాడారు. ఆక్వా రంగం సంక్షోభంలో ఉన్న తరుణంలో మేతదరలు పెంచితే రైతుల పరిస్థితి మరింత ఆర్థిక ఇబ్బందులోకి వెళిపోతారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మేత ధరలు పెంచకుండా ఏపీ రాష్ట్ర మంత్రి అచ్చం నాయుడు, ఏపీ రాష్ట్ర ప్రభుత్వ ఆక్వా రైతు సలహా కమిటీ అప్సర ప్రతినిధులు కూడా చర్యలు తీసుకోవాలని కోరారు. మేడిది జన్ రాజు మాట్లాడుతూ రొయ్యలు మేత కు 50 శాతం రైతుకు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో ఎం జాన్ డేవిడ్ రాజు, బోనం చినబాబు,ఏం ఫణి ప్రసాద్, అంగర వరప్రసాద్,పి సత్యనారాయణ రాజు, చిలుకూరి బాలాజీ, దేవల ప్రసాద్, తదితరులు పాల్గొని మాట్లాడారు.

## అగిరిపల్లిలో సర్వసభ సమావేశం

- ఉపాధ్యాయ నియామకాలు
- నరేగా పనులు వేగవంతం చేయాలి





ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి

అగిరిపల్లి మండలంలో శనివారం అన్ని శాఖల అధికారులతో సర్వసభ సమావేశాన్ని నిర్వహించి వివిధ అంశాలపై సమీక్ష చేశారు. ఒట్టిగుడపాడు గ్రామంలోని ఎంపీపీ పాఠశాలలో ఉపాధ్యాయులు తక్కువగా ఉండటంతో విద్యార్థులకు బోధన ఇబ్బందిగా మారిందని, తాత్కాలికంగా ఇతర పాఠశాలల నుంచి ఉపాధ్యాయులను నియమించాలని ఎంఈఓ ఏబేలు కు సూచించారు. జాతీయ ఉపాధి హామీ పథకం కింద మంజూరైన 52 పనులను మార్చి నెలాఖరులోపు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వివిధ రకాల వ్యాధులకు వ్యాక్సిన్లు అందుబాటులో ఉన్నాయని, ప్రజలు వాటిని వినియోగించుకోవాలని వైద్యాధికారి డాక్టర్ జగన్‌మోహన్‌రావు తెలిపారు. అనంతరం శాఖల వారీగా సాఫీగా సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశం మండల అధ్యక్షులు గోళ్ల అనూష ఆధ్వర్యంలో జరగగా, ఎంపీడీవో బి. భార్గవి మరియు మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

### పాఠశాల పాత భవనం తొలగింపు


ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి



ఏలూరు జిల్లా ఆగిరి పల్లి మండల పరిధిలోని అడవినెక్కలం హరిజనవాడలోని ఎంపీపీఎస్ పాఠశాల పాత భవనం శిథిలావస్థలో ఉండటంతో దాన్ని తొలగించాలని హెచ్ఎం మండల అభివృద్ధి అధికారి బి భార్గవి కి లేఖ ఇవ్వగా దీనిపై ఎంపీడీవో స్పందిస్తూ వచ్చే వారం ఆప్షన్ పెట్టి పాత భవనాన్ని పడగొట్టే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆసక్తి ఉన్న వారు మండల అభివృద్ధి అధికారి కార్యాలయాన్ని సంప్రదించవచ్చునని భార్గవి తెలియజేశారు.

## గిరిజన అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో నిర్లక్ష్యం వహించే అధికారులపై చర్యలు

- జిల్లా కలెక్టర్ అనుమతి లేకుండా ఐటిడిఏ నిధులు ఖర్చు చేస్తే కఠిన చర్యలు- ఐటిడిఏ నిధుల వినియోగంపై సమగ్ర విచారణ
- గిరిజన ప్రాంతాలలో మౌలిక సదుపాయాల పనులు మార్చ్,31వ తేదీ నాటికి పూర్తిచేయాలి
- గిరిజనుల వైద్యసేవల్లో నిర్లక్ష్యం వహించిన డిప్యూటీ డిఎంహెచ్ఓ పై చర్యలు
- ఐటిడిఏ కార్యక్రమాలను అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి



ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా

గిరిజన ప్రాంతాలలో అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో నిర్లక్ష్యం వహించే అధికారులపై చర్యలు తీసుకుంటానని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి హెచ్చరించారు. స్థానిక కలెక్టరేట్లోని గౌతమీ సమావేశపు హాలులో శనివారం సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ కార్యక్రమాలపై అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ గిరిజనులు గిరిజనుల సామజిక, ఆర్థిక అభివృద్ధికి , గిరిజన ప్రాంతాల అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రధానమంత్రి జన్ మన్ యోజన, ధర్తి ఆబా జనభాగిదారి అభియాన్ వంటి ఎన్నో కార్యక్రమాలను అమలు చేస్తున్నాయన్నారు. ప్రధానమంత్రి జన్ మన్ యోజన, తదితర కార్యక్రమాల ద్వారా మారుమూల ప్రాంతాలలోని ప్రజలకు గృహాలు, త్రాగునీరు, రోడ్లు, విద్యుత్, విద్యా, ఆరోగ్య సదుపాయాలు కల్పించేందుకు నిధులు మంజూరు చేసిందని, వాటికి సంబందించిన పనులను మార్చ్ నెలాఖరు నాటికి పూర్తిచేసి, నిధులు పూర్తిసాయిలో వినియోగించాలన్నారు. పంచాయతీ రాజ్ ద్వారా మంజూరైన 12 రోడ్లుకు సంబందించి 56 పనులను పూర్తిచేయాలన్నారు. రోడ్లు, ఆర్ డబ్ల్యూ ఎస్ పనులకు సంబంధించి అటవీ శాఖ నుండి అనుమతులు వెంటనే పొంది పనులు ప్రారంభించాలన్నారు. గృహ నిర్మాణాలకు సంబంధించి స్వయం సహాయక సంఘ సభ్యులకు అదనపు రుణాలు అందించి గృహాలు నిర్దేశించిన సమయంలోగా పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామీణ నీటి సరఫరా పథకం ద్వారా 86 పనులు మంజూరుకాగా, 78 పనులు పూర్తి అయ్యాయని, మిగిలిన పనులు 15 రోజులలో పూర్తిచేయాలన్నారు. గిరిజన ప్రాంతాలలోని 86 గ్రామాలకు గాను 81 గ్రామాలలో విద్యుత్ సౌకర్యం అందించారని, మిగిలిన 5 గ్రామాలలో విద్యుత్ సౌకర్యం పనులు పూర్తి చేయాలన్నారు. మొబైల్ టవర్ల ఏర్పాటు పనులను కూడా ఫిబ్రవరి లోగా పూర్తి చేయాలన్నారు. గిరిజన ప్రాంతాలలోని పాఠశాలలు, వసతి గృహాలకు కావలసిన త్రాగునీరు, టాయిలెట్లు, వంటి సౌకర్యాలపై రెండురోజుల్లోగా ప్రతిపాదనలు రూపొందించి సమర్పించాల న్నారు. అన్ని గిరిజన పాఠశాలలు, వసతి గృహాలలో సిసి కెమెరాలు ఏర్పాటుచేసి అవి పనిచేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు;. గిరిజన యువతకు నైపుణ్యాభివృద్ధిలో శిక్షణ అందించి, జాబ్ మేళాలు ఏర్పాటుచేసి ఉద్యోగ అవకాశాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా కలెక్టర్ అనుమతి లేకుండా ఐటిడిఏ నిధులు వినియోగిస్తే కఠిన చర్యలు- ఐటిడిఏ నిధుల వినియోగంపై సమగ్ర విచారణ-జిల్లా కలెక్టర్ ఐటిడిఏ లో అకౌంట్స్ అధికారి బదిలీ అయి 3 నెలలు అయినప్పటికీ వారి స్థానంలో వేరొకరిని నియమించకపోవడం, నిధులు వినియోగంపై ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి రాములు నాయక్ పై కలెక్టర్ వెట్రిసెల్వి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఐటిడిఏ నిధులను జిల్లా కలెక్టర్ అనుమతితో మాత్రమే ఖర్చు చేయాలన్నారు. ఐటిడిఏ నిధుల వినియోగంపై సమగ్ర విచారణ చేయిస్తానని, జిల్లా కలెక్టర్ అనుమతి లేకుండా నిధులు వినియోగించినట్లు తేలితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటానని కలెక్టర్ హెచ్చరించారు. ఐటిడిఏ పరిధిలో అన్ని శాఖల అధికారుల సమన్వయంతో అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేయవలసిన ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి పనుల పర్యవేక్షణలో విఫలం కావడం, సమీక్షలో సరైన సమాచారం అందించకపోవడంపై కలెక్టర్ అసహనం వ్యక్తం చేస్తూ, పనితీరు మెరుగుపరచుకోవాలని ఐటిడిఏ పిఓ ను ఆదేశించారు. గిరిజనులకు అందించే వైద్య సేవలపై కలెక్టర్ అసంతృప్తి: గిరిజన ప్రాంతాలలో గత 9 నెలల్లో 281 మంది మహిళలకు అబార్షన్స్ కావడం, 319 మంది పుట్టిన పిల్లలు నమోదు కాకపోవడం, ఎన్ సి డి సర్వే, సికిల్ సెల్ వ్యాధిగ్రస్తుల వివరాలు, రక్తహీనతతో బాధపడుతున్న ప్రజల వివరాలు, అందుకు తీసుకున్న చర్యలు, ఇమ్యూనైజేషన్ , ఐటిడిఏ పరిధిలో ప్రభుత్వ ఆసుపత్రుల లో గిరిజనులకు అందుతున్న వైద్యసేవలపై సరైన సమాచారం అందించని ఐటిడిఏ డిప్యూటీ డిఎంహెచ్ఓ డా. సురేష్ కుమార్ పనితీరుపై సమగ్ర విచారణ చేసి శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని డిఎంహెచ్ఓ డా. అమృతం ను కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా 281 మహిళలకు అబార్షన్స్ కావడంపై కూడా కేసు వారీగా వివరాలు సమర్పించాలని డిఎంహెచ్ఓ ని కలెక్టర్ ఆదేశించారు. గిరిజన ప్రాంతాలలో బాల్య వివాహాల కారణంగా అబార్షన్స్ అవుతున్నాయని ఐటిడిఏ పి ఓ రాములు నాయక్ తెలియజేయడంతో కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేస్తూ, బాల్య వివాహాలు అరికట్టాల్సిన అధికారులు, జరుగుతున్నాయని తెలియజేయడం బాధ్యతా రాహిత్యాన్ని తెలియజేస్తుందన్నారు. సమావేశంలో డిఎంహెచ్ఓ డా. పి .జె. అమృతం, ట్రాన్స్కో ఎస్ఈ సాల్మన్ రాజు, ఆర్ డబ్ల్యూ ఎస్ ఎస్ఈ త్రినాధ్ బాబు, ఐసిడిఎస్ పీడీ శారద, డిఈఓ వెంకటలక్ష్మమ్మ , డిఆర్డిఆ పీడీ విజయలక్ష్మి, పంచాయతీ రాజ్ ఎస్ఈ, ఐటిడిఏ లో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రజాభూమి
కాకినాడ, తూర్పుగోదావరి 5
ఆదివారం 1, ఫిబ్రవరి 2026

# ప్రజల సంతృప్తే కూటమి ప్రభుత్వానికి గీటురాయి

- మంత్రి కందుల దుర్గేష్
- నిడదవోలులో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేసిన మంత్రి కందుల దుర్గేష్
- నిడదవోలు పట్టణంలో ప్రతి నెలా రూ. 1.86 కోట్ల పెన్షన్లు పంపిణీ చేస్తున్నామని వెల్లడి
- 10వ వార్డులో రజకుల వీధికి వెళ్లి రజకుల ఇళ్లలో బట్టలు ఇస్త్రీ చేసి ఆశ్చర్యపరిచిన మంత్రి దుర్గేష్





ప్రజా భూమి ప్రతినిధి-నిడదవోలు

ప్రజల సంతృప్తే కూటమి ప్రభుత్వానికి గీటురాయి అని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. శనివారం నిడదవోలు పట్టణంలోని 10వ వార్డు రజకుల వీధిలో 'ఎన్టీఆర్ భరోసా' పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ పాల్గొన్నారు. మంత్రి దుర్గేష్ స్వయంగా ప్రతి ఇంటికీ నడిచి వెళ్లి వృద్ధులు, దివ్యాంగులు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు పెన్షన్లను అందజేశారు. పెన్షన్ పంపిణీ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ లబ్ధిదారులతో ఆత్మీయంగా ముచ్చటించారు. అవ్వాతాతల ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. పంపిణీ సమయంలో ఎదురైన కొన్ని స్థానిక సమస్యలను అధికారులతో మాట్లాడి అక్కడికక్కడే పరిష్కరించారు. కొందరికి వ్యక్తిగతంగా ఆర్థిక సాయం అందించి తన ఉదారతను చాటుకున్నారు. ఒక సాధారణ వ్యక్తిలా రజకుల ఇళ్ల వద్దకు వెళ్లి బట్టలు ఇస్త్రీ చేసి అందరినీ ఆశ్చర్యపరిచారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ.. "ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ల చొరవతో పెన్షన్లు పెంచి, ఒక రోజు ముందుగానే ఇంటి వద్దకే అందిస్తున్నామన్నారు. గతంలో రూ. 3,000 వచ్చే పెన్షన్ నేడు రూ. 4,000 కు పెరిగిందని తెలిపారు. ప్రజల సంతృప్తే కూటమి ప్రభుత్వానికి గీటురాయి" అని ఈ సందర్భంగా పేర్కొన్నారు. నిడదవోలు పట్టణంలో ప్రతి నెలా రూ. 1,86,34,500 ఖర్చుతో 4,181 పెన్షన్లు పంపిణీ చేస్తున్నామన్నారు. ఫిబ్రవరి 2026లో కొత్తగా 6 పెన్షన్లు జతకావడంతో మొత్తం వ్యయం రూ. 1,86,55,000 కు చేరుకుందన్నారు. ప్రస్తుతం పర్యటించిన వార్డులో 101 పెన్షన్ల ద్వారా రూ. 4.88 లక్షలు లబ్ధిదారులకు అందిస్తున్నామన్నారు. ప్రతి నెలా నిరాటంకంగా పెన్షన్ పంపిణీ కార్యక్రమం కొనసాగుతుందన్నారు. ఈ సందర్భంగా సీఎం, డిప్యూటీ సీఎంలకు ధన్యవాదాలు తెలిపారు. పెన్షన్ పంపిణీ ద్వారా కూటమి ప్రభుత్వం నిరుపేదలకు బాసటగా నిలవడంతో లబ్ధిదారుల మొఖాల్లో కనిపించిన ఆనందం ఎనలేనిది అన్నారు. ఆరోగ్యం, కుటుంబాలు బాగుపడే విధంగా అందిస్తున్న పెన్షన్లు తమకు భరోసానిఅందిస్తున్నాయని లబ్ధిదారులు చెప్పడం చూస్తుంటే ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా సీఎం , డిప్యూటీ సీఎంలను, ప్రధాని మోదీలను ప్రజలు ఆశీర్వదిస్తున్నారన్నారు. అభివృద్ధి, సంక్షేమం, ప్రజల్లో ఆనందం చూడటానికి కూటమి ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలు చేపడుతోందన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని కార్యక్రమాలు చేపడుతామని హామీ ఇచ్చారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పెంపు, తల్లికి వందనం, ఉచిత గ్యాస్ సిలిండర్లు, ఉచిత బస్సు ప్రయాణం, మెగా డీఎస్సీ , అన్నదాత సుఖీభవ, యువతకు ఉపాధి కల్పన తదితర సూపర్ సిక్స్ హామీలను కూటమి ప్రభుత్వం విజయవం తంగా అమలు చేస్తోందని మంత్రి దుర్గేష్ వివరించారు. నిడదవోలు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. రోడ్ల నిర్మాణానికి పెద్ద ఎత్తున నిధులు తీసుకొస్తున్నామని తద్వారా రహదారులు బాగు చేస్తున్నామని అన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి సహకరిస్తున్న కూటమి నాయకులకు, కార్యకర్తలకు ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ ధన్యవాదాలు తెలిపారు. సంక్షేమ పథకాల అమల్లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దేశంలోనే ముందంజలో ఉందని ఆయన స్పష్టం చేశారు.

## పేదల సేవలో కూటమి ప్రభుత్వం: డాక్టర్ చప్పిడి



ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం

పేదల సేవలో కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందని ఒకటవ తేదీ సెలవు రోజు అయిన కారణంగా ముందు రోజే పెన్షన్లు పంపిణీ చేయడం జరుగుతుందని రాష్ట్ర శెట్టిబలిజ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పాయకరావుపేట నియోజకవర్గ పరిశీలకులు డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. కాకినాడ రూరల్ మండలం స్థానిక ఇంద్రపాలెం మెరక వీధిలో పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొని గ్రామ కమిటీ అధ్యక్షురాలు వెంకటరమణమ్మతో కలిసి పింఛన్లు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ చప్పిడి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజలకు రైతులకు అండగా పనిచేస్తూ ముందుకు సాగుతుందని పెన్షన్లు సకాలంలో ఇవ్వటం గాని ఉద్యోగస్తులకు టైంకి జీతాలు ఇవ్వటం కానీ రాష్ట్రంలో ఎక్కడ గోతులు లేకుండా రోడ్లన్నీ కూడా మంచిగా చేయడం జరిగిందని పేర్కొన్నారు .గత ప్రభుత్వం హయాంలో ప్రసాదంలో కల్తీ నెయ్యి వాడి తిరుమల పవిత్రతను మంట కలిపిందని చెప్పారు .ఈరోజు కల్తీ జరగలేదంటూ ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం వైకాపా చేస్తుంది అన్ని సాక్షాదారాలతోనూ కల్తీ జరిగిందని సిట్ దర్యాప్తులో వెలుగు చూసిందన్నారు. ఇది ప్రజలందరూ గమనించాలని లోకేష్ విద్యారంగంలో అనేక సంస్కరణ తీసుకొస్తూ పిల్లల భవిష్యత్తు బాగుండాలని అనేక ఉద్యోగ అవకాశాలు ముఖ్యంగా 16 వేల ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయడం జరిగిందని అలాగే అనేక ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి అనేక పరిశ్రమలు రాష్ట్రానికి తీసుకొచ్చి తద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పించేటట్టు కృషి చేస్తున్నారని తెలియజేశారు. పవన్ కళ్యాణ్ కూడా పంచాయతీరాజ్ వ్యవస్థను ప్రక్షాళన చేశారని ఈ సందర్భంగా డాక్టర్ చప్పిడి తెలియజేశారు.

# నేరాల నియంత్రణకు సాంకేతికతను అందిపుచ్చుకోవాలి

జిల్లా ఎస్పీ రాహుల్ మీనా



ప్రజాభూమి ప్రతినిధి-అమలాపురం

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ రాహుల్ మీనా ఐ.పి.ఎస్ ఈరోజు జిల్లా పోలీస్ కార్యాలయం నుండి జూమ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాలోని అధికారులతో నెలవారీ నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లాలోని అందరూ SDPOs, CIs మరియు SHOs పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ పలు కీలక అంశాలపై దిశానిర్దేశం చేశారు. మారుతున్న కాలానికి అనుగుణంగా పోలీసులు టెక్నాలజీని అందిపుచ్చుకోవడంలో ఎప్పుడూ ముందుండాలని సూచించారు. ముఖ్యంగా e-Sakshya, e-Summons, CriMac, NATGRID, మరియు సుదర్శన్ వంటి అప్లికేషన్లను సమర్థవంతంగా వినియోగించాలని ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న అరెస్టులను త్వరితగతిన పూర్తి చేయాలని, గ్రేవ్ కేసులు మరియు రోడ్డు ప్రమాదాలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. సి.సి.టి.ఎన్.ఎస్లో డేటాను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలని, 7 ఇంటిగ్రేటెడ్ ఫారమ్‌లను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. కులపరమైన మరియు మతపరమైన, ఆస్తి పరమైన సమస్యలు తలెత్తకుండా అప్రమత్తంగా ఉండాలని, నేరాల కట్టడికి పకడ్బందీ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. డ్రోన్ల వినియోగం, డయల్ 112 మరియు డిజిపి డాష్‌బోర్డ్ స్టేటస్‌ను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని స్పష్టం చేశారు. ప్రజలకు మెరుగైన సేవలందించడంలోనూ, నేర రహిత జిల్లాగా తీర్చిదిద్దడంలోనూ ప్రతి ఒక్క అధికారి బాధ్యతాయుతంగా పనిచేయాలని ఎస్పీ ఈ సమావేశంలో పిలుపునిచ్చారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అడిషనల్ ఎస్ పి ఏ వి ఆర్ పి బి ప్రసాద్ ,అమలాపురం డిఎస్పి టి.ఎస్.ఆర్.కె. ప్రసాద్ , కొత్తపేట డిఎస్పి సుంకర మురళీకృష్ణ , రామచంద్రపురం డీఎస్పీ రఘువీర్ , ఎస్బిసిఐ పుల్లారావు ,డిసిఆర్బి సిఐ మురళీకృష్ణ , మరియు జిల్లాలోని సర్కిల్ ఇన్స్పెక్టర్లు, సబ్ ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.

# సామాజిక భద్రత పింఛన్లను పంపిణీ చేసిన జాయింట్ కలెక్టర్

జిల్లా జాయింట్ కలెక్టర్ టి.నిశాంతి



ప్రజాభూమి ప్రతినిధి-అమలాపురం

ఎన్టీఆర్ భరోసాతో పేదలు, వైకల్యవంతులు, వృద్ధులకు నెలవారి అందుతున్న ఆర్థిక సహాయంతో జీవనోపాధి సామాజిక భద్రత ఆర్థిక భద్రతకు అండగా నిలవాలని, జిల్లా జాయింట్ కలెక్టర్ టి.నిశాంతి తెలిపారు. శనివారం స్థానిక 6వ వార్డు కామనగరువు సచివాలయం వన్ నందు 648 పింఛన్లకు గాను 5 మందికి సామాజిక భద్రతా పింఛన్లను ఆమె పంపిణీ చేశారు. పేద ప్రజల సామాజిక భద్రతే ప్రభుత్వ లక్ష్య మని ఎన్టీఆర్ భరోసా ద్వారా పేదల జీవన ప్రమాణాలను పెంచడం తోపాటు, పేదరిక నిర్మూలనే లక్ష్యంగా ప్రభుత్వం పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందన్నారు. లబ్ది దారులను స్వయంగా కలిసి పెన్షన్లు అందిస్తున్న ప్రక్రియ సంతృప్తి స్థాయిలను గురించి అడిగి తెలుసుకున్నారు. లబ్ది దారులను ఆత్మీయంగా పలకరిస్తూ సమస్యలు ఏవైనా ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. అవకతవకలకు తావు లేకుండా అత్యంత పారద ర్శకత జవాబుదారీతనంతో ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా పెన్షన్ల మొత్తాన్ని లబ్దిదారుల ఇళ్లవద్దే అందిస్తున్నట్లు తెలిపారు. ఫిబ్రవరి 1 వ తేదీ సెలవు కావడంతో ముందు రోజైన జనవరి 31 తేదీ శనివారం పింఛన్లు అందించడం జరుగుతోందన్నారు. పింఛన్ల పంపిణీ లో అలసత్వం వహించిన అవకతవకలకు పాల్పడిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పింఛన్ల పంపిణీకి నిర్దేశించిన ఉద్యోగులు తమ పరిధిలోని గృహాలన్నింటికీ వెళ్లి మర్యాద పూర్వకంగా ఆత్మీయంగా పలకరించి సామాజిక భద్రత పింఛన్ల నిధులను పంపిణీ చేయా లన్నారు. ప్రజలకు చేరువ గా ఉంటూ వాట్సప్ ఆధారిత సుపరిపాలన అందించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్ పథకం ద్వారా అర్హులైన వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలు మరియు ఇతర లబ్ధిదారులకు ఆర్థిక భరోసా కల్పించడం జరుగుతోంద న్నారు. ఈ పథకం ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛన్లు సకాలంలో పారదర్శకంగా అందేలా జిల్లా యంత్రాంగం పూర్తి స్థాయిలో చర్యలు తీసుకుందన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల వరకు సమర్థవంతంగా చేరాలన్న దే జిల్లా యంత్రాంగం లక్ష్య మన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 12 సార్వత్రిక సమ్మెను జయప్రదం చేద్దాం -సీఐటీయూ

ప్రజాభూమి ప్రతినిధి-చింతూరు



సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్(సీఐటీయూ ) చింతూరు మండల కమిటీ సమావేశం ఖుఖీ భవనంలో సిఐటియు మండల కమిటీ సభ్యులు గొర్రె లక్ష్మయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో మూడోసారి బిజెపి అధికారంలో వచ్చిన తర్వాత ప్రభుత్వ సంస్థలన్నీ కూడా అంబానీ ఆదానికి అమ్మేసుకుంటున్నారు. దేశంలో ఉన్నటువంటి కార్మికులు రైతులుకి అనుకూలంగా ఉన్న 29 కార్మిక చట్టాలను రద్దు చేస్తూ కార్మికులకి వ్యతిరేకంగా నాలుగు లేబర్ కోడ్లు తీసుకొచ్చి కార్మికుల మీద రుద్దాలని చూస్తున్నారు. నాలుగు లేబర్ కో డ్లు రద్దు చేయాలి. కార్మికులకు కనీస వేతనం 26,000 ఇవ్వాలి. స్కీమ్ వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి. భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేయాలి. కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి. విశాఖ ఉక్కు ప్రభుత్వ రంగా సంస్థల ప్రైవేటుకలను ఆపాలి. రైతు పంటలకు గిట్టుబాటు దర చట్టం చేయాలి. పాత ఉపాధి హామీ చట్టం అమలు చెయ్యాలి. ఉపాధి హామీని కాపాడుకోవాలి ఉపాధి హామీ పనిని 200 రోజులు పని పెంచాలి రోజుకొచ్చేసి 600 ఇవ్వాలని. రిటర్మెంట్ బెనిఫిట్స్ అన్ని రంగాల కార్మికులకి కల్పించాలని అన్నారు. అనంతరం ఫిబ్రవరి 12న జరుగుతున్న సమ్మెకు సంబంధించిన బుక్లెట్ ను ఆవిష్కరణ చేశారు. ఈ సమావేశంలో సిఐటియు మండల కన్వీనర్ పోడియం లక్ష్మణ్. సీఐటీయూ మండల కమిటీ సభ్యులు రవ్వ వీరమ్మ. మడకం శ్రీదేవి. కుర్సం రాధ. బంగారు కొండ. పుష్ప. సురేష్. రాములమ్మ. దుర్గ. తదితరులు పాల్గొన్నారు.

## వెంకటాయపాలెంలో టీడీపీ గూటికి చేరిన వైసిపి కార్యకర్తలు.

-సీఎం చంద్రబాబు పరిపాలనా దక్షతకు నిదర్శనమన్న మంత్రి వాసంశెట్టి సుభాష్



ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం

రామచంద్రపురం మండలం వెంకటాయపాలెం గ్రామంలో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ సమక్షంలో పలువురు వైసీపీ కార్యకర్తలు తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ పార్టీ కండువా కప్పి కొత్తగా చేరిన కార్యకర్తలను సాదరంగా ఆహ్వానించారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలు, ముఖ్యంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నాయకత్వంపై విశ్వాసం, రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పరిపాలన దక్షత, ప్రభుత్వ కార్యక్రమాలు, సామాజిక సేవ పట్ల ఆకర్షితులమై తాము తెలుగుదేశం పార్టీలో చేరుతున్నామని చేరికల సందర్భంగా కార్యకర్తలు పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై నిరంతరం స్పందించే మంత్రి సుభాష్, టీడీపీ పార్టీ ప్రజల హృదయాల్లో స్థానం సంపాదించుకున్నారని వారు అన్నారు. అనంతరం జరిగిన సమావేశంలో మంత్రి వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేసే పార్టీ తెలుగుదేశం అని, అభివృద్ధి, సంక్షేమం సమపాళ్లలో అందిస్తూ మంచి పాలనతో రాష్ట్రాన్ని ముందుకు నడిపే శక్తి టీడీపీకే ఉంది అని స్పష్టం చేశారు. పార్టీలో చేరిన ప్రతి కార్యకర్తకు సముచిత గౌరవం, బాధ్యతలు కల్పిస్తామని ఆయన భరోసా ఇచ్చారు. వైసీపీ పాలనలో ప్రజలు తీవ్ర నిరాశకు గురయ్యారని, అదే కారణంగా టీడీపీలోకి చేరికలు రోజు రోజుకు పెరుగుతున్నాయని మంత్రి తెలిపారు. రానున్న రోజుల్లో రామచంద్రపురం నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ మరింత బలపడుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. పార్టీలో చేరిన వారిలో గుంటల శ్రీనివాస్, పెయ్యల బాబేలు, కనికళ్ళ సూర్యనారాయణ, తనికెళ్ల మహేష్, నందికోళ్ల సుబ్రమణ్యం, పచ్చిమాల సోమేశ్, నంది కోళ్ల ఏసేపు, తనికెళ్ల శ్రీనివాస్ తాతపూడి ప్రసాద్, యార్లగడ్డ తాతారావు, సుందరపల్లి సాయిబాబు, పెయ్యల పద్మలక్ష్మి, కోటి అనంత కుమారి, కోటి నాగమణి, గుబ్బల సునీత, పి జీవరత్నం తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, రామచంద్రపురం రూరల్ మండల టిడిపి అధ్యక్షుడు కొత్తపల్లి శ్రీనుబాబు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నాటక అకాడమీ డైరెక్టర్ పెంకే అన్నపూర్ణ, టిడిపి రాష్ట్ర బీసీ సెల్ నాయకులు పెంకే సాంబశివరావు, అమలాపురం పార్లమెంట్ నాయకుడు సిర్రా సురేష్, కాటే సుబ్రమణ్యం, ఎంపీటీసీ కనిపి వెంకటేశ్వరి, తోట రాము, కనికల్లా సత్తిబాబు, గుబ్బల శ్రీను, పార్టీ కార్యకర్తలు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## యద్దనపూడి సూర్య నారాయణ మూర్తి స్మారక అవార్డ్ అందుకున్న అప్పన రాజా

ప్రజాభూమి ప్రతినిధి-తాళ్లపూడి



సామాజిక స్పృహ ,బాధ్యత కలిగిన సీనియర్ పాత్రికేయులు కె.శేష యద్దనపూడి సూర్య నారాయణ మూర్తి స్మారక అవార్డ్ కి అర్హత ఉన్న సీనియర్ జర్నలిస్ట్ అప్పన రాజా అని రాష్ట్ర ఆంధ్ర ప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ కార్యదర్శి చావా రవి అన్నారు. యద్దన పూడి సూర్య నారాయణ మూర్తి స్మారక జిల్లా ఉత్తమ జర్నలిస్ట్ కార్యక్రమంలో భాగంగా శనివారం తాడేపల్లి గూడెం లో మండల పరిషత్ సమావేశ మందిరంలో రాజాను ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ కార్యదర్శి డి.సోమ సుందర్ , యద్దనపూడి సూర్య నారాయణ మూర్తి కుటుంబ సభ్యులు, కమిటీ సభ్యులు, సుబ్బారావు ,యంపి డి వో చంద్ర శేఖర్ చేతుల మీదుగా జిల్లా స్థాయిలో ఉత్తమ జర్నలిస్ట్ అవార్డు అందించారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత అప్పన రాజా మాట్లాడుతూ 35 సంవత్సరాల జర్నలిస్ట్ వృత్తి లో మరువలేనిది అన్నారు. ఈ కార్యక్రమంలో తాళ్లపూడి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు జొన్నకూటి ప్రమోద్ కుమార్, సాక్షి సత్యనారాయణ, ఆంధ్రజ్యోతి గుప్త, బ్రహ్మానందం, శ్రీనివాస్, భాస్కర్, చినబాబు తదితరులు పాల్గొన్నారు.

# తిరుమల లడ్డూలో కల్తీ నెయ్యి వాడకం ముమ్మాటికీ పాపమే

- వైసీపీ కల్తీ రాజకీయాలపై మంత్రి కందుల దుర్గేష్ ధ్వజం
- సిట్,నేషనల్ డెయిరీ డెవలప్‌మెంట్‌లు ఇచ్చిన నివేదికలో నెయ్యి లేదు.. పామొలిన్, కెమికల్స్ ఉన్నాయని తేలిందని వెల్లడి
- కమీషన్ల కోసమే నిబంధనలు సడలించి 'బోలే బాబా' సంస్థకు టెండర్లు
- దొంగతనం బయటపడ్డాక వైసీపీ నేతల దొంగవాదనలు సిగ్గుచేటు అని మంత్రి దుర్గేష్ విమర్శ



ప్రజా భూమి ప్రతినిధి-నిడదవోలు

తిరుమల లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి వాడకంపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు చేస్తున్న వాదనలను రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ తీవ్రంగా ఖండించారు. నిడదవోలులో పర్యటించిన ఆయన కల్తీ నెయ్యి వ్యవహారంపై గత ప్రభుత్వం అనుసరించిన తీరును ఎండగట్టారు. తిరుమల లడ్డూ కల్తీ నెయ్యి వ్యవహారంపై మంత్రి కందుల దుర్గేష్ వైసీపీ నేతలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. 250 కోట్ల టర్నోవర్ ఉండాలనే నిబంధనను 100 కోట్లకు, 3 ఏళ్ల అనుభవాన్ని ఏడాదికి తగ్గించి తమకు కావాల్సిన 'బోలే బాబా' వంటి సంస్థలకు టెండర్లు కట్టబెట్టి కల్తీ ఘటనకు పాల్పడ్డారని విమర్శించారు. కమీషన్ల కోసం ఏ రకమైన ప్రమాణాలు పాటిస్తున్నారో చూడకుండా ఉండటం వల్లే కల్తీ నెయ్యి ఘటన చోటుచేసుకుందన్నారు. నేషనల్ డెయిరీ డెవలప్‌మెంట్ బోర్డ్ మరియు సిట్ నివేదికలు కల్తీ జరిగినట్లు స్పష్టం చేశాయని, నెయ్యిలో పామోలిన్,మోనో గ్లిజరైట్ తదితర కెమికల్స్ వాడారని తేలిందని చెప్పారు. "దేవుడిపై నమ్మకం లేని జగన్ అండ్ కో, తిరుమలలో డిక్లరేషన్ ఇవ్వడానికి కూడా వెనకాడారని గుర్తుచేశారు. డిక్లరేషన్ ఇమ్మంటే ఏకంగా దేవాలయాల పైనే నిందలేసిన ఘన చరిత్ర వైసీపీదన్నారు. సిట్ క్లీన్ చీట్ ఇచ్చిందని వైసీపీ నేతలు దొంగ వాదనలు చేయడం సిగ్గుచేటు అని మండిపడ్డారు. ఈ ఘటనపై కూటమి ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని ఆయన స్పష్టం చేశారు. వైసీపీ గద్దెనెక్కిన టీటీడీ నిబంధనలకు తిలోదకాలు ఇచ్చారని ఆగ్రహించారు. పాలే లేకుండా నెయ్యి ఎలా తయారు చేశారో స్పష్టం చేయాలని నిలదీశారు. పాపపు పనులు సిగ్గు లేకుండా చేసి మీ పాపాలను బయట పెట్టిన వారిపై నోటికి అద్దు అదుపు లేకుండా మాట్లాడుతున్నారని ఫైర్ అయ్యారు. స్వచ్ఛమైన నెయ్యికి బదులు విషతుల్యమైన కెమికల్స్ వాడటం భక్తుల ఆరోగ్యంతో పాటు మనోభావాలతో ఆడుకోవడం కాదా? అని ప్రశ్నించారు. ఒక పవిత్రమైన ఆలయ ప్రసాదం విషయంలో జరిగిన తప్పును ఒప్పుకోవాల్సింది పోయి, సిట్ నివేదికను తప్పుగా ప్రచారం చేస్తూ ఇంకా రాజకీయ పబ్బం గడుపుకోవడానికి సిగ్గులేకుండా దిగజారుతున్న వైసీపీ ముఠా బరితెగింపు ధోరణి చూసి ప్రజలు చీదరించుకుంటున్నారని అన్నారు. స్వచ్ఛమైన నెయ్యికి ఉండాల్సిన ఏ లక్షణాలూ లేకుండా, కేవలం కృత్రిమ రసాయనాలు, సబ్-స్టాండర్డ్ ఆయిల్స్‌తో నెయ్యి తయారు చేసినట్లు సిట్ చెపితే దానికి వంకర భాష అద్ది నోటికి వచ్చిన మాటలు మాట్లాడుతున్న వైసీపీ నేతలను కఠినంగా శిక్షించాలన్నారు. శ్రీవారి దర్శనం, ప్రసాదం విషయంలో చిన్న తప్పు జరిగినా హిందువులు తమ ఇంట్లో జరిగినట్లే భావిస్తారని గుర్తుపెట్టుకోండని హెచ్చరించారు. దొంగతనం బయటపడిన తర్వాత వైసీపీ వాళ్లు తమను తాము సమర్థించుకునే ప్రయత్నం చేస్తున్నారన్నారు. కల్తీ నెయ్యి విషయంలో వాళ్లు చేసింది ముమ్మాటికీ తప్పేనని ఖండించారు. వైసీపీ వాదనను ఎవరూ సమర్థించరు అని తెలిపారు. తిరుమల తిరుపతి లాంటి దేవాలయ పవిత్రత ఇలాంటి వ్యక్తుల వల్ల ఎలా కాపాడబడుతుందని నమ్మాలో తెలపాలని ప్రజలు అడుగుతున్నారన్నారు. ఈ అంశంపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని మంత్రి దుర్గేష్ తెలిపారు.

# లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్ల పంపిణీ

## - జిల్లా ఇంచార్జి కలెక్టర్ సి.విష్ణు చరణ్



ప్రజా భూమి, ప్రతినిధి అనంతపురం

అనంతపురం అర్బన్ పరిధిలోని లెనిన్ నగర్ (టివి టవర్ వద్ద)లో శనివారం ఎన్టీఆర్ భరోసా పథకం కింద లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్లను పంపిణీ చేసే కార్యక్రమంలో జిల్లా ఇంచార్జి కలెక్టర్ సి.విష్ణు చరణ్ పాల్గొని స్వయంగా పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో ఒకటవతేదీ పెన్షన్ వస్తోందా, సచివాలయ సిబ్బంది ఇంటి వద్దకే వచ్చి పెన్షన్ ఇస్తున్నారా, డబ్బులు ఏమైనా ఇచ్చారా, మీకు ఏమైనా సమస్యలు ఉన్నాయా, తదితర వివరాలను ఆరా తీశారు. ఒకటవతేదీనే పెన్షన్ వస్తోందని, సచివాలయ సిబ్బంది ఇంటి వద్దకే వచ్చి పెన్షన్ ఇస్తున్నారని, పెన్షన్ డబ్బులు తమకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని లబ్ధిదారులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జి కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి నెలా ఒకటవ తేదీన లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్లను పంపిణీ చేయడం జరుగుతోందని, ఫిబ్రవరి ఒకటవతేదీ ఆదివారం కావడంతో ప్రభుత్వ ఆదేశాల మేరకు ఒక రోజు ముందుగానే 31వ తేదీనే పెన్షన్లను పంపిణీ చేస్తున్నామన్నారు. జిల్లాలో సజావుగా పెన్షన్ల పంపిణీ చేపట్టడం జరుగుతోందని తెలిపారు. పెన్షన్ల పంపిణీ పూర్తి స్థాయిలో చేపట్టేందుకు అన్ని చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఈ సందర్భంగా పలువురు ప్రజలు పలు సమస్యలను తెలియజేయగా, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇందులో పద్మావతి అనే లబ్ధిదారురాలికి వితంతు పెన్షన్ కింద 4 వేల రూపాయలను, ముత్యాలమ్మ అనే లబ్ధిదారురాలికి వితంతు పెన్షన్ కింద 4 వేల రూపాయలను, ఎం.అంజనప్పకు వికలాంగుల పెన్షన్ 6,000 రూపాయలు, కదిరి దాసు అనే లబ్ధిదారునికి డిఎంహెచ్ఓ పెన్షన్ 15 వేల రూపాయలను జిల్లా ఇంచార్జి కలెక్టర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు రాష్ట్ర ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ఎంపిడిఓ వెంకటనాయుడు, జిఎస్డబ్ల్యుఎస్ డిప్యూటీ ఎంపిడిఓ శ్రీధర్ రావు, పంచాయతీ సెక్రెటరీ రాఘవేంద్ర, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# ఆలీఘఢ్ మహోత్సవంలో పాల్గొనడం నా అదృష్టం: ఎంపీ అంబిక



ప్రజా భూమి, ప్రతినిధి అనంతపురం

ఉత్తర్ ప్రదేశ్ రాష్ట్రం ఆలీఘఢ్ పార్లమెంట్ సభ్యులు సతీష్ గౌతమ్, హత్రాస్ పార్లమెంట్ సభ్యులు అనూప్ ప్రధాన్ ఆహ్వానం మేరకు శనివారం ఆలీఘఢ్‌లో ప్రతి సంవత్సరం ఘనంగా నిర్వహించే ఆలీఘర్ మహోత్సవ్‌లో ముఖ్య అతిథిగా అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.



ఎంపీ అంబికా మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో ఆనందంగా అనిపించిందన్నారు. అక్కడి ప్రజలు, నాయకులు చూపిన ఆప్యాయత, ఆదరణ నా హృదయాన్ని హత్తుకుందన్నారు. ఆలీఘఢ్ వాల్మీకి యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఘన సన్మానం మరింత ఉత్సాహాన్ని, గర్వాన్ని కలిగించిందన్నారు. ఈ ప్రేమాభిమానాలు ఎప్పటికీ మరువలేనన్నారు. అలీగఢ్ మహోత్సవ్ (అలీగఢ్ నుమైష్) ఉత్తరప్రదేశ్‌లోని అలీగఢ్‌లో జరిగే ఒక ప్రసిద్ధ వార్షిక సాంస్కృతిక పారిశ్రామిక ప్రదర్శన అని ఇది స్థానిక కళలు, సంస్కృతి, జానపద సంగీతం, నృత్యాలు వంటకాలను ప్రదర్శిస్తూ, ఆధునికత సాంప్రదాయాల కలయికతో పర్యాటకులను ఆకర్షిస్తుందన్నారు. ఈ మహోత్సవం జనవరి 16 నుండి ఫిబ్రవరి 10 వరకు అహల్యాబాయి హోల్కర్ స్టేడియం, నుమైష్ గ్రౌండ్‌లో నిర్వహిస్తున్నారు. జానపద ప్రదర్శనలు, స్థానిక హస్తకళలు, వాణిజ్య స్టాళు ,, సాంస్కృతిక కార్యక్రమాలు, కోహినూర్ మంచ్ వేదికగా ప్రదర్శనలు నిర్వహిస్తారన్నారు. 1880లో రాజా హర్నారాయణ్ సింగ్ స్ఫూర్తితో గుర్రపు ప్రదర్శనగా ప్రారంభమై, నేడు పెద్ద ఎత్తున సాంస్కృతిక వేడుకగా మారిందన్నారు. ఈ ఉత్సవం అలీగఢ్ సంస్కృతిని, స్థానిక కళాకారుల ప్రతిభను చాటిచెప్పే ఒక వేదిక అని అన్నారు.

# అంతర్జాతీయ స్థాయి సాఫ్ట్ టెన్నిస్ ఛాంపియన్ షిప్ టోర్నమెంట్ పోటీలకు గుంతకల్ క్రీడాకారులు ఎంపిక



ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం

రెండవ ఏషియన్ జూనియర్ సాఫ్ట్ టెన్నిస్ ఛాంపియన్ షిప్ అంతర్జాతీయ టోర్నమెంట్ పోటీలకు గుంతకల్లు శ్రీ శంకరానందగిరి స్వామి డిగ్రీ కళాశాలకు చెందిన ఇరువురు క్రీడాకారులు ఎంపికయ్యారు. బీఎస్సీ ప్రథమ సంవత్సరం చదువుతున్న భాను ప్రకాష్ ఎర్రగుడి అండర్ - 21 విభాగంలో ఎంపికయ్యారు. బీఎస్సీ ప్రథమ సంవత్సరం చదువుతున్న ఎస్ .ఆరోన్ రోనాల్డ్ హెు అండర్- 18 విభాగంలో ఎంపికయ్యారు. పంజాబ్ లోని లూథియానా లో ఫిబ్రవరి 3 నుండి 8 వరకు జరగనున్న రెండవ ఏషియన్ జూనియర్ సాఫ్ట్ టెన్నిస్ ఛాంపియన్ షిప్ పోటీలకు ఆంధ్రప్రదేశ్ నుంచి ఏడుగురు క్రీడాకారులు ఎంపికయ్యారు. అందులో గుంతకల్ శ్రీ శంకరానందగిరి స్వామి డిగ్రీ కళాశాల నుంచి ఇద్దరు క్రీడాకారులు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా శనివారం కళాశాలలో ఇరువురి క్రీడాకారులను ప్రిన్సిపాల్ డాక్టర్ కే .వెంకటేశ్వర్లు అభినందించారు. దేశవ్యాప్తంగా ప్రతిభావంతులైన యువ క్రీడాకారులు భారత జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్నారని అందులో మా కళాశాల క్రీడాకారులు ఇరువురు ఉండడం గర్వకారణం అన్నారు. ఈ ఘనతను సాధించిన ఇరువురి క్రీడాకారులకు హృదయపూర్వకంగా అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. రానున్న రోజుల్లో మరిన్ని విజయాలు సాధించి ఆంధ్రప్రదేశ్, భారతదేశానికి కీర్తి ప్రతిష్టలను తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు. మీ విజయాలు యువతకు స్ఫూర్తి కలిగిస్తాయని మీ అడుగులు విజయబాటలో కొనసాగాలని అభినందించారు. మన యువతకు ఒక ప్రేరణగా రాష్ట్రానికి ఒక అమూల్య గర్వకారణం కావాలన్నారు. అధ్యాపకులు, విద్యార్థులు క్రీడాకారులను అభినందించారు .ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ మహబూబ్ బాషా, అధ్యాపకులు తమ్మినేని వెంకటరమణ, బసెట్టి క్రిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

**-హిందూపురంలో ప్రభుత్వ కళాశాలలు ఏర్పాటు చేయాలి**

**-బకాయిలు విడుదల చేయాలి**

**-ఐక్య విద్యార్థి సంఘం నాయకుల డిమాండ్**




ప్రజాభూమి, హిందూపురం టౌన్

రాష్ట్రంలో విద్యారంగం ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే కూటమి ప్రభుత్వం పరిష్కరించి మెరుగైన విద్యాభివృద్ధికి సహకరించాలని ఐక్య విద్యార్థి సంఘం నాయకులు డిమాండ్ చేశారు. శనివారం ఐక్య విద్యార్థి సంఘం నాయకులు బాబావలి, కదిరిష్, మంజుల నరేంద్ర మాట్లాడుతూ, హిందూపురం పట్టణంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఉర్దూ జూనియర్ కళాశాలలను ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే పెండింగ్ లో ఉన్నరూ. 6500 కోట్లు ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. జీవో నెంబర్ 77 ను రద్దుచేసి పీజీ చదివే ప్రతి విద్యార్థికి ఫీజు రీయింబర్స్ మెంట్ అమలు చేయాలన్నారు. అదేవిధంగా ప్రభుత్వ హాస్టల్స్ సొంత భవనాలు లేక అద్దె భవనాలలో అసౌకర్యాల నడుమ నిర్వహిస్తున్నారని, వీటికి స్వంత భవనాలు ఏర్పాటు చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల ఆవరణ లోనే మధ్యాహ్నం భోజనాన్ని తయారుచేసి విద్యార్థులకు అందించాలని కోరారు. ప్రభుత్వ వసతి గృహాల్లో అన్ని రకాల సౌకర్యాలు కల్పించి మెనూ ప్రకారం నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించాలని డిమాండ్ చేశారు. మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను వెనక్కి తీసుకొని ప్రభుత్వ ఆధీనంలోనే మెడికల్ కళాశాలను నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఆయా సమస్యలను పరిష్కారం చేయాలని లేనిపక్షంలో అన్ని విద్యార్థి సంఘాలను కలుపుకొని రాబోవు రోజుల్లో పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో విద్యార్థి సంఘాల నాయకులు కేశవ, ప్రసాద్, అరవింద్, సంజయ్, హరీష్, గణేష్, ముజాహిద్, భగవాన్ తదితరులు పాల్గొన్నారు.

# బీమా సంకల్ప లక్ష్యాలు సాధించాలి

**-పి.ఎస్.డి.విజయవాడ సూపరింటెండెంట్ రవి శేఖర్**




ప్రజాభూమి, హిందూపురం టౌన్

తపాలా ఉద్యోగులు బీమా సంకల్ప లక్ష్యాలను సాధించాలని పి.ఎస్.డి. విజయవాడ సూపరింటెండెంట్ రవి శేఖర్ సూచించారు. శనివారం స్థానిక ప్రధాన తపాలా కార్యాలయంలో హిందూపురం డివిజన్ సూపరింటెండెంట్ రెడ్డి బాషా ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా రవిశేఖర్ మాట్లాడుతూ, బీమా సంకల్ప వివరాలను తపాలా ఉద్యోగులు ప్రీమియందారులకు క్షుణ్ణంగా వివరించాలన్నారు. ముఖ్యంగా సంబంధిత సంకల్ప లక్ష్యాలను చేరుకోవడంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ఇప్పటివరకు సాధించిన లక్ష్యాలను అడిగి తెలుసుకున్నారు. గతంలో కంటే మరింత అధికంగా లక్ష్యాలను సాధించే దిశగా కృషి చేయాలన్నారు. అనంతరం బీమా సంకల్పం డ్రైవ్‌లో ఉత్తమ ప్రదర్శన కనబరిచిన చేసిన సిబ్బందికి బహుమతుల ప్రదానం చేశారు. ఇందులో భాగంగా తపాలా కార్యాలయ ఉద్యోగులు రవి శేఖర్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల తపాలా ఉద్యోగులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న అల్ ఇందాద్ ట్రస్టు

## -చికిత్సల కోసం వృద్ధుడి ఆసుపత్రికి తరలింపు



ప్రజాభూమి, హిందూపురం టౌన్

చీకటి గదిలో అనారోగ్యంతో పోరాడుతున్న వృద్ధుడిని మానవతా దృక్పథంతో ఆసుపత్రికి తరలించి మానవత్వం చాటుకుంది అల్ ఇందాద్ చారిటబుల్ ట్రస్టు. ఇందుకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. హిందూపురం పట్టణంలోని నేతాజీ నగర్ కు చెందిన సంజీవరెడ్డి (70) కుటుంబ సభ్యులు ఉన్నప్పటికీ సరైన ఆహారం, వైద్య చికిత్సలు లేకపోవడంతో తీవ్ర అనారోగ్యానికి గురయ్యారు. కుటుంబ సభ్యులు కనీసం ముందుకు వచ్చి వైద్య చికిత్స కోసం ఆసుపత్రికి చేర్పించని పరిస్థితి నెలకొంది. వృద్ధుడు నివసిస్తున్న గదిలో కరెంట్ సౌకర్యం కూడా లేకపోవడం, శుభ్రత లోపంతో అనారోగ్యం ముదిరిపోయింది.కుటుంబ సభ్యుల నిర్లక్ష్యం మధ్య, చుట్టుపక్కల ప్రజలు కాలానుగుణంగా ఆహారం అందిస్తూ మానవత్వాన్ని చాటుకున్నారు. శుక్రవారం రాత్రి ఈ సమాచారం అందుకున్న అల్--ఇందాద్ చారిటబుల్ ట్రస్ట్ వెంటనే స్పందించింది. సంజీవరెడ్డిని మెరుగైన చికిత్స కోసం హిందూపురం ప్రభుత్వాఆసుపత్రికి చేర్పించి, వైద్యులను సంప్రదించి అవసరమైన అన్ని వైద్య సేవలు అందించాలని కోరారు. అయితే ఆ వృద్ధుడు వైద్య చికిత్స పొందుతూ శనివారం ఉదయం మరణించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ అధ్యక్షుడు ఎం.డి.ఎస్ అమన్ మాట్లాడుతూ,అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్నా ముందుకు రాని కుటుంబ సభ్యులు,పరిస్థితి చక్కబడిన తరువాత మా తాత అని చెప్పడం, సమాజంలో బాధ్యత, బంధం అనే పదాలకు నిజమైన అర్థం ఏంటన్న ప్రశ్నను లేవనెత్తుతోందని పేర్కొన్నారు. సమాజానికి గట్టి సందేశం బంధాలు మాటల కోసం కాదని, బాధ్యత తీసుకునే సమయానికే వాటి విలువ తెలుస్తుందన్నారు. ఇలాంటి ఘటనలు ఎక్కడైనా వుంటే వెంటనే అల్--ఇందాద్ చారిటబుల్ ట్రస్ట్ కు సమాచారం అందించాలని ట్రస్ట్ సభ్యులు విజ్ఞప్తి చేశారు. బాధితులను తమ కుటుంబ సభ్యులుగా భావించి, మెరుగైన వైద్య సహాయం అందించేందుకు ట్రస్ట్ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి ఉమర్ ఫరూక్, కోశాధికారి అర్ఫాత్, సాదిక్, రిహాన్,సుల్తాన్, తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వానికి చెంపపెట్టు -లడ్డు ప్రసాదం పై రాద్ధాంతం

**-వైయస్ జగన్ పై తప్పుడు ప్రచారాలు మానుకోవాలి -వైకాపా సమన్వయకర్త దీపికా వేణురెడ్డి**



ప్రజాభూమి, హిందూపురం టౌన్

తిరుపతి లడ్డూ ప్రసాద విషయంలో కూటమి ప్రభుత్వం చేసిన రాద్ధాంతానికి సిబిఐ చార్జ్ షీట్ లో ఎలాంటి జంతు సంబంధిత పదార్థాలు ఉపయోగించలేదని పేర్కొనడం రాష్ట్ర ప్రభుత్వానికి చెంపపెట్టు లాంటిదని నియోజకవర్గ వైకాపా సమన్వయకర్త దీపికా వేణురెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా శనివారం దీపికా వేణు రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక పేట వెంకటరమణ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆమెతోపాటు మహిళా విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చౌళూరు మధుమతి రెడ్డి మాట్లాడుతూ, కలియుగ ప్రత్యక్ష దైవం వెంకటేశ్వర స్వామి దివ్య ప్రసాదం తయారీపై కూడా కూటమి ప్రభుత్వం విష ప్రచారం చేస్తూ అనవసరంగా వైయస్ జగన్మోహన్ రెడ్డిపై బురద చల్లే ప్రయత్నం చేస్తోందన్నారు. ఇటీవల సిబిఐ చార్జిషీట్ లో లడ్డూ తయారీకి ఎటువంటి తప్పుడు పదార్థాలు వాడలేదని, లడ్డు ప్రసాదం యథావితిగా మంచి పదార్థాలతోనే తయారయిందని తేల్చి చెప్పిందన్నారు. చేసిన తప్పిదాల నుండి ప్రజల దృష్టిని మరల్చేందుకు కూటమి ప్రభుత్వం ప్రజల దృష్టిని మళ్లించే రాజకీయాలు చేస్తోందన్నారు. ఆధారాలు లేనటువంటి తిరుమల వెంకన్న స్వామి లడ్డు మీద నీచమైన విష ప్రచారం చేసిందని, సిబిఐ ఇచ్చిన చార్జిషీట్ లో లడ్డూ ప్రసాదం మంచి పదార్థాలు తోనే తయారయిందని తేల్చి చెప్పగానే, ఈ కూటమి ప్రభుత్వ పెద్దలకు గట్టి షాక్ తగిలిందని పేర్కొన్నారు. జగన్మోహన్ రెడ్డి ఏ తప్పు చేసే వ్యక్తి కాదని, ఆయన మీద అనవసరంగా దుష్ప్రచారాన్ని ఆపి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో వైకాపా రాష్ట్ర, జిల్లాల, నియోజకవర్గాల అనుబంధ విభాగ నాయకులు, పార్టీ ప్రజా ప్రతినిధులు, పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సూపర్ టాలెంటెడ్ కిడ్ ను అభినందించిన పరిటాల శ్రీరామ్

- 22నెలల వయసులోనే నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లోకెక్కిన హన్విక రెడ్డి
- పాపతో పాటు శ్రీరామ్ ను కలిసిన తల్లిదండ్రులు
- హాన్విక రెడ్డితో పాటు తల్లిదండ్రులు కూడా నేటి తరానికి ఆదర్శమన్న శ్రీరామ్





ప్రజా భూమి, ధర్మవరం

కేవలం 22నెలల వయసులోనే అద్భుతమైన ప్రతిభతో నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లోకెక్కిన హన్విక రెడ్డిని ధర్మవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అభినందించారు. రామగిరి మండలం కలికివాండ్లపల్లి గ్రామానికి చెందిన అఖిల, సుధీర్ రెడ్డిల కుమార్తె గొట్లూరు హన్విక రెడ్డి అద్భుత ప్రతిభతో ఇటీవల నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో స్థానం సంపాదించింది. ఈ నేపథ్యంలో అఖిల, సుధీర్ రెడ్డిలు తమ పాపతో పాటు పరిటాల శ్రీరామ్ ను కలిశారు. అనంతపురంలోని క్యాంప్ కార్యాలయానికి వచ్చిన వీరికి శ్రీరామ్ ప్రత్యేకంగా ఆహ్వానం పలికారు. చిన్నారి ప్రతిభ తెలుసుకుని ఆయన ఆశ్చర్యం వ్యక్తం చేశారు. కేవలం 1 సంవత్సరం 10 నెలల వయస్సులోనే తల, జుట్టు, కళ్ళు, ముక్కు, నోరు, చెవులు, మెడ, చేతులు, పొట్ట మరియు కాళ్లు వంటి మానవ శరీర భాగాలను సరైన విధంగా గుర్తించి, తగిన చర్యలతో వ్యక్తపరుస్తోంది. ఇందుకుగాను నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో స్థానం సంపాదించింది. ఈ సర్టిఫికెట్ కూడా ఇటీవల ప్రదానం చేస్తూ సత్కారం అందుకున్నారు. 7 నెలల వయస్సులోనే 300 ఫ్లాష్ కార్డులను గుర్తించడం ద్వారా నోబుల్ వరల్డ్ రికార్డును సాధించి... అతి చిన్న వయస్సులోనే విశేషమైన మేధస్సు వికాసాన్ని ప్రతిబింబించిన చిన్నారిగా రికార్డుల్లోకి ఎక్కారు. ఆ చిన్నారి పదునైన జ్ఞాపకశక్తి, పరిశీలన నైపుణ్యాలు చూసి ఎవరైనా ఆశ్చర్యపోవాల్సిందేనని శ్రీరామ్ అన్నారు. ఈ తరం పిల్లలు ఏడాది నుంచి సెల్ ఫోన్లు, టీవీలకు అతుక్కుపోతున్నారని.. దీని వలన వారి మెదడు ఎదుగదలకు ఇబ్బందిగా మారుతోందన్నారు. శారీరక, మానసిక సమస్యలుకూడా వస్తున్నాయన్నారు. ఇలాంటి సమయంలో అఖిల, సుధీర్ రెడ్డిలు తమ కూతుర్ని ఈ విధంగా తీర్చిదిద్దడం అభినందనీయమన్నారు. ఆ చిన్నారితో పాటు తల్లిదండ్రులు కూడా నేటి తరానికి ఆదర్శమన్నారు. ఆ చిన్నారి భవిష్యత్ లో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని శ్రీరామ్ ఆకాంక్షించారు...

# ప్రమాద బాధిత కార్మికుడిని అన్ని విధాలా ఆదుకోవాలి

**-కార్మిక సంఘాల నాయకుల డిమాండ్**



ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం మండలం గోళ్లాపురం పారిశ్రామిక వాడలో ఉన్న పరిశ్రమలో పనిచేస్తూ ప్రమాదవశాత్తు కాలు కోల్పోయిన కార్మికుడిని అన్ని విధాలా ఆదుకోవాలని కార్మిక సంఘం నాయకులు డిమాండ్ చేశారు. శనివారం తూమకుంట పారిశ్రామిక వాడ నాయకులు రవికుమార్, ఏఐటీయూసీ నాయకులు కనిశెట్టిపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ, పారిశ్రామిక వాడలోని బ్లూ గోల్డ్ స్టిల్స్ పరిశ్రమలో గత ఏడాది జూలై 22వ తేదీ దురదృష్టవశాత్తు జరిగిన ప్రమాదంలో పొట్టకూటికోసం బీహార్ రాష్ట్రం నుండి వలస వచ్చిన కార్మికుడు "అనూప్" (23) విధి ఉండగా ఎడమ కాలు తెగిపోవడం జరిగిందని తెలిపారు. అప్పట్లో యాజమాన్యం కేవలం ఆసుపత్రిలో చికిత్స చేయించారే తప్పా అతనికి నష్టపరిహారం చెల్లించలేదన్నారు. ఈ విషయంపై తూముకుంట పారిశ్రామిక కార్మిక సంఘం తరపున కార్మిక శాఖ అధికారులకు, ఫ్యాక్టరీస్ ఇన్ స్పెక్టర్ లకు ఫిర్యాదు చేయగా అధికారులు ఆ బాధ్యత కార్మికుడికి తప్పకుండా కృత్రిమ కాలు ఏర్పాటు చేయాలని, అదేవిధంగా చట్ట ప్రకారం అతనికి పరిహారం చెల్లించాలని పలుమార్లు యాజమాన్యానికి నోటీసులు జారీ చేసినా ఇప్పటి వరకు కార్మికుడికి ఎలాంటి న్యాయం చేయలేదని ఆందోళన వ్యక్తం చేశారు. శాశ్వత అంగవైకల్యం పొందిన వలస కార్మికుడు అనూప్‌కు న్యాయం జరిగేంత వరకు 2వ తేదీ నుండి ఆ పరిశ్రమ ముందు ఏఐటియూసిఆధ్వర్యంలో నిరసనలు తెలియజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం నాయకులు బాబు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు సిద్ధగిరి సురేష్, రామకృష్ణ పాల్గొన్నారు.

# పౌర హక్కుల పై ప్రజలకు అవగాహన

## తహసిల్దార్ దేవేందర్ నాయక్



ప్రజాభూమి ఎన్.పి కుంట

పౌర హక్కుల దినోత్సవం పురస్కరించుకొని శనివారం ఎగవతుపల్లి గ్రామంలో పౌర హక్కుల దినోత్సవ కార్యక్రమాన్ని తహసిల్దార్ దేవేంద్ర నాయక్ గ్రామ సర్పంచ్ చంద్రకళ అధ్యక్షతన నిర్వహించారు. పౌర హక్కులు, చట్టం ముందు సమానత్వం, సామాజిక న్యాయం, వివక్షకు వ్యతిరేకంగా రాజ్యాంగ పరిరక్షణ వంటి అంశాలపై అవగాహన కల్పించబడింది.కాలనీ నివాసులతో అధికారులు ప్రత్యక్షంగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకుని పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. రాజ్యాంగ విలువలను కాపాడుతూ ప్రతి పౌరుడి హక్కులను పరిరక్షించాలనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డెన్ పెద్దన్న ఈ ఓ ఆర్ డి మాధవరెడ్డి గ్రామస్తులు పాల్గొన్నారు

# కుట్రపూరిత, మోసపూరిత ప్రభుత్వం కూటమి ప్రభుత్వం

- జగన్మోహన్ రెడ్డి పాలన నిజాయితీకి నిదర్శనం
- తిరుమలలో జంతువుల కొవ్వు కల్తీ లేదని చెప్పిన సిబిఐ
- 101 ఒక్క టెంకాయ కొట్టిన వైకాపా నాయకులు



ప్రజాభూమి,పులివెందుల

తిరుమల శ్రీవారి లడ్డు ప్రసాదం తయారీ ఉపయో గించే నెయ్యిలోఎటువంటి జంతువుల కొవ్వు కలపలేదని సిబిఐ తేల్చి చెప్పడంతో మాజీ ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు పులివెందు ల పట్టణంలోని పద్మావతి సమేత వెంకటరమణ స్వామి దేవస్థానంలో వైకాపా నాయకులు సాంబశి వారెడ్డి, జడ్పిటిసి బయప రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప, పట్టణ అధ్యక్షుడు హాల్ గంగాధర్ రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షుడు పార్నపల్లె కిషోర్, మాజీ వైస్ చైర్మన్ సర్వోత్తమ్ రెడ్డి, మాజీ చైర్మన్ రసూల్, అంబక పల్లె బాబు రెడ్డి, కొమ్మద్ది నరసింహారెడ్డి, దేరంగుల చంద్రమౌళి, వైకాపా నాయకులతో కలసి వెంకటేశ్వర స్వామి ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా గుడి చుట్టూ మూడు ప్రదక్షిణలు చేస్తూ చంద్రబాబు నాయుడుకు, పవన్ కళ్యాణ్ కు బుద్ధి రావాలని , తప్పుడు ప్రచారాలు చేయడం మానుకోవాలని సత్యమేవ జయతే ఏడుకొండలవాడా వెంకట రమ ణా గోవిందా గోవిందా అంటూ నినాదాలు చేశారు. అనంతరం శ్రీవారికి ప్రత్యేక పూజలు నిర్వహించా రు. ఈ సందర్భంగా ఆలయం బయట 101 టెంకా యలను కొట్టి జై జగన్ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు చేసిన అతి పెద్ద కుట్రను నేటితో సమాప్తం అని అందుకు నిదర్శనం కోర్టు ఇచ్చిన తీర్పేరని వారన్నారు. చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ లు మోసపూరిత మాటలను మాట్లాడడం మానుకోవాలి అన్నారు. రాష్ట్ర ప్రజలు అన్ని గమనిస్తూనే ఉన్నారని తొందరలోనే బుద్ధి చెప్పే రోజులు దగ్గర పడ్డాయన్నారు.స్వామివారి లడ్డు తయారీలో జంతువుల కొవ్వు కల్తీ చేశారని చెప్పడం దారుణం అన్నారు. కోర్టు, సిబిఐ అధికా రులు ఎలాంటి జంతువుల కొవ్వు కల్తీ కాలేదని తేల్చి చెప్పి చంద్రబాబు నాయుడుకి, పవన్ కళ్యా ణ్ కి మొట్టికాయలు వేయడం జరిగిందన్నారు. శ్రీవారి భక్తులకు వారు క్షమాపణ చెప్పి ముక్కు నేలకు రాసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రూప్ ఆఫ్ టెంపుల్స్ చైర్మన్ చింతకుంట సుధీకర్ రెడ్డి, కనక, చెన్నూరు కార్తీక్ ,రవికుమార్, ఖాదర్ బాషా, శ్రీరాములు, సంపత్, సోపాల వీర, వెంకట సుబ్బ య్య, అంకాలమ్మ తల్లి దేవస్థానం చైర్మన్ ప్రసాద్, తదితర వైకాపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఒకటవ తేదీకి ఒక్కరోజు ముందే పెన్షన్లు పంపిణీ

- ఇచ్చిన హామీలను నెరవేర్చే ప్రభుత్వం కూటమి ప్రభుత్వం
- ప్రజా సమస్యల పరిష్కారంకోసమే ప్రజా దర్బార్ - ప్రజా దర్బార్ లో బీటెక్ రవి



ప్రజాభూమి,పులివెందుల

కూటమి ప్రభుత్వంలో ఒక్కరోజు ముందుగానే పెన్షన్లు పంపిణీ చేయడం జరిగిందని,ఇచ్చిన హామీలను నెరవేర్చే ప్రభుత్వం కూటమి ప్రభుత్వ మని, రాష్ట్రంలో వైకాపా పార్టీని ఎవరు నమ్మే పరిస్థితిలో లేరని, ప్రజా సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని బీటెక్ రవి అన్నారు. శనివారం పట్టణంలోని టిడిపి కార్యాలయంలో ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని ఆయన నిర్వహించా రు. ఈ సందర్భంగా పులివెందుల నియోజకవర్గం నుండి వచ్చిన ప్రజల నుండి పలు సమస్యలను సావదానంగా విని,వారిచ్చిన అర్జీలను స్వీకరించా రు. ప్రజలతో మమేకమై వారి సమస్యలను విని సంబంధిత అధికారులతో చరవాణిలో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేశారు.ఈ సంద ర్భం గా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం లో ఒక్కరోజు ముందుగానే పెన్షన్లను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. రైతులను ఆదుకు నే ప్రభుత్వం కూటమి ప్రభుత్వమన్నారు. రైతులకు 90 శాతం సబ్సిడీతో డ్రిప్ పరికరాలు ఇస్తున్న ఏకైక ప్రభుత్వం కూటమి ప్రభుత్వము అన్నారు. ఉల్లి రైతులకు ప్రభుత్వం ఎకరాకు 20,000 చొప్పున వారి ఖాతాలలో జమచేయడం కూడా జరిగిందన్నా రు. రాష్ట్రంలో వైకాపా పార్టీని నమ్మే పరిస్థితులలో ప్రజలు లేరన్నారు.ప్రజలకు ఎదురవుతున్న ఇబ్బందులను తెలుసుకుని, వాటి పరిష్కారం కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తాను అన్నారు. పులివెందుల అభివృద్ధి, ప్రజల సంక్షేమమే నా ప్రధాన ధ్యేయం అని ఆయన అన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చుకుంటూ వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకు లు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కే .వేలవారిపల్లె శివాలయం వద్ద ఆక్రమణలు తొలగించండి

### జై హిందుస్థాన్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు గోవర్ధన్ రెడ్డి

ప్రజాభూమి,పులివెందుల





మున్సిపాలిటీ పరిధిలోని కే వెలమ వారిపల్లెలో ఉన్న శివాలయం వద్ద కొంతమంది రోడ్డు అడ్డంగా నిర్మాణాలు చేస్తున్నారని వాటిని అడ్డుకోవాలని జై హిందుస్థాన్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వశీగళ గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ఆలయం చుట్టుపక్కల ఉన్నటువం టి రోడ్లు మొత్తాన్ని ఆక్రమించడం జరిగిందన్నారు. అంతేగాక ఈ రోడ్డు మార్గం గుండా శివరాత్రికి, ఉ గాది, శ్రీరామ నవమి పండగల సందర్భంగా దేవతలు ఊరేగిశీపు కార్యక్రమాలు ఉంటాయని ఈ ఆక్రమణల వల్ల వాటికి భంగం వాటిల్లుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు మున్సిపల్ కమిషనర్ ముని కుమార్, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ తదితరులకు ఫిర్యాదు చేయడం జరిగిందని ఆయన వివరించారు. వెంటనే అధికారులు తగిన చర్యలు తీసుకొని వారికి నోటీసులు ఇచ్చి అక్రమ నిర్మాణాలను అడ్డుకొని కూల్చివేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## పండగల ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపని కార్యక్రమం



ప్రజా భూమి బ్యూరో
అన్నమయ్య జిల్లా

లక్కిరెడ్డిపల్లి మండలం అప్ప కొండయ్య గారి పల్లి గ్రామం చింత కుంటపల్లి,గంగనపల్లి గ్రామాలలో ఒక్కరోజు ముందుగానే పింఛన్ పంపిణీ కార్యక్రమంలో లక్కిరెడ్డిపల్లి మండల అధ్యక్షుడు యనుముల మదన్ మోహన్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎస్ఎంబి షఫీ నాయక్ పాల్గొని అర్హులైన పేదలకు ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా యనమల మదన్ మోహన్ మాట్లాడుతూ శ్రీ నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన వెంటనే పింఛను పెంచి పేదల జీవితాలలో వెలుగులు నింపారని ఎన్టీఆర్ భరోసా పథకం ద్వారా వృద్ధులు, వితంతువులు మరియు దివ్యాంగులకు ప్రభుత్వం అండగా నిలుస్తుంది అని తెలిపారు. ప్రతి నెల ఒకటో తారీకు తేదీన తెల్లవారక మునుపే లబ్ధిదారుల ఇంటి ముంగిటికే పంపిణీ చేయడంతో పేదల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. రాష్ట్ర రవాణా, యువజన మరియు క్రీడ శాఖ మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మరియు వారి సోదరుడు డాక్టర్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి రాయచోటి నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నారని మండలంలో ఎలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకువస్తే మంత్రి సోదరులతో చర్చించి సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ డాక్టర్ షఫినాయక్ గారు, మండల కార్యదర్శి అమీర్ భాష గారు,మోడల్ స్కూల్ చైర్మన్ యనమల విశ్వనాథ గారు, గురుస్వామి వెంకటేశ్వర్లు యాదవ్, బాలి పెద్ద రెడ్డయ్య యాదవ్, కావలి ఆంజనేయులు, చింతకుంటపల్లి బాబు,బిజెపి కృష్ణయ్య, మహిళా నాయకురాలు లలితమ్మ,ముక్తార్ అహ్మద్, డీలర్ అన్వర్ భాష, రిజ్వాన్, అహ్మద్ అలీ, రెడ్డప్ప రెడ్డి, వేదమూర్తి రెడ్డి, ఉమామహేశ్వర్ రెడ్డి,గంగన్నపల్లి కిరణ్, సయ్యద్ మసూద్, ఫీల్డ్ అసిస్టెంట్ రమణ,పెండెం రామాంజనేయులు, ఆదిమూలం గంగయ్య, కుర్ర సునీల్,వట్టికాళ్ళ రమణ, సహదేవ,ఎర్రగుడి రాజా, టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## సామాజిక పెన్షన్లు మంజూరులో ప్రత్యేక చొరవ

### లక్కిరెడ్డిపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ ఎస్ఎండి షఫీ నాయక్



ప్రజా భూమి బ్యూరో అన్నమయ్య జిల్లా

సామాజిక పింఛను మంజూరులో కూటమి ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపిస్తుందని అందుకు నిదర్శనమే లక్కిరెడ్డిపల్లి టౌన్ లో నివాసం ఉండు భాగ్యలక్ష్మి భర్త అనారోగ్యంతో చనిపోయిన నెలరోజులకే కూటమి ప్రభుత్వం పెన్షన్ మంజూరు చేసి 31వ తేదీకి పెన్షన్ డబ్బులు అందజేశారని లక్కిరెడ్డిపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ ఎస్ఎండి షఫీ నాయక్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లక్కిరెడ్డిపల్లి మండల పరిధిలోని పెన్షన్ మంజూరు లోని ఇతర సమస్యలు ఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి వారి సోదరులు మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి సహకారంతో సమస్యలు పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు

## ఆధార్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి



ప్రజాభూమి,పులివెందుల

ప్రతి ఒక్కరూ ఆధార్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఇంచార్జ్ మున్సిపల్ కమిషనర్ ముని కుమార్ ఒక ప్రకటన లోతెలియజేశారు. ప్రస్తుతం ఆంధ్ర ప్రదేశ్ లో ఉన్న ఆధార్ కార్డులు ఇంకా చాలా వరకు బయోమెట్రిక్ అప్డేషన్, డాక్యుమెంట్స్ అప్డేషన్ పెండింగ్ ఉన్నం దున ప్రభుత్వం ఉత్తర్వుల ప్రకారం ఆధార్ స్పెషల్ క్యాంప్స్ ను రేపు నె ల2 వ తేదీ నుంచి 6 వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపా రు. 2,3 తేదీలలోనగరిగుట్టలో ఉన్న శ్రీ బాలాజీ జూనియర్ కళాశాలలో, 4,6 తేదీలలో శ్రీ సాయి చైతన్య జూనియర్ కళాశాలలో ఆధార్ నమోదు కేంద్రము లు ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. కావున ఆధార్ నమోదు కేంద్రాలనందు ఆధార్ సంబంధితసేవలను విద్యార్థులు వినియోగించు కోవాలని ఆయన కోరారు.

# అంబటి రాంబాబును వెంటనే అరెస్ట్ చేయాలి

### -రాష్ట్ర మాజీ కల్లుగీత డైరెక్టర్ కొమరా వెంకట నరసయ్య



ప్రజాభూమి,సిద్దవటం:

మాజీమంత్రి అంబటి రాంబాబు, రాష్ట్ర ముఖ్యమంత్రిని నీచంగా తిట్టడమే కాకుండా సభ్య సమాజం అసహ్యించుకొనే విధంగా ఆయన మాతృమూర్తిని సైతం అసభ్య పదజాలంతో దూషించడం వైసిపి క్రిమినల్ మార్కు రాజకీయానికి ఒక పరాకాష్టైన సంఘటన. తక్షణం అంబటి రాంబాబును అరెస్ట్ చేయాలని రాజంపేట నియోజవర్గం ఒంటిమిట్ట మండలం తెలుగుదేశం సీనియర్ నాయకుడు కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర మాజీ డైరెక్టర్ కొమరా వెంకట నరసయ్య విజ్ఞప్తి చేశారు. కల్తీ నెయ్యి వ్యవహారంలో గత వైయస్సార్ ప్రభుత్వ తప్పిదాన్ని సిట్ నివేదించడంతో ,హిందూ సమాజం మొత్తం వైఎస్ఆర్ పార్టీ అవినీతి వ్యవహారాన్ని తీవ్రంగా ఖండించడంతో దిక్కుతోచనీ వైఎస్ఆర్ పార్టీ ఆంబోతు అంబటి లాంటి వారిని రంగంలోకి దించి ప్రజల్లో శాంతి భద్రతల సమస్యలు ఏర్పడే విధంగా రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడం ఆపార్టీ దుర్మార్గపు రాజకీయానికి ఒక మచ్చుతునక. 2019 నుంచి 24 వరకు 63 లక్షల కేజీల కల్తి నెయ్యి తో 20 కోట్ల లడ్డూలు తయారుచేసి వెంకటేశ్వర స్వామి వారి భక్తులకు తీరని అపచారం చేయడం దుర్మార్గం. తద్వారా 250 కోట్లు లబ్ధి పొంది ఈరోజు సిట్ వేదికలో కల్తీ జరిగినట్టు ఎలాంటి ఆధారాలు లేవని వైయస్సార్ పార్టీ పేటీఎం బ్యాచ్ మొత్తం రాష్ట్ర వ్యాప్తంగా ప్రజల దృష్టిని మళ్లించే ప్రయత్నం చేయడం వారి నీచమైన రాజకీయానికి ఒక నిదర్శనం. అంతేకాకుండా ఇటీవల వైఎస్ఆర్ పార్టీ మాజీ పార్లమెంట్ సభ్యుడు విజయ్ సాయి రెడ్డి మద్యం వ్యవహారంలో అంతిమ లబ్ధిదారుడు ఎవరనే విషయంలో సిట్ ముందు కీలక సమాచారాన్ని బహిర్గతం చేసినట్లు వార్తలు రావడంతో వైఎస్ఆర్ పార్టీ ఒక వ్యూహం ప్రకారం రాష్ట్రంలో మాజీ మంత్రులను ఆ పార్టీ నాయకులను రెచ్చగొట్టి శాంతి భద్రతలకు భంగం కలిగించే పరిస్థితులు తెచ్చే విధంగా ఆ పార్టీ వ్యవహరిస్తోంది. చేసిన తప్పుల నుంచి ప్రజలను మభ్యపరచాలని చూడడం వైఎస్ఆర్ పార్టీ దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతోందని కొమర వెంకట నరసయ్య విమర్శించారు. తక్షణం రెచ్చగొట్టే నాయకులను అదుపులోకి తీసుకొని ఈ ప్రభుత్వంపై పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు పై ప్రజలు విశ్వాసం కోల్పోకుండా కఠిన చర్యలు తీసుకోవాలని పార్టీ అధిష్టానానికి వెంకట నరసయ్య మీడియా సమావేశంలో విజ్ఞప్తి చేశారు.

## రోడ్డు భద్రత నియమాలు తప్పనిసరి పాటించాలి - ఎస్సై తిరుపాల్ నాయక్

### - ప్రమాదాల నివారణకు అవగాహన



ప్రజాభూమి, వేంపల్లె

ప్రతి ఒక్కరూ రోడ్డు భద్ర త నియమాలు తప్పనిసరి పాటించాలని ఎస్సై. తిరుపాల్ నాయక్ అన్నా రు. శనివారం ఉన్నతాధి కారుల ఆదేశాల మేరకు పట్టణంలోనీ పలు ప్రాం తాల్లో రోడ్డు బధ్రతపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రయాణాల్లో బధ్రతా నియమాలు పాటించడం వల్ల ప్రమాదాలకు గురికాకుండా ఉండవచ్చని తెలిపారు. అలాగే వాహనదారులు హెల్మెట్లు తప్పనిసరిగా వాడాలని, సంబంధిత వాహన రికార్డు, లైసెన్స్ కలిగి ఉండాలని విజ్ఞప్తి చేశారు. నియమాలు పాటించకుంటే జరిమానాతో పాటు కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## యన్.టి.ఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో మండల టిడిపి నేతలు



ప్రజాభూమి, సిద్దవటం:

రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు సుగవాసి ప్రసాద్ బాబు ఆదేశాలమేరకు సిద్ధవటం మండలం భాకరాపేట, బంగారుపేట, గాంధీ నగర్ తదితర గ్రామాలలో శనివారం కూటమి ప్రభుత్వం అమలుపరుస్తున్న సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో రాజంపేట పార్లమెంట్ టిడిపి మాజీ ఉపాధ్యక్షులు పుత్తా రామచంద్రయ్య, నియోజకవర్గ టిడిపి అధికార ప్రతినిధి కడితం రామ మోహన్ నాయుడు, మండల టిడిపి నేత పుత్తా ఎల్లయ్య, మండల తెలుగు యువత అధ్యక్షులు పుత్తా సుధీర్ రాయల్, మండల టిడిపి నాయకుడు పుత్తా శివానంద, గూండ్ల నాగేంద్ర పెద్దపల్లి సచివాలయం డిజిటల్ అసిస్టెంట్ మృణాళిని పాల్గొని ఫించన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పుత్తా రామచంద్రయ్య మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పేదలపట్ల నిబద్దతతో పనిచేస్తుందని ఒకరోజు ముందుగానే ఫించన్లు పంపిణీ చేయడం పట్ల ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## నిరుపేద అంత్యక్రియలకు ఆర్థిక సహాయం

### బాధిత కుటుంబ సభ్యులకు నగదు,నిత్యావసరాలు, అందిస్తున్న సంస్థ సభ్యులు



ప్రజాభూమి, సిద్దవటం:

సిద్దవటం మండలం మాధవరం-1 గ్రామానికి చెందిన మనఊరికోసం స్వచ్ఛంద సేవా సంస్థ మానవత్వం చాటుకుంది. శుక్రవారం సంస్థ చైర్మన్ అవ్వారు రవిశంకర్ మాట్లాడుతూ తిరుప తి జిల్లా వెంకటగి నియట్లజక వర్గం ఎపిటిఎఫ్ కాలనీలో నివాసం వుండే చేనేత కుటుంబానికి చెందిన నల్లు ఆంజనేయులు(43సం) గురువారం రాత్రి అకస్మాత్తుగా చని పోయాడని అక్కడున్న కొందరు మనఊరికోసం స్వచ్ఛంద సేవా సంస్థ దృష్టికి తీసుకొచ్చారని వెంటనే వెంకటగిరిలో వుండే మా సంస్థ వైస్ చైర్మన్ పుత్తా శివ మృతుడి ఇంటికి వెళ్ళి వారి కుటుంబ పరిస్దితిని కాలనీలో విచారించి భార్య పద్మావతితో మాట్లాడి చాలా నిరుపేదలని తెలుసుకుని మా సంస్థ తరుపున దాతల సహకారంతో విరాళాలు సేకరించి శు క్రవారం 27,800 రూపాయలు మా సంస్థ వైస్ చైర్మన్ పుత్తా శివప్రసాద్, పునుగోటి విశ్వనాథ్ (మురుగ) చేతులమీదుగా ఆంజనేయులు అంత్యక్రియలకు గాను కుటుంబ సభ్యులకు అంద చేయడం జరిగిందన్నారు.శనివారం రోజు కొంతకాలం కుటుంబ పోషణ. జరిగేందుకు గాను 7000 రూపాయల బియ్యం, ఉప్పు, పప్పు, నూనె లాంటి నిత్యావసర సరుకులను కూడా అందచేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ వైస్ చైర్మన్ పుత్తా శివప్రసాద్, పునుగోటి విశ్వనాథ్, చక్రి, నాగరాజు, వెంకటేశు తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక ఫించన్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న జనసేన నాయకుడు నిమ్మకాయల జగన్ మహోహన్ రెడ్డి



ప్రజాభూమి, సిద్దవటం:

రాజంపేట పార్లమెంట్ జనసేన పార్టీ సమన్వయ కర్త అతికారి క్రిష్ణ ఆదేశాలమేరకు సిద్ధవటం మండలం టక్కోలు గ్రామ పంచాయతీ ఖాజీపల్లె గ్రామంలో శనివారం కూటమి ప్రభుత్వం అమలుపరుస్తున్న సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని ఫంచన్లు పంపిణీ చేసిన జనసేన పార్టీ యువ నాయకుడు నిమ్మకాయల జగన్ మోహన్ రెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అమలు పరుస్తున్న సూపర్ సిక్స్ పథకాల పట్ల ప్రజలు హర్షం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ వెల్ఫేర్ శారదా పలువురు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## నేడు పులివెందుల విద్యుత్ సరఫరాలో అంతరాయం

ప్రజాభూమి,పులివెందుల

పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి రథం ఊరేగింపు సందర్భంగా ఆదివారం పులివెందుల పట్టణం లో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని పులివెందుల విద్యుత్ ఏ ఈ ఈ జగదీశ్వర్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపా రు.ఊరేగింపు జరిగే రహదారిలో,పరిసర ప్రాంతాల లో అవసరమైన మేర ముందస్తు జాగ్రత్తలలో భాగంగా విద్యుత్ సరఫరాను ఆఫ్ చేయడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ఉదయం. 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా లో అంతరాయం కలగనుందని ఆయన తెలిపారు.దయచేసి వినియోగదారులు సహకరించవలసినదిగా ఆయన కోరారు.

## బీటెక్ రవి ని మర్యాదపూర్వకంగా కలిసిన ఉద్యోగులు



ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల పట్టణంలోని టీడీపీ కార్యాల యంలో ఆంధ్రప్రదేశ్ స్టేట్ డేటా ప్రాసెసింగ్ సర్వీస్ ఉద్యోగు లు పులివెందుల టిడిపి ఇన్చార్జ్ మారెడ్డి రవీంద్ర నాథ్ రెడ్డి (బీటెక్ రవి)ని శనివారం మర్యాదపూర్వ కంగా కలసి దుశాల్వతో సత్కరించి పూల మొక్కను అందజేసి అభినం దనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు తమవిధులకు సంబంధించిన పలు అంశాలను బీటెక్ రవి దృష్టికి తీసుకెళ్లారు. వారి అంశాలను ఆయన సావధానంగా విన్నారు.

## నేడు షిరిడి సాయిబాబా ఆలయంలో అభిషేకాలు-హోమాలు



ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల పట్టణం పార్లపల్లి రోడ్డు రిషి స్కూల్ సమీపంలో కొలువై ఉన్న మొట్టమొదటిశ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలో ఆదివారం మాఘ పౌర్ణ మి పురస్కరించుకొని షిరిడి సాయిబాబాకు పాలాభిషేకాలు, సామూహిక హోమాలు భక్తిశ్రద్ధ లతో వేద పండితులచే నిర్వహించడం జరుగుతుం దని ఆలయ చైర్మన్ శ్రీరామ సుబ్బయ్య పిలుపుని చ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మాఘ మాసంలో మాఘ పౌర్ణమి రోజున శిరిడి సాయినాధునికి 108 బిందెల పాలాభిషేకాలు, హోమాలు, సంప్రదాయంగా వేదమంత్రోచ్చారణ మధ్య అత్యంత ఘనంగా నిర్వహించడం జరుగుతోందన్నారు. పై పూజా కార్యక్రమాలకు పులివెందుల పట్టణ ప్రజలు అభిషేకాలు, హోమ పూజలలో పాల్గొని శిరిడి సాయి నాధుని ఆశీస్సులు పొందాలని ఆలయ చైర్మన్ శ్రీరామ సుబ్బయ్య పిలుపునిచ్చారు.

## లడ్డూ నెయ్యి కల్తీపై ప్రమాణానికి సిద్ధమా?

### వైసీపీ నేతలకు పనబాక లక్ష్మీ సూటి సవాల్



ప్రజాభూమి ప్రతినిధి- వెంకటగిరి టౌన్



తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదాల నెయ్యిలో కల్తీ జరగలేదని వైసీపీ నేతలు చెబుతున్నారంటే... వారు స్వయంగా వెంకటేశ్వర స్వామి పాదాల చెంత ప్రమాణం చేయడానికి సిద్ధమా? అంటూ తిరుపతి పార్లమెంట్ కేంద్ర మాజీ మంత్రి, టీడీపీ పార్లమెంటరీ అధ్యక్షురాలు పనబాక లక్ష్మీ ఘాటు సవాల్ విసిరారు. టీటీడీ మాజీ చైర్మన్లు వైవీ సుబ్బారెడ్డి, కరుణాకరరెడ్డి గానీ, ఇతర వైసీపీ నేతలెవరైనా గానీ కల్తీ జరగలేదని స్వామివారి సన్నిధిలో గానీ కాణిపాకంలో గానీ ప్రమాణం చేయగలరా? అని ఆమె ప్రశ్నించారు.శనివారం డక్కిలి మండలం మోపూరు రోడ్డు, మోపూరు వెల్లంపల్లి, మోపూరు గ్రామాల్లో శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ సూచనల మేరకు ఎన్టీఆర్ భరోసా పించన్లను లబ్ధిదారులకు పంపిణీ చేసిన అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు. లడ్డూ నెయ్యి కల్తీ వంటి తీవ్ర ఆరోపణలపై స్పష్టత ఇవ్వాల్సిన బదులు వైసీపీ నేతలు హోమాలు, పూజల పేరుతో ప్రజల దృష్టిని మళ్లించేందుకు యత్నిస్తున్నారని విమర్శించారు. "వారు చేసిన పాపాలను కడుక్కోవడానికే ఈ హోమాలు" అంటూ ఎద్దేవా చేశారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత టీటీడీ బోర్డు భక్తుల సేవలో తరిస్తోందని, గత పాలనలోలా భక్తులను మోసం చేసే పరిస్థితి లేదని పనబాక లక్ష్మీ స్పష్టం చేశారు. తమ నాయకుడు చంద్రబాబు నాయుడు ఎప్పుడూ 'భక్తుల సౌకర్యాలే ప్రథమం' అని సూచిస్తారని తెలిపారు.వైసీపీ హయాంలో దర్శన లేఖల అక్రమాలపై కూడా ఆమె తీవ్ర ఆరోపణలు చేశారు. "ఎవరు ఎన్నెన్ని దర్శన లేఖలు అమ్ముకున్నారో మా వద్ద పూర్తి జాబితా ఉంది. బోర్డు సభ్యులు, చైర్మన్లు వందలు కాదు... వేల సంఖ్యలో దర్శన లేఖలు విక్రయించారు" అని విమర్శించారు. ఇలాంటి వారు ఇప్పుడు నీతులు చెప్పడం చూస్తుంటే "దెయ్యాలు వేదాలు వల్లించినట్టే" ఉందని ఘాటుగా వ్యాఖ్యానించారు.లడ్డూ నెయ్యి కల్తీ వంటి విషయంలో నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకు తిరుమల శ్రీవారి సన్నిధిలో మద్యం బాటిళ్లు పెట్టి ఆ అంశాన్ని తెరపైకి తేవడం ఎంతవరకు సమంజసం? అని ప్రశ్నించారు. భక్తుల విశ్వాసాలతో చెలగాటమాడిన వారిని ప్రజలు క్షమించరని ఆమె హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో ఏఎంసి చైర్మన్, మండల అధ్యక్షులు, మాజీ జడ్పీటీసీ సభ్యులు ఒ మాధవయ్యపాలెం పి ఎ సి ఎస్ అధ్యక్షులు, వైస్ ఎంపీపీ, ఎంపీపీ మోపూరు పిఎసిఎస్ అధ్యక్షులు, క్లస్టర్ ఇంచార్జీ, యూనిట్ ఇంచార్జీలు,, రాష్ట్ర అంధుల క్రీడల అధ్యక్షులు, మండల నాయకులు మోపూరు వెల్లంపల్లి, మోపూరు పంచాయితీల నాయకులు, యువత కార్యకర్తలు పాల్గొన్నారు

## ఒకరోజు ముందే వృద్ధులకు వితంతువులకు ప్రభుత్వ భరోసా పెన్షన్ -ఎంపీడీవో వెంకటరత్నమ్మ



ప్రజాభూమి ప్రతినిధి బుచ్చినాయుడు కండ్రిగ

తిరుపతి జిల్లా బి.ఎన్. కండ్రిగ మండలం, పార్లపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని చల్ల మాంభాపురం గ్రామంలో ప్రభుత్వం అందిస్తున్న సామాజిక భద్రతా పింఛన్ల పంపిణీ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ సచివాలయ సిబ్బంది తో కలిసి ఎంపీడీవో వెంకటరత్నమ్మ సమన్వయంతో సజావుగా చేపట్టారు. గ్రామంలోని అర్హులైన వృద్ధులు, వితంతువులు, వికలాంగులు తదితర లబ్ధిదారులకు వృద్ధాప్య పింఛన్, వితంతు పింఛన్, వికలాంగుల పింఛన్‌లను నేరుగా అందజేశారు. లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛన్లు పంపిణీ చేయడంతో ఎటువంటి ఇబ్బందులు లేకుండా కార్యక్రమం పూర్తయింది. ప్రభుత్వం ప్రతి నెలా అందిస్తున్న పింఛన్లు పేదలు, నిరుపేదలు, వృద్ధులకు ఆర్థిక భరోసాగా నిలుస్తున్నాయని గ్రామస్తులు అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా వృద్ధులు, ఒంటరి మహిళలు ఈ పింఛన్ల పై ఆధారపడి జీవిస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీడీవో వెంకటరత్నమ్మ మాట్లాడుతూ..అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛన్లు అందేలా చర్యలు తీసుకుంటున్నామని ఎవరూ పింఛన్‌కు దూరం కాకుండా ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు గ్రామీణ ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తున్నాయని ఆమె పేర్కొన్నారు. పింఛన్ల పంపిణీ కార్యక్రమం ప్రశాంత వాతావరణంలో ఎలాంటి అవాంతరాలు లేకుండా ముగిసిందని అధికారులు వెల్లడించారు...

## తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి ని మర్యాద పూర్వకముగా కలిసిన గాండ్ల సంఘం ప్రతినిధులు

ప్రజాభూమి ప్రత్యేక ప్రతినిధి - తిరుపతి



తుడా చైర్మన్ తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్ తెదేపా తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డాలర్స్.దివాకర్ రెడ్డిని గాండ్ల సంఘం ప్రతినిధులు మర్యాద పూర్వకముగా కలిశారు. రానున్న గాండ్ల సంఘం ఆత్మీయ సమ్మేళనం రావాల్సిందిగా కోరుతూ ప్రతినిధులు ఆయనకు ఆహ్వాన పత్రికను అందజేశారు.ఈ సందర్భంగా బండారు శ్రీనివాసులు, వేణుగోపాల్, పార్థు బీజేపీ ఇతర ముఖ్య నాయకులు చైర్మన్ ని దుస్సలావతో ఘనంగా సత్కరించి ఆహ్వానం పలికారు. తుడా అభివృద్ధిలో చైర్మన్ చూపిస్తున్న చొరవను కొనియాడుతూ..తమ సంఘం కార్యక్రమానికి రావాలని వారు విన్నవించారు. సామాజిక సేవా కార్యక్రమాల్లో మరియు వెనుకబడిన వర్గాల అభ్యున్నతిలో డాలర్స్.దివాకర్ రెడ్డి ఎల్లప్పుడూ ముందుంటారని ఆయన రాక తమ సంఘ సభ్యులకు ఎంతో ఉత్సాహాన్నిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గాండ్ల సంఘం ప్రముఖులు మరియు ఇతర కార్యకర్తలు పాల్గొన్నారు...

## పేదల ముంగిటకే ఎన్టీఆర్ భరోసా

### ఇళ్లకు వెళ్లి పింఛన్లు అందజేసిన తుడా చైర్మన్ డాలర్స్.దివాకర్ రెడ్డి.





ప్రజాభూమి ప్రత్యేక ప్రతినిధి - తిరుపతి

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న 'ఎన్టీఆర్ భరోసా' సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమం ఒకరోజు ముందుగానే జరిగింది. నేడు తిరుపతి లక్ష్మీపురంలో జరిగిన కార్యక్రమంలో తుడా చైర్మన్ తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్ తెదేపా తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డీలర్స్.దివాకర్ రెడ్డి పాల్గొన్నారు. తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి నేరుగా లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి స్వయంగా పింఛన్ నగదును అందజేశారు. ఉదయాన్నే స్థానిక వార్డుల్లో పర్యటించిన ఆయన వృద్ధులు, వితంతువులు మరియు దివ్యాంగులతో ముఖాముఖి మాట్లాడి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. గతంలో ఉన్న పింఛన్ మొత్తాన్ని గణనీయంగా పెంచి గౌరవప్రదమైన జీవనాన్ని కల్పిస్తున్న ముఖ్యమంత్రి నిర్ణయం పట్ల లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు. ఎక్కడా ఎటువంటి జాప్యం లేకుండా.. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఒకటో తేదీనే పింఛన్ అందుతుండటం ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని దివాకర్ రెడ్డి అని అన్నారు. రాష్ట్రంలోని పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోంది. గతంలో పింఛన్ కోసం వృద్ధులు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఉండేది. ముఖ్యమంత్రి పింఛన్ మొత్తాన్ని పెంచడమే కాకుండా..సగర్వంగా వారి ఇంటి వద్దకే చేర్చేలా చర్యలు తీసుకున్నారు. సామాజిక భద్రత కల్పించడంలో ఎన్టీఆర్ భరోసా పథకం దేశానికే ఆదర్శంగా నిలుస్తోంది. సూర్యోదయానికంటే ముందే పింఛన్ లబ్ధిదారుల చేతిలో ఉండాలన్న ప్రభుత్వ లక్ష్యాన్ని అధికారులు, వార్డు సిబ్బంది విజయవంతంగా పూర్తి చేస్తున్నారని ఆయన అభినందించారు. ఈ సందర్భంగా లక్ష్మీపురంకి చేరుకున్న తుడా చైర్మన్ డాలర్స్.దివాకర్ రెడ్డికి స్థానిక నాయకులు ఘన స్వాగతం పలికి దుస్సలావతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో తెదేపా తిరుపతి పార్లమెంట్ ఉపాధ్యక్షుడు యశ్వంత్ రెడ్డి, యూనిట్ ఇన్చార్జి సురేష్, రెడ్డయ్య నాయుడు, గిరి, నంద గోపాల్, రమేష్ సతీశ్, కవిత, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు...

## ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేసిన మేకల తిరుమలరెడ్డి



ప్రజా భూమి ప్రతినిధి, రామచంద్రపురం

ప్రభుత్వ ఆదేశాల మేర కు రామచంద్రపురం మండలంలో ఒకరోజు ముందే అధికారులు ఎన్టీఆర్ భరోసా పింఛన్లను లబ్ధిదారులకు అందించారు. ఒకరోజు ముందే పింఛను అందడంతో లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు. తిరుపతి జిల్లా రామచంద్రాపురం మండలంలో ఫిబ్రవరి ఒకటో తేదీ ఆదివారం రావడంతో ప్రభుత్వ ఆదేశాల మేరకు శనివారమే గ్రామ సచివాలయ సిబ్బంది లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోస పింఛన్లను అందించారు ఈ పింఛన్లను తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు ఆయా గ్రామాలలో సచివాలయ సిబ్బందితో ఉదయమే ప్రతి ఇంటికి వెళ్లి పింఛన్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు తిరుమలరెడ్డి మాట్లాడుతూ ఇది మంచి ప్రభుత్వం అన్నదానికి ఈ యొక్క పింఛన్ల పంపిణీ ఒక కారణం అన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులు గ్రామాలలో ఒకరోజు ముందే పింఛన్లు పంపిణీ చేస్తామని గ్రామస్తులకు తెలపడంతో పట్టణాల్లో ఉండేవారు కూడా సాయంత్రమే గ్రామాలకు చేరుకోవడం జరిగిందన్నారు. అలాగే మండలంలోని అనేక గ్రామాలలో ఎమ్మెల్యే పులివర్తనాన్ని అభివృద్ధి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు

## రాష్ట్ర సచివాలయ కొలువులోకి కళత్తూరు పట్టభద్రుడు

**- పట్టుదలకు అడ్డురాని పేదరికం**

**- రాష్ట్ర సచివాలయం వెల్ఫేర్ శాఖలొ జూనియర్ అసిస్టెంట్గా గుణ శేఖర్**

ప్రజాభూమి ప్రతినిధి కేవీబీపురం



పేదరికం కమ్మేసిన ఇంటిలో సరస్వతి పుత్రుడు విజయం సాధించాడు. అతని దృఢ సంకల్పం ముందు పేదరికం మోక రించింది. కేవీబీపురం మండలం కళత్తూరు గ్రామానికి చెందిన వేంబాకం. గుణ శేఖర్ అనే యువకుడు అడపాదడపా పనులు చేస్తూ నే చదువుల్లొ రానించి గ్రూప్ 2కు ఎంపి కైయ్యాడు.రాష్ట్ర సచివాలయం లొని వెల్ఫేర్ శాఖలొ జూనియర్ అసిస్టెంట్గ కొలువు సాధించాడు. మరో వారంలో ఆయన కష్టానికి తగ్గ ఫలితం దక్కనుంధి. వచ్చిన అవకాశాలను పునికి పుచ్చు కుంటూ నేటి యువతకు ఆదర్శంగా నిలిచారు. గుణశేఖర్ కు మండల అధికారులు, పాలకులు అభినందనలు తెలిపారు.


## పేదలకు మెరుగైన వైద్యం అందాలి

**పేద ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని చేరువ చేయడమే ప్రభుత్వ లక్ష్యం.**

**తుడా చైర్మన్ డాలర్స్.దివాకర్ రెడ్డి**

**స్విమ్స్ డైరెక్టర్‌తో సమావేశమై ఆసుపత్రి పని తీరును సమీక్షించారు**

ప్రజాభూమి ప్రత్యేక ప్రతినిధి - తిరుపతి



ఆసుపత్రిలో అత్యవసర విభాగం మరియు ఓపీ సేవల పై ఆయన ప్రత్యేకంగా అడిగి తెలుసుకున్నారు. తిరుపతి ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని స్విమ్స్ అభివృద్ధిలో తుడా ఎల్లప్పుడూ భాగస్వామిగా ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. తుడా తరపున ఆసుపత్రి అభివృద్ధికి, పారిశుధ్య నిర్వహణకు పూర్తి సహకారం అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. రోగులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని డైరెక్టర్ ను కోరారు. ఈ సందర్భంగా స్విమ్స్ డైరెక్టర్, తుడా చైర్మన్ తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్ తెదేపా తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డాలర్స్.దివాకర్ రెడ్డిని దుస్సలావలతో ఇరువురు సత్కరించుకున్నారు. ఈ భేటీలో పలువురు అధికారులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు...



## అనారోగ్య బాధితులకు అండగా సీఎం సహాయ నిధి ఎల్‌ఓసి

ప్రజాభూమి ప్రతినిధి - కోట



నెల్లూరు జిల్లా గూడూరు నియోజకవర్గం శాసనసభ్యులు పాశిం సునీల్ కుమార్ ద్వారా మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి ఎల్‌ఓసి ని కోట పట్టణం ముస్లిం స్ట్రీట్ కి చెందిన షాహిదా కి 49,400/- రూపాయలు బాధిత కుటుంబానికి తెలుగుదేశం పార్టీ తిరుపతి జిల్లాలి మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్.జలీల్ అహ్మద్ చేతుల మీదుగా వారికి చెక్కును అందజేయడం జరిగింది జరిగింది. షేక్.జలీల్ అహ్మద్ మాట్లాడుతూ..రాష్ట్రంలో తన ప్రజలు ఆరోగ్యంగా ఉండాలి అనే మంచి ఉద్దేశంతో కూటమి ప్రభుత్వ ఏర్పడినప్పటి నుంచి ముఖ్యమంత్రి సహాయ నిధి పేరుతో ప్రియతమా నాయకులు విజినరీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అనారోగ్య బాధితులకు అండగా పేద వారికి వెన్నుదన్నుగా నేనున్నాన భయపడొద్దు అంటూ భరోసా ఇస్తున్నారు ఇలాంటి మంచి ఉన్న ముఖ్యమంత్రి మాకు ఉండడం అదృష్టం ఆంధ్ర ప్రదేశ్ ప్రజలు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి శాసనసభ్యులు పాశిం సునీల్ కుమార్ కి కృతజ్ఞతలు తెలుపుతున్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులైన వారు మాట్లాడుతూ..ఎమ్మెల్యే సహాయం కోసం అడిగిన వెంటనే ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా తమకు ఆర్థిక సాయం అందజేశారని వారు సహాయం ఎప్పటికీ మర్చిపోమని ఎమ్మెల్యే సునీల్ కుమార్ కి షేక్.జలీల్ అహ్మద్ కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు శంషుద్దీన్, మండల ప్రధాన కార్యదర్శి తిరుమలశెట్టి.కోటేశ్వరరావు పాల్గొన్నారు...

## ఎన్టిఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ అధ్యక్షులు జలీల్ అహ్మద్

ప్రజాభూమి ప్రతినిధి - కోట



నెల్లూరు జిల్లా గూడూరు నియోజకవర్గం శాసన సభ్యులు పాశిం.సునీల్ కుమార్ ఆదేశాలు మేరకు ఒకరోజు ముందుగానే పింఛన్ల పంపిణీకి కూటమి ప్రభుత్వము స్వీకారం చుట్టింది. ఫిబ్రవరి ఒకటో తారీఖున ఆదివారం కనుక ఫిబ్రవరి నెలకు సంబంధించిన పింఛన్లు లబ్ధిదారులకు ఇబ్బంది కలగకుండా.. జనవరి 31నే శనివారం పెన్షన్లు పంపిణీ చేయాలని నిర్ణయించింది. ఇందు కోసం 62.94 లక్షలు రూపాయలు మందికి గాను రూ. 2.731 కోట్లను రూపాయిలు విడుదల చేస్తూ పంపిణీకి సిద్ధంగా ఉండాలని అధికారులు ఆదేశించింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యదర్శి సిద్ధపరెడ్డి పొలమ్మ, కోట మండల ప్రధాన కార్యదర్శి తిరుమలశెట్టి కోటేశ్వరరావు, గూడూరు కిరణ్ మరియు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు...

## భక్తి శ్రద్ధలతో శని త్రయోదశి పూజలు

### శ్రీ శనీశ్వరాలయానికిపోటెత్తిన భక్తులు

ప్రజా భూమి ప్రతినిధి రామచంద్రపురం



శనివారం శని త్రయోదశి సందర్భంగా రామచంద్రపురం మండలంలోని శ్రీ శనేశ్వర స్వామి వారి దర్శనానికి భక్తుల పోటెత్తారు. శని దోషం కలిగిన భక్తులు స్వామి వారికి తైలాభిషేకం నిర్వహించారు. తిరుపతి జిల్లా రామచంద్రాపురం రాయల చెరువు పంచాయతీ ఛాయాపురంలో వెలిసిన శ్రీ శనేశ్వరస్వామి ఆలయంలో



శనివారం శని త్రయోదశి సందర్భంగా శనీశ్వర స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం 6 గంటల నుండి శని దోషం కలిగిన భక్తులు శనీశ్వర స్వామికి తైలాభిషేకం నిర్వహించి ఆలయ ప్రాంగణంలో హోమాలు గోపూజ చేపట్టారు. శనివారం శని త్రయోదశి సందర్భంగా అష్టమ శని, అర్ధాష్టమ శని ఏలినాటి శని, మహా దశలోని అరిష్ట బుక్తులు శని త్రయోదశి నాడు శ్రీ శనీశ్వర స్వామి తైలాభిషేకం తో పాటు, సర్వ దోషాలకు నివారణ అయిన గోపూజతోపాటు గోవులకు మేత దానం చేయడం వల్ల శని దోష తొలగుతాయని భక్తుల విశ్వాసం. ఆలయానికి విచ్చేసే ప్రతి భక్తులు గోవులకు పశుగ్రాసం దానం చేసి వాళ్ల సకల దోషాలను నివృత్తి చేసుకోవాలని తెలిపారు. ఆలయ ప్రాంగణంలోని అభయ హస్త ఆంజనేయ స్వామి వారికి తమలపాకుల మాల తులసి మాలలతో అలంకరణ దీప నైవేద్యాలు సమర్పించారు ఈ సందర్భంగా ఆలయానికి వచ్చిన భక్తులకు ఆలయ ధర్మాధికారి ఉంగరాల సుబ్రహ్మణ్యం శర్మ తీర్థ ప్రసాదాలతో పాటు అన్నదాన కార్యక్రమం చేపట్టారు.

## కార్వేటినగరం వైభవానికి 'తుడా దన్ను.

**చైర్మన్ డాలర్స్.దివాకర్ రెడ్డికి విన్నవించిన గ్రామ ప్రముఖులు**

ప్రజాభూమి ప్రత్యేక ప్రతినిధి - తిరుపతి



చారిత్రక వారసత్వానికి, ఆధ్యాత్మిక వైభవానికి నిలయమైన కార్వేటినగరంలో రాబోయే మహాశివరాత్రి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు గ్రామస్తులు నడుం బిగించారు. కార్వేటినగరం గ్రామ ప్రముఖులు, భక్తులు శనివారం తుడా చైర్మన్ తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్ తెదేపా తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డాలర్స్.దివాకర్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. శివరాత్రి పర్వదినం సందర్భంగా స్థానిక కోనేరులో నిర్వహించే తెప్పోత్సవానికి తిరుమల



తిరుపతి దేవస్థానం నుండి అవసరమైన సహకారం, సిబ్బంది మరియు సాంకేతిక సహాయం అందేలా చొరవ తీసుకోవాలని కోరారు. కార్వేటినగరం చరిత్రకు సజీవ సాక్ష్యంగా నిలిచిన రాజా వారి కోటను సందర్శించి దాని అభివృద్ధికి, పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు సహకరించాలని ఆహ్వానించారు. కార్వేటినగరం పౌరాణికంగా..చారిత్రక గుర్తింపు పొందిన ప్రాంతం, ఇక్కడ శివరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం మన సంప్రదాయం. డాలర్స్.దివాకర్ రెడ్డి సహకారంతో టీటీడీ మరియు తుడా నుండి మద్దతు లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. గ్రామస్తుల విన్నపం పై తుడా చైర్మన్ సానుకూలంగా స్పందించి కార్వేటి నగరం కోనేరు అభివృద్ధికి, ఉత్సవాల నిర్వహణకు తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. త్వరలోనే రాజా వారి కోటను సందర్శించి అక్కడి స్థితిగతులను స్వయంగా పరిశీలిస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్వేటినగరం గ్రామస్తులు, పెద్దలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు...

# తిరుమల శ్రీవారి లడ్డూ విషయంలో వైకాపా మహా పాతకం




ప్రజాభూమి ప్రతినిధి - కోట

తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం విషయంలో వైకాపా మహా పాతకానికి పాల్పడిందని జిల్లా తెలుగుదేశం పార్టీ నాయకుడు తూపిలి రాధాక్రిష్ణారెడ్డి అభిప్రాయపడ్డారు. ప్రతి నెల 1 వ తేదీన తెలుగుదేశం పార్టీ నేతల, ప్రభుత్వ సిబ్బంది భాగస్వామ్యంతో నిర్వహించే ప్రజల సేవలో కార్యక్రమంలో భాగంగా ఫిబ్రవరి 1వ తేదీ ఆదివారం కావడంతో ఒక రోజు ముందుగా శనివారం రోజు సామాజిక పింఛన్లను సచివాలయ సిబ్బంది కందికట్టు సురేంద్ర, రాయపు వసుధ తో కలసిపంపిణీ చేసిన సందర్భంగా మాట్లాడుతూ..గత వైకాపా ప్రభుత్వం పరమ పవిత్ర మైన కోట్లాది ప్రజలు భక్తితో దర్శించి, కొలిచి పూజించే కలియుగ వైకుంఠంగా భాసిల్లే శ్రీవేంకటేశ్వర స్వామి ప్రసాదం లడ్డూ తయారీకి రసాయనాలతో తయారు చేసిన నెయ్యి వినియోగించి వైకాపా ముఖ్య నేతలు కొందరు కోట్లాది భక్తుల మనసులను కలతకు గురిచేశారన్నారు. ఒక్క చుక్క పాలు కానీ వెన్న కానీ లేకుండా ప్రమాదకరమైన రసాయనాలతో నెయ్యి వాసన వచ్చేలా కృత్రిమ నెయ్యి తయారు చేయంచి ఆ నెయ్యిని తిరుమల తిరుపతి దేవస్థానం నిధులతో 60 లక్షల కేజీలు కొనుగోలు చేయించి ఆ కృత్రిమ నెయ్యితో 20 కోట్ల లడ్లను తయారు చేయించి భక్తులకు సరఫరా చేసి కోట్లాది హిందూ భక్తుల మనోభావాలను గాయపరచారన్నారు. ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి బాధ్యతలు చేపట్టినప్పటి నుండి రాష్ట్రంలోని హిందూ దేవాలయాలలో పెత్తనాన్ని హిందూ విశ్వాసాలపై గౌరవం లేని వైకాపాకు చెందిన నాస్తికులైన, క్రైస్తవులైన, హేతువాదులైన వారికి అప్పగించి ఆయా దేవాలయాలలో పూజ, ఉత్సవం, తదితర కైంకర్యాల విషయంలో ఇష్టారాజ్యంగా వ్యవహరించడంతో పాటుగా కోట్లాది రూపాయల విలువైన దేవాలయాల ఆస్తులను ఆక్రమించి, వందల కోట్ల రూపాయల అవినీతికి పాల్పడ్డారన్నారు. తిరుమల శ్రీవారి పరమ పవిత్ర లడ్డూ ప్రసాదానికి సరఫరా చేసే నెయ్యి విషయంలో దశాబ్దాల నుండి 2019 వరకూ అమలులో ఉన్న నిబంధనలను సడలించి, ఒక్క చుక్క పాలు, ఒక్క గ్రాము వెన్న కూడా వినియోగించనే పామాలిన్ ఆయిల్ కి కొన్ని రసాయనాలను కలిపి నెయ్యి వాసన వచ్చేలా తయారు చేయబడిన కృత్రిమ నెయ్యినే నాణ్యమైన నెయ్యి అని నమ్మబలికి ఆ నెయ్యితో పరమ పవిత్రమైన శ్రీ వారి లడ్డూను తయారు చేసి భక్తులకు సరఫరా చేసి కోట్లాది భక్తులకు వైకాపా అధినాయకుని నేతృత్వంలోని ప్రముఖ వైకాపా నేతలు క్షమించరాని ద్రోహం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 2019 నుండి 2024 మధ్య వైకాపా పాలనలో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి బాబాయి వై వి సుబ్బారెడ్డి మరియు వైకాపా అధినేతకు సన్నిహితుడైన భూమన కరుణాకర్ రెడ్డిలు తిరుమల దేవస్థానం ధర్మకర్తల మండలి ఛైర్మన్ లుగా ఉన్న సమయంలో తిరుమల శ్రీవారి ప్రసాదానికి వినియోగించిన నెయ్యిలో ఒక్క చుక్క పాలు కాని ఒక్క గ్రాము వెన్న కానీ లేదని ఆ నెయ్యి కేవలం రసాయనాలతో తయారు చేసిన కృత్రిమ నెయ్యి మాత్రమేనని సీబీఐ దర్యాప్తులో నిర్ధారణ జరిగినా కూడా ఆ నెయ్యిలో జంతువు కొవ్వు ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించి శ్రీవారి భక్తుల మనోభావాలను కించ పరచారంటూ వైకాపా నేతలు ఎదురుదాడి చేయడం నీతిమాలిన చర్యేనన్నారు..ఒక్క చుక్క పాలు, ఒక్క గ్రాము వెన్న కూడా వినియోగించుకనే రసాయనాలతో తయారు చేసిన కృత్రిమ నెయ్యితో పరమ పవిత్ర శ్రీ వారి లడ్డూ ప్రసాదాన్ని తయారు చేయించి, కోట్లాది భక్తులు ఆ కృత్రిమ నెయ్యితో చేసిన లడ్డూ ప్రసాదాన్ని సేవించడానికి కారణమై, కోట్లాది భక్తుల ఆవేదనకు కారణమైన ఏ ఒక్కరినీ ఆ దేవదేవుడు విడిచి పెట్టడనీ, ఈ మహా పాతకంలో భాగస్వామ్యం ఉన్న వారందరూ శ్రీవారి ఆగ్రహానికి గురై సర్వ నాశనం అవుతారని రాధాకృష్ణారెడ్డి స్పష్టం చేశారు...

# అంతర్జాతీయ ఎర్ర చందనము స్మగ్లర్ అరెస్ట్

## -తిరుపతి జిల్లా ఎస్పీ.ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్. మరియు ఆర్ఎస్ఏఎస్టీఎఫ్ హెడ్



ప్రజాభూమి ప్రతినిధి - తిరుపతి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శేషాచలం రిజర్వు అటవీ ప్రాంతంలో జరుగుతున్న ఎర్ర చందనం అక్రమ రవాణాను అరికట్టే లక్ష్యంతో ఎర్ర చందన అక్రమ రవాణా నిరోధక దళం ఆర్ఎస్ఏఎస్టీఎఫ్ హెడ్, ఎస్పీ.ఎల్ సుబ్బారాయుడు, ఐపీఎస్, మార్గదర్శకత్వంలో..ఆర్ఎస్ఏఎస్టీఎఫ్ ఎస్పి.పి. శ్రీనివాస్, ఐపీఎస్ ఆధ్వర్యంలో కఠిన చర్యలను చేపట్టడం జరిగింది. అడిషనల్ ఎస్పీ జి. కులశేఖర్ పర్యవేక్షణలో ఒక వైపు ఎర్ర చందనం ఆక్రమ రవాణాని అరికట్టడం కోసం నిరంతరం చర్యలు చేపడుతూ..మరో వైపు జాతీయ మరియు అంతర్జాతీయ స్మగ్లర్ల పైన ప్రత్యేక నిఘా ఏర్పాటుతో పాటు, పాత కేసులలో పరారీ లో వున్న స్మగ్లర్ల ను అరెస్ట్ చేయడం కోసం ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేయడం జరిగింది. అందులో భాగంగా..మొహమ్మద్ ముజామిల్ అను వ్యక్తి లైసెన్స్ పేరుతో ఎర్రచందనము దుంగలను చైనాకు ఎగుమతి చేస్తూ..లైసెన్స్ ముసుగులో శేషాచల అడవులలో అక్రమంగా తరలించిన ఎర్ర చందనము దుంగలను అక్రమ రవాణా చేస్తూ..ఉమ్మడి చిత్తూరు జిల్లాలో పలు కేసులలో ముద్దాయిగా ఉండి, పరారీలో ఉండగా..ముందస్తు ప్రణాళికతో పరారిలో వున్న అశీతర్జాతీయ ఎర్ర చందనము స్మగ్లర్ అయిన మొహమ్మద్ ముజామిల్‌ను ఆర్ఎస్ఏఎస్టీఎఫ్ పిఎస్ సిఆర్. 60/2025 కేసులో అనగా 31.01.2026 వ తేదీ తిరుపతి జిల్లా, తిరుపతి రూరల్ మండలం, చిత్తూరు, నాయుడు పేట రోడ్డు నందు తనపల్లి క్రాస్ వద్ద అరెస్ట్ చేయడమైనది. మొహమ్మద్ ముజామిల్ అతనికి పరిచయమున్న ఎర్రచందనము స్మగ్లర్స్ అయిన కర్నాటక రాష్ట్రము కు చెందిన సయ్యద్ అబ్దుల్ లతీఫ్, వాజీబ్ మరి కొందరి నుండి ఆంధ్రా లోని శేషాచల అటవీ ప్రాంతము నుండి అక్రమముగా తరలించిన ఎర్రచందనము దుంగలు తక్కువ ధరలకు కొని వాటిని బెంగళూరుకు చెందిన రవి ద్వారా సదరు ఎర్రచందనము దుంగలు రైతుల నుండి కొన్నట్లుగా వివిధ ప్రభుత్వ అనుమతులు తీసుకొని వాటిని చైనాకు అక్రమ రవాణా చేసి అధిక లాభాలు ఆర్జించేవారు. ఈ అక్రమ రవాణా లో మొహమ్మద్ ముజామిల్ కి సహకరిస్తున్న చైనాకు చెందిన జొజొఅను వ్యక్తి మరియు ఎక్స్ఏమెన్ టిఐఏఎన్గ్ఎన్జిఎఫ్ఏఎన్జి ట్రేడ్ కో - ఎల్టీడి అను కంపెనీ తరపున ఇండియాలో ఎర్ర చందనము రవాణా చేసే ప్రతినిధి మైఖేల్ యొక్క పాత్ర పైన పూర్తి స్థాయిలో దర్యాప్తు చేపట్టి తదుపరి చర్యను చేయడం జరుగుతుంది. మున్ముందు కూడా తప్పించుకొని తిరుగుతున్న ఎర్ర చందనం స్మగర్లను అరెస్ట్ చేయడం కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుంది. లైసెన్సు ముసుగు లో విదేశాలకు ఎర్ర చందనం అక్రమ రవాణా చేస్తూ..తప్పించుకొని తిరుగుతున్న మొహమ్మద్ ముజామీల్ అను అంతర్జాతీయ స్మగ్లర్ ను అరెస్ట్ చేయడంలో కీలక పాత్ర పోషించిన అడిషనల్ యస్పీ కులశేఖర్ మరియు వారి బృందాన్ని అభినందించడం జరుగుతుంది. కోర్టు ట్రయల్ మానిటరింగ్ వ్యవస్థ ని పటిష్టం చేస్తూ..ఎప్పటికీ అప్పుడు సాక్షులను కోర్టు ముందు హాజరు పరచి, ఎర్ర చందనం అక్రమ రవాణాలో నేరస్థులుగా వున్న వారికి శిక్ష పడేలా చర్యలు చేపట్టడం జరుగుతున్నది. గత ఏడాది జనవరి నుండి ట్రైల్ జరిగిన 31 కేసులలో 27 కేసులలో శిక్ష పడి తద్వారా 87 % కేసులలో ముద్దాయిల పై నేరం రుజువై కోర్టు వారు శిక్ష వేయడం జరిగింది. **అరెస్ట్ కాబడిన ముద్దాయి వివరాలు..:** మొహమ్మద్ ముజామిల్, వయసు 38 సం. తండ్రి. జమీల్ అహమ్మద్, మైసూరు టౌన్ తాలుకా జిల్లా, కర్ణాటక రాష్ట్రం...

# కార్మిక రాజ్య ప్రభుత్వ భీమ వైద్యశాలలో డాక్టర్ కిషోర్ బాబు పేషెంట్లను పెడుతున్న కష్టాలు




ప్రజాభూమి ప్రతినిధి - సూళ్లూరుపేట

తిరుపతి జిల్లా సూళ్లూరుపేట నియోజకవర్గం సూళ్లూరుపేట మండల పరిధిలో మన్నారు పోలూరు రహదారిలో ఉన్న ఈఎస్ఐ కార్మిక రాజ్య ప్రభుత్వ భీమా వైద్యశాలలో వైద్యులకు సేవ చేసే డాక్టర్ కిషోర్ బాబు ప్రభుత్వ వైద్యశాలకు నామక వాసిగా వస్తున్నట్లు ప్రజల్లో గుసగుసలు కార్మికులైనటువంటి పేషెంట్లు కూడు ఎక్కడికి వెళ్లాలో ఏమి చేయాలో తెలియని అయోమయంలో ఈఎస్ఐ హాస్పిటల్ చుట్టూ పడిగాపులు కాస్తూ డాక్టర్ కిషోర్ కుమార్బాబు కోసం కండ్లు కాయలు కాస్తున్నాయని కార్మికుల మదన పడుతూ కండ్లు కాయలు కాస్తు ఎదురుచూపులు చూస్తూ వాళ్లకున్న రోగాలతో ఆవేదనతో డాక్టర్ ఉన్నాడా లేడా అనే ఆలోచనతో కృంగి కృషించి పోతూ డాక్టర్ కిషోర్ బాబు కోసం ఎదురుచూపులు చూస్తూ ఉండవలసిన పరిస్థితి అక్కడికి వస్తున్నటువంటి రోగుల ఆవేదన డాక్టర్ కిషోర్ బాబు మాత్రం నిమ్మకి నీరు ఎత్తినట్లు మధ్యాహ్నం 12:30కి వచ్చి కుర్చీలో కాలయాపన చేస్తూ ఉన్నారని ప్రజలు గుసగుసలు డాక్టర్ కిషోర్ బాబుకి చూడాలని మనసు వస్తే చూసేది లేదు అనుకుంటే వాయిదాలు జరుపుతున్నారు అని అక్కడకు వచ్చిన పేషెంట్లు ఆవేదన అసలు కార్మిక రాజ్య ప్రభుత్వ భీమా వైద్యశాలకు డాక్టర్ ఉన్నాడా లేడా అని అక్కడికి వస్తున్నటువంటి పేషెంట్లు మా బాధను ఎవరితో చెప్పుకుని తీర్చుకోవాలో తెలియక వినిపించుకుంటారు మా బాధలు ఎవరికి చెప్పుకుని విన్నవించుకోవాలో తెలియని అయోమయం స్థితిలో ఉన్నామని కార్మికుల ఆవేదన రోగులు ఆయనకు మాత్రం ఇష్టముంటే చూసేది లేదంటే తిరుపతి ఆస్పత్రికి రాస్తును అక్కడికి వెళ్లి చీపించుకుని ఆ స్టేట్మెంట్స్ తెస్తే లీవులు ఇస్తాను అంటున్న సమాధానం డాక్టర్ కిషోర్ బాబు ఎటు వెళ్లలేని పరిస్థితిలో రోగులకు నిస్సహాయ స్థితి నింపుతున్న డాక్టర్ కిషోర్ బాబు అక్కడ పనిచేస్తున్న సిబ్బంది అక్కడికి వచ్చిన రోగులు డాక్టర్ ఎప్పుడు వస్తాడమ్మా ఎప్పుడు వస్తాడయ్యా అని అడుగుతుంటే నిమ్మకు నీరు ఎత్తినట్లు సమాధానాలు చెప్తున్నారని అక్కడికి వచ్చిన ప్రజల్లో గుసగుసలు బాధ్యత రహితంగా చూసేది లేదు అంటూ ప్రజల్లో ఆవేదన ఈ సూళ్లూరుపేట కార్మిక రాజ్య ప్రభుత్వ వైద్య భీమా వైద్యశాల పై తగు సంబంధిత అధికారులు చొరవ చేసుకుని ఈ ప్రజల పడే ఆవేదనకు అర్థం కల్పించాలని అక్కడ కండ్లు కాయలు కాస్తు చూస్తున్నటువంటి కార్మికుల ఆవేదన వర్కర్లకు పేషెంట్లకు ప్రాణాలు పోసేటటువంటి డాక్టర్ కిషోర్ బాబు తీసుకునేది ప్రభుత్వ జీతాలు చేస్తున్నది స్వంత హాస్పిటల్ లో అని ఈఎస్ఐ హాస్పిటల్ కి వస్తున్న రోగులు ఆవేదన ఈఎస్ఐ హాస్పిటల్ లో పనిచేస్తున్న కిషోర్ బాబు పై తగు సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కార్మికుల ఆవేదన...

# మహాశివరాత్రి కరపత్రాల ఆవిష్కరణ

## ప్రకృతి- ప్రజా -ప్రాణకోటికి శాంతి శివతత్వం

## శ్రీ ప్రతాప్ స్వామీజీ



ప్రజా భూమి ప్రతినిధి, తిరుపతి రూరల్

కాలమంతా కరుణతో నిండిన పరమేశ్వరుని మహిమను స్మరిస్తూ వచ్చే పవిత్రమైన మహాశివరాత్రి శుభావసరాన్ని పురస్కరించుకొని, లోకమంతటికీ మంగళం కలగాలని, ప్రకృతి--ప్రజ--ప్రాణికోటికి శాంతి, ఆరోగ్యం, ఐశ్వర్యం ప్రసాదించాలని ఆకాంక్షిస్తూ, పూజ్యశ్రీ ప్రతాప్ స్వామీజీ, ఏకవీర సేవా ఫౌండేషన్ వ్యవస్థాపకులు, వారి దివ్య సంకల్పం మరియు ఆశీస్సులతో ఈ మహత్తర ధార్మిక కార్యక్రమం నిర్వహించబడుతోంది. శివతత్త్వం అంటే త్యాగం, తపన, కరుణ, సమతా భావం. ఆ శివతత్త్వాన్ని జీవితాల్లో ఆచరణలోకి తీసుకురావాలనే మహాసంకల్పంతో, ప్రజల సంక్షేమం, ప్రకృతి పరిరక్షణ, సమస్త జీవరాశి శ్రేయస్సు కోసం ఈ పవిత్ర సేవా యజ్ఞం ఆవిర్భవిస్తోంది. ఈ శుభకార్యక్రమంలో మోహన్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, గంగాధర్, సాయి, మురగ రెడ్డి, ప్రకాశ్ నాయుడు తదితరులు పాల్గొని తమ సేవాభావాన్ని అర్పించనున్నారు.

మహాశివరాత్రి మహోత్సవ ప్రత్యేక కార్యక్రమాలు : 1. విఘ్ననాశకుడైన శ్రీ గణేశునికి గణపతి పూజ 2. గోమాతకు అర్చనగా గోపూజ 3. వేదమంత్రోచ్చారణలతో రుద్రహోమం 4. శివపార్వతుల దివ్య ఏకత్వానికి ప్రతీకగా కల్యాణం 5.135 రకాల పవిత్ర ద్రవ్యాలతో, 108 కిలోల విభూతితో మహాభిషేకం 6. సిద్ధులు ప్రసన్నించేలా సిద్ధ పూజ

# శివయ్యను దర్శించుకున్న అనిల్ రావిపూడి సినీ డైరెక్టర్



ప్రజాభూమి ప్రతినిధి - శ్రీకాళహస్తి టౌన్

అనిల్ రావిపూడి, సినీ డైరెక్టర్ వారు కుటుంబ సమేతంగా శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దర్శనానికి విచ్చేసినారు. ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్ అధికారులు వారిని సాదరంగా ఆహ్వానించి వారికి రాహు కేతు పూజలు, అంతరాలయ దర్శనము, వేద ఆశీర్వచనం ఏర్పాటు చేయడమైనది. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్, సభ్యులు పగడాల మురళి, కొమ్మనబోయిన రజిని ఆలయ అర్చకులు తదితరులు పాల్గొన్నారు...

# ఆనందంగా ఆడుతూ..నైపుణ్యం తో ఎదుగుతూ..



ప్రజాభూమి ప్రతినిధి - తొట్టంబేడు

ప్రతి శనివారం నో బ్యాగ్ డే సందర్భంగా దిగువ సాంబయ్య పాళెం ఫౌండేషన్ స్కూల్ లో విద్యార్థులు, ఉపాధ్యాయులు కయ్యూరు బాల సుబ్రమణ్యం సహకారంతో వివిధ కృత్యాలను చేసారు. అంకెలతో ఇల్లు, తెలుగు అక్షరాలతో చెట్టు, ఆంగ్ల అక్షరరాతో నెమలి, మొదలగు చిత్రాలను తయారు చేసారు. పద్యాలతో పాటలు, కుర్చీలతో ఆటలు ఆడి రోజంతా ఉల్లాసంగా గడిపారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు కయ్యూరు బాల సుబ్రమణ్యం మాట్లాడుతూ..ప్రతి శనివారం విద్యార్థులకు నో బ్యాగ్ డే ఉండటం వలన వారం అంతా అభ్యసన ఒత్తిడి లేకుండా ఆ రోజంతా వారి అభిరుచులకు అనుగుణంగా నైపుణ్యాలను వెలికి తీయవచ్చునని విద్యార్థులకు మానసిక, శారీరక ఆనందానికి ఈ ప్రోగ్రాం బాగా ఉపయుక్తంగా ఉంటుందీని అన్నారు..

# ముక్కంటి దర్శనార్థం విచ్చేసిన వైఎస్ షర్మిల రెడ్డి రాజకీయ సలహాదారు పాల్వాయి రాఘవేంద్ర రెడ్డి

ప్రజాభూమి ప్రతినిధి - శ్రీకాళహస్తి టౌన్

తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి దర్శనార్థం విచ్చేసి దర్శనానంతరం శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దర్శనానికి విచ్చేసినటువంటి పాల్వాయి.రాఘవేంద్ర రెడ్డినీ కలిసిన శ్రీకాళహస్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలపా.దామోదరం రెడ్డి మరియు కాంగ్రెస్ నేతలు, ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు సురేంద్ర రెడ్డి, శ్రీకాళహస్తి పట్టణ యువజన అధ్యక్షులు ఆంటోనీ, శ్రీకాళహస్తి మండల యువజన అధ్యక్షులు ఆంటోనీ, నాగరాజు, మహేష్, చిరంజీవి, మాస్, చరణ్ పాల్గొన్నారు...



# ఒకరోజు ముందే పెన్షన్ల పంపిణీ

- చంద్రబాబుకి కృతజ్ఞతలు తెలిపిన అవ్వ, తాతలు
- బుల్లెట్ రమణ రాష్ట్ర కార్యదర్శి, ఏడో క్లస్ట్ ఇన్చార్జి, తిరుపతి.





ప్రజాభూమి ప్రత్యేక ప్రతినిధి - తిరుపతి

తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో 24 వ వార్డు సచివాలయుల పరిధిలో గల అర్హులైనవారికీ పింఛన్ల పంపిణీ కార్యక్రమం. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశానుసారం బుల్లెట్ రమణ రాష్ట్ర కార్యదర్శి ఆధ్వర్యంలో పింఛన్ల ఇంటింటికి తిరిగి పెన్షన్ పంపిణీ చేశారు. సచివాలయ సిబ్బంది కలిసి పింఛన్ల పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా అవ్వ తాతలు వారి సంతోషాన్ని వ్యక్తపరుస్తూ పేదవాళ్లకి ఇబ్బంది కలగకుండా పండగలు వచ్చిన ఆదివారాలు వచ్చిన ఒకరోజు ముందే పింఛన్లు పంపిణీ చేసి పేద వారికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా వారికి సంతోషపెట్టే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు. కలకాలం ఆయు ఆరోగ్యాలతో సంతోషంగా ఉంటూ మరల ముఖ్యమంత్రి కావాలని ప్రజలు కోరుకుంటున్నారని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విశ్వనాథం, రాజారాం, తదితర టిడిపి నాయకులు పాల్గొన్నారు...

# టిడిపి నేత షేక్.జలీల్ అహ్మద్ ఆధ్వర్యంలో నిరుపేదలకు దుప్పట్ల పంపిణీ



ప్రజాభూమి ప్రతినిధి - కోట

నెల్లూరు జిల్లా కోట మండలం కోటలొని శ్రీ కోటమ్మ తల్లి గిరిజన కాలనీలో శనివారం నల్లపరెడ్డి గోపాల్ రెడ్డి వర్ధంతి సందర్భంగా.. టిడిపి నేత షేక్.జలీల్ అహ్మద్ దాతృవంలో కాలనీలో నిరుపేద గిరిజనులకు 200 మందికి దుప్పట్ల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ నేపథ్యంలో నల్లపురెడ్డి గోపాల్ రెడ్డి చిత్ర పటానికి టిడిపి మండల పార్టీ నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పేదలకు దుప్పట్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా షేక్.జలీల్ అహ్మద్ మాట్లాడుతూ.. నల్లపురెడ్డి గోపాల్ రెడ్డి నిరుపేదల కోసం ఎంతగానో పరితపించారని అలాంటి మహానేత వర్ధంతి కార్యక్రమాన్ని నిరుపేదల మధ్యలో జరుపుకోవడం ఆయనకి మనం ఇచ్చే గౌరవం అని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు...

# కోట మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు తిరుమూరు.మురళి ఆధ్వర్యంలో పెన్షన్లు పంపిణీ



ప్రజాభూమి ప్రతినిధి - కోట

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు గూడూరు శాసనసభ్యులు డాక్టర్ పాశం.సునీల్ కుమార్ సూచనతో..ప్రతి నెల చేపడుతున్న “పేదల సేవలో” కార్యక్రమంలో భాగంగా ఫిబ్రవరి 1వ తేదీ ఆదివారం కావడంతో ఒక రోజు ముందుగా..జనవరి 31వ తేదీనాడే పంచాయతీ సెక్రెటరీ, సచివాలయ సిబ్బందితో కలిసి కొత్తపట్నం, వావిళ్ళ దొరువు, శ్రీనివాస సత్రం, యమదిన్నె పాలెం, గున్నంపడియ ప్రాంతాలలో సామాజిక పింఛన్లను పంపిణీ చేసిన కోట మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు, 33 వ యూనిట్ ఇన్చార్జి తిరుమూరు మురళి, కొత్తపట్నం పంచాయతీ అధ్యక్షులు తిరుమూరు.చంద్రశేఖర్. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ సాయి రమ్మమ్మ, డిజిటల్ అసిస్టెంట్ శ్రీను, మరియు గ్రామస్తులు పాల్గొన్నారు...

# పర్యావరణ పరిరక్షణ కూటమి ప్రభుత్వ ధ్యేయం ఎంపీపీ భాస్కర్ రెడ్డి



ప్రజాభూమిప్రతినిధి - నగరి

నింద్ర పర్యావరణ పరిరక్షణ కూటమి ప్రభుత్వ ధ్యేయమని నింద్ర ఎంపీపీ భాస్కర్ రెడ్డి అన్నారు శనివారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో మండల వెలుగు కార్యాలయం వద్ద ఈ సైకిల్ పంపిణీ కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలనలో రాష్ట్రం అభివృద్ధి పరుగులు తీస్తున్నదని పర్యావరణాన్ని పరిరక్షించాలని లక్ష్యంతో ఈ సైకిల్ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆయన తెలిపారు మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని మహిళల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన ఘనత కూటమి ప్రభుత్వానికే చెందుతుందన్నారు అనంతరం మహిళలకు ఈ సైకిల్ ను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శివప్రసాద్ వర్మ .ఏవో కృష్ణయ్య. ఏపీఎం లక్ష్మయ్య నాయకులు .రవి నాయుడు. విజయ్ కుమార్ .వెంకటేశ్వర్ రెడ్డి. రమేష్ .రవిరాజుప్రకాష్. గోపి నాయుడు. శరవణ. భాస్కర్. ప్రసన్న కుమార్. సీసీ భాస్కర్ .అకౌంటెంట్ లతా. సంఘమిత్రలు రాజేశ్వరి. రాధ. తదితరులు ఉన్నారు..

# కూటమి ప్రభుత్వం విద్యార్థులకు నాణ్యమైన షూ అందించే దిశగా ముందడుగులు




ప్రజాభూమి ప్రతినిధి - బుచ్చినాయుడు కండ్రిగ

తిరుపతి జిల్లా బి.ఎన్ కండ్రిగ మండలంలోని నెలవాయి జిల్లా పరిషత్ హైస్కూల్ లో మండల విద్యాశాఖాధికారి ఏ.ముని సుబ్రమణ్యం, క్లస్టర్ రిసోర్స్ సెంటర్ ప్రధానోపాధ్యాయులు హరి ప్రియ మరియు క్లస్టర్ రిసోర్స్ మెంటర్ బృందం విద్యార్థుల షూ సైజులను పరిశీలించి ధృవీకరించారు. ఈ సందర్భంగా విద్యా ర్థులకు సరైన పరిమాణంలో పాదరక్షలు అందేలా జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు తెలిపారు. వెంకు గోపాలాపురం మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలో కూడా విద్యార్థుల షూ సైజుల పరిశీలన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థుల అవసరాలను గుర్తించి ప్రభుత్వ సంక్షేమ పథకాలు సమర్థవంతంగా అమలయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు సౌకర్యవంతమైన పాదరక్షలు అందించి వారి ఆరోగ్యం, హాజరు మెరుగుపడేలా ప్రభుత్వం కృషి చేస్తోందని వారు తెలిపారు...

# చేసింది పాపపు పనులు, చెప్పేది పరిశుద్ధ మాటలు

## శ్రీవెంకటేశ్వర స్వామి కోర్టులో వైసిపి నేతలకు శిక్ష తప్పదు - తిరుపతి నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గౌడపేరు.చిట్టిబాబు

ప్రజాభూమి ప్రతినిధి - తిరుపతి



తిరుమల కొండ పై కొలువై ఉన్న శ్రీవెంకటేశ్వర స్వామి వారిని హిందువులు ప్రత్యక్ష దైవంగా భావిస్తారని తిరుపతి నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గౌడపేరు.చిట్టిబాబు అన్నారు. స్వామి నమ్మిన వారిని రక్షిస్తాడని భక్తితో పూజిస్తారని కొండపైన చిన్న తప్పు చేయడానికి కూడా భక్తులు ఎవరు సాహసించారన్నారు. ఐదేళ్లపాటు రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైసిపి ప్రభుత్వం శ్రీవెంకటేశ్వర స్వామి వద్ద క్షమించరాని పాపాలను చేసిందని విమర్శించారు. పిలిస్తే పలికే దైవమైన స్వామివారికి అత్యంత ప్రీతిపాత్రమైన లడ్డూలను అసలు నెయ్యే కానీ రసాయనాలతో తయారు చేసిన నెయ్యితో లడ్డూలను స్వామివారికి నివేదించడం, భక్తులకు పంచడం తిరుమల చరిత్రలోని క్షమించరాని అత్యంత ఘోరమైన పాపమన్నారు. ఇందుకోసం కోట్లను కూడబెట్టుకోవడానికి దుర్మార్గపు చర్యలకు అప్పటి టీటీడీ చైర్మన్లు కొందరు సిబ్బంది బరితెగించారని మండిపడ్డారు. ఇప్పుడు తాము ఉత్తములని, పరిశుద్ధులని, పవిత్రులమని, అమాయకులమని పెద్ద పెద్ద మాటలు మాట్లాడుతూ శ్రీవారి భక్తులను, ప్రజలను నమ్మించడానికి నాటకాలు ఆడుతున్నారని చెప్పారు. సుప్రీంకోర్టు ఆదేశాలతో నియమించబడ్డ సిట్ తన చార్జి షీట్లో 60 లక్షల కిలోల కల్తీ నెయ్యిని లడ్డూల తయారీకి వినియోగించారని స్పష్టంగా పేర్కొందని కల్తీ నెయ్యిలతోనే దాదాపు 20 కోట్ల లడ్డూలను తయారు చేశారని అయితే ఈ నెయ్యిలో ఆవు కొవ్వు లేదని తాము ఎలాంటి పాపం చేయలేదని వైసిపి నేతలు చెప్పడం వారి బరితెగింపునకు అబద్దాల మాటలకు పరాకాష్ట అన్నారు. అసలు నెయ్యి స్థానంలో రసాయనాలతో తయారు చేసిన నెయ్యిని వినియోగించడమే అత్యంత దుర్మార్గపు చర్యగా అభివర్ణించారు. కల్తీ నెయ్యి ఉపయోగించారని ఇందుకు ప్రమాదకర రసాయనాలు వాడారని దర్యాప్తులో తేలితే చంద్రబాబు నాయుడు చెప్పినట్లు ఆ నెయ్యిలో కొవ్వు పదార్థాలు లేవని వైసిపి బహిరంగంగా చెబుతుండడం చూస్తుంటే తాటి చెట్టు ఎందుకు ఎక్కావురా అంటే ఆవు గడ్డి కోసం అన్నట్లుగా ఉందన్నారు. చేసిన పాపాన్ని తాము చేయలేదని చెప్పుకోవడానికి బరితెగించిన మాటలు మాట్లాడుతున్నారని తెలిపారు. నెయ్యి కొనుగోలు టెండర్ల ప్రక్రియలో నిబంధనల ఉల్లంఘన జరిగిందని నెయ్యి సరఫరా చేసే సామర్థ్యం లేని సంస్థలకు టెండర్లు అప్పగించారని దాదాపు 60 లక్షల కిలోల కల్తీ నెయ్యికి 250 కోట్ల రూపాయలు శ్రీవారి ధనాన్ని దోచి పెట్టి దొంగల ముఠా పంచుకున్నారని ఆయన ఆరోపించారు. టిటిడి మాజీ చైర్మన్ వై వి సుబ్బారెడ్డి వ్యక్తిగత సహాయకుడు చిన్నప్ప రెడ్ హ్యాండెడ్ గా దొరికిపోతే అతను ఎవరో తనకు తెలియదని వై వి సుబ్బారెడ్డి చెప్పడం దొంగతనం చేస్తూ పట్టుబడ్డా తాను చేయలేదని చెప్పినట్లే ఉందన్నారు. అతని ఖాతాలో నుంచి కోట్లాది రూపాయలు ఎవరి ఖాతాలోకి వెళ్లాయో తేల్చాల్సి ఉందన్నారు. మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి పైకి ఉత్తమ మహా భక్తుడిలా మాట్లాడుతూ రసాయనాలతో తయారుచేసిన నెయ్యిని శ్రీవారి ప్రసాదాలకు వాడామనే విషయం ఎందుకు చెప్పడం లేదని ప్రశ్నించారు. తాను చైర్మన్ గా ఉన్నప్పుడు నిల్వ చేసిన లడ్డూలు బూజు పడుతున్నాయని భక్తులు, మీడియా స్పష్టం చేస్తే వారి పై ఎదురుదాడి దిగింది నిజం కాదా అన్నారు. తిరుమలకు కల్తీ నెయ్యి సరఫరా అవుతున్నా అప్పటి, ప్రస్తుత టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింగల్ తో పాటుగా ఆనాటి అదనపు ఈవో ధర్మారెడ్డి, అప్పటి ఎఫ్ ఏ అండ్ సిఓ బాలాజీల పై క్రమశిక్షణ చర్యలకు సిట్ ఆదేశించడం ఆహ్వానించదగ్గ పరిణామమని కల్తి నెయ్యి వ్యవహారం తమకు తెలిసినా తిరుమల పవిత్రతకు భంగం కలుగుతుందని గుర్తించినా అడ్డుకోలేకపోవడం క్షమించరాని నేరమన్నారు. ఈ విషయంలో సిట్ నివేదిక అందించే వరకు వీరు ఇప్పటివరకు నోరు మెదపకపోవడం గమనిస్తే అవినీతిలో వీరు కూడా భాగస్వాములు అయ్యారా అనే అనుమానాలు కలుగుతున్నాయని తెలిపారు. తక్షణం వీరి పై కూడా కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. బదిలీలతో చేతులు దులుపుకోవడం సమంజసం కాదని పేర్కొన్నారు. తిరుమల పవిత్రతను కాపాడటానికి బదులు కేవలం తమ స్వార్థ ఆర్థిక ప్రయోజనాల కోసం తిరుమలకు టన్నుల కల్తీ నెయ్యి వస్తున్నా ఎందుకు అరికట్ట లేకపోయారని, ఆ సమయంలో శ్రీవారి లడ్డూలను, ప్రసాదాలను ఒక్కరోజైనా ఈ ఇద్దరు మాజీ చైర్మన్లు తిన్న దాఖలాలు ఉన్నాయా అన్నారు. టీటీడీ చైర్మన్ గా తాము ఉన్న సమయంలో తమ బ్యాంకు ఖాతాల వివరాలను బయటపెట్టే దమ్ము వీరికి ఉందా అని సవాల్ విసిరారు. సుప్రీంకోర్టు ఆదేశాలతో ఏర్పాటు అయినా సిట్ కూడా తన దర్యాప్తులో కొల్లగొట్టిన 250 కోట్ల రూపాయలు ఎవరి ఖాతాలకు చేరాయి అనే విషయం బయట పెట్టాల్సి ఉందన్నారు. అప్పటి టీటీడీ పాలకమండలి బరితెగించి నెయ్యి టెండర్ల నిబంధనలు సడలించడానికి కారకులు ఎవరు, ఎవరి ప్రయోజనాల కోసం నిబంధనలు సడలించి రసాయనాలు కలిపిన నెయ్యి ని తిరుమలకు తెచ్చారో తేలాల్సి ఉందన్నారు. టీటీడీ చైర్మన్ ఇద్దరి ఆదేశాలు లేకుండానే ఈ కుంభకోణం జరిగే అవకాశం లేదనేది స్పష్టంగా అర్థమవుతోందన్నారు. ఇందులో వీరి ప్రమేయంపై ఆధారాలను నిగ్గు తేల్చడానికి ప్రత్యేక సిఐడి విచారణ జరపాలని డిమాండ్ చేశారు. క్రూరమైన మనస్తత్వంతో కుంభకోణానికి కారకులైన అసలు దోషులు తప్పించుకోకుండా శిక్షపడేలా చూడాలి లేకుంటే వీరి చేసిన పాపాలు సమాజం ముందు ఉత్తమ పనులుగా వీరు నిర్దోషులుగా తిరిగే అవకాశం ఇచ్చినట్లు అవుతుందని తక్షణం కల్తీ నెయ్యి కుంభకోణంలో పక్కదారి పట్టిన ఒక్క రూపాయి అయినా ఎవరి ఖాతాలోకి చేరాయో వారి పేర్లతో సహా బయట పెట్టడానికి దర్యాప్తు చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా దోషులకు కఠిన శిక్షలు విధించడంతో పాటు వారు కొల్లగొట్టిన సొమ్మంతా రికవరీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు...

# అవ్వ, తాతల ముఖాల్లో ఆనందం చూడటమే కూటమి ప్రభుత్వం లక్ష్యం

**ఇంటి ఇంటికి వెళ్లి పెన్షన్లను పంపిణీ చేసిన టిడిపి నేత జేబీ శ్రీనివాస్**

ప్రజాభూమి ప్రతినిధి - తిరుపతి



అవ్వ తాతల ముఖాలలో చిరునవ్వు చూడటమే టిడిపి కూటమి ప్రభుత్వం లక్ష్యమని తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత జేబీ శ్రీనివాస్ అన్నారు. శనివారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను నగరంలోని 5, 6, 7, 8, 9 డివిజన్లలో ఉదయం 6 గంటల నుండి రెండవ క్లస్టర్ ఇంచార్జ్ జేబీ శ్రీనివాస్ పర్యటించి అర్హులైన వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు వారి ఇళ్ళకు వెళ్లి జేబీ శ్రీనివాస్ పెన్షన్లను అందజేశారు. ఆయా డివిజన్లలో ఏవైనా సమస్యలు ఉన్నాయా అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. పలువురు తమ సమస్యలను జేబీ శ్రీనివాస్ దృష్టికి తేవడంతో వాటిని పరిష్కరించే దిశగా సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం మీడియాతో జేబీ శ్రీనివాస్ మాట్లాడుతూ..ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రతినెల 1వ తేదీ ఇవ్వాల్సిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను పార్టీలకు అతీతంగా అర్హులైన వారందరికీ ఒక రోజు ముందుగానే పంపిణీ చేయడం జరిగిందన్నారు. మేనిఫెస్టోలో చెప్పిన విధంగా ఇప్పటికే 90% హామీలను నెరవేర్చడం జరిగిందని పేర్కొన్నారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణంతో పాటు మూడు సిలిండర్ల గ్యాసు అందించడం జరిగిందన్నారు. రాబోయే రోజులలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో రాష్ట్రం దేశంలో నెంబర్ వన్ స్థానంలో అభివృద్ధి చెందడం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో రఘురాం, ఆయా డివిజన్ల అధ్యక్షులు, కార్యదర్శులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేసిన గణపర్తి కిషోర్ నాయుడు

ప్రజా భూమి ప్రతినిధి - చిట్టమూరు



ప్రభుత్వ ఆదేశాల మేర కు చిట్టమూరు మండలంలో ఒకరోజు ముందే అధికారులు ఎన్టీఆర్ భరోసా పింఛన్లను లబ్ధిదారులకు అందించారు. ఒకరోజు ముందే పింఛను అందడంతో లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు. తిరుపతి జిల్లా చిట్టమూరు మండలంలో ఫిబ్రవరి ఒకటో తేదీ ఆదివారం రావడంతో ప్రభుత్వ ఆదేశాల మేరకు శనివారమే గ్రామ సచివాలయ సిబ్బంది మండల అధ్యక్షులు కిషోర్ నాయుడు ఆధ్వర్యంలో లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోస పింఛన్లను అందించారు. ఈ పింఛన్లను తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు ఆయా గ్రామాలలో సచివాలయ సిబ్బందితో ఉదయమే ప్రతి ఇంటికి వెళ్లి పింఛన్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కిషోర్ నాయుడు మాట్లాడుతూ ఇది మంచి ప్రభుత్వం అన్నదానికి ఈ యొక్క పింఛన్ల పంపిణీ ఒక కారణం అన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులు గ్రామాలలో ఒకరోజు ముందే పింఛన్లు పంపిణీ చేస్తామని గ్రామస్తులకు తెలపడంతో పట్టణాల్లో ఉండేవారు కూడా సాయంత్రమే గ్రామాలకు చేరుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు

## కూటమి నాయకులకు మంచి బుద్ధి రావాలి

**-గూడూరు టౌన్ లో వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు**
**-గూడూరు నియోజకవర్గ ఇన్చార్జ్, ఎమ్మెల్సీ మేరిగా మురళీధర్**

ప్రజాభూమి ప్రతినిధి - గూడూరు టౌన్



పవిత్రమైన తిరుమల తిరుపతి లడ్డు లకు వినియోగించే నెయ్యిలో కల్తీ జరిగిందని దుష్ప్రచారం చేసిన కూటమి ప్రభుత్వ నాయకులకు మంచి బుద్ధి ప్రసాదించాలని వైసిపి గూడూరు నియోజకవర్గ ఇంచార్జ్



మేరిగా మురళీధర్ ఆధ్వర్యంలో గూడూరు టౌన్లోనీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మేరిగా మురళీధర్ మాట్లాడుతూ.. చంద్రబాబు కుటిల రాజకీయాలు మానుకోవాలి రాజకీయ ప్రయోజనాల కోసం భగవంతుని కూడా వదలడం లేదని అన్నారు. యల్లసిరి గోపాల్ రెడ్డి మాట్లాడుతూ.. పవిత్రమైన తిరుమల లడ్డులో కల్తీ ఏం జరగలేదని తేల్చిన ఇది పూర్తిగా అసత్య ప్రచారం అని తేల్చిన అధికారులు విష ప్రచారం పూర్తిగా అసత్యమని తేల్చినా కూడా అసత్య ప్రచారాలతో భక్తుల మనోభావాలు గాయపరుస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐదు మండలాల కన్వీనర్లు వైసీపీ నాయకులు భారీ సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఐదు మండలాల కన్వీనర్లు వైసీపీ నాయకులు భారీ సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు..

## దేవాదాయ శాఖ ఈవో కు ఘన సన్మానం

ప్రజాభూమి ప్రతినిధి, వాకాడు



తిరుపతి జిల్లా వాకాడు మండల పరిధిలోని నెల్లిపూడి పంచాయతీ పరిధిలోని పలువురు ప్రముఖులు, నెల్లిపూడి టిడిపి ఇంచార్జ్ కల్లూరు హరీష్ బాబునాయుడు ఆధ్వ ర్యంలో శనివారం రోజున తిరుపతిలోని ఎండోమెంట్ అధికారులను మర్యాదపూర్వకంగా కలిసి ఆలయ నిర్మాణం కోసం అసిస్టెంట్ కమిషనర్,ఈవో ను కలిసి చర్చించడం జరిగింది. ఈ నేపథ్యంలో ఎండోమెంట్ ఈవో ప్రసాదను హరీష్ బాబు నాయుడు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమంలో మధుసూదన్ రెడ్డి,సూరిశెట్టి విజయకుమార్,ఎస్ సురేష్, వెంకటసుబ్బయ్య,బాలు కస్తూరయ్య,బాలకృష్ణయ్య,తదితరులు పాల్గొన్నారు. ఆలయ నిర్మాణ పనులకు తన వంతు పూర్తి సహకారం అందిస్తానని ఈవో హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు.

# ఒక రోజు ముందే పెన్షన్ కార్యక్రమం

ప్రజాభూమి ప్రతినిధి - తొట్టంబేడు



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో ఐటి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆశీస్సులతో శ్రీకాళహస్తి నియోజకవర్గ శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సూచనలతో.. తొట్టంబేడు, ఈదులగుంట నందు వృద్ధాప్య పెన్షన్ 4000/- 6000/-, 10000/- ,15000/- లుగా చిత్తశుద్ధితో ఇస్తున్న కూటమి ప్రభుత్వం. ఈ కార్యక్రమంలో తిరుపతి పార్లమెంట్ సెక్రటరీ మెరిమి.వెంకటసుబ్బయ్య జి.అమ్ములు సచివాలయం సిబ్బంది తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు...

# ప్రజా అభ్యున్నతికి కోసం పాటు పడే గొప్ప ప్రజా సేవకులు ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు

- జనం మెచ్చిన నేత, రాజకీయాల్లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు పొందిన రాజకీయ వేత్త
- ముఖ్యమంత్రి పదవికే వన్నె తెచ్చిన ప్రజాప్రతినిధి తెలుగు ముద్దుబిడ్డ చంద్రబాబు
- భావితరాలకు ఆదర్శనీయులు, అభివృద్ధికి మారు పేరు
- చంద్రబాబు నాయకత్వంలో పనిచేయడం అదృష్టంగా భావిస్తున్నాను
- చిత్తూరు పార్లమెంట్ సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు



ప్రజాభూమిప్రతినిధి - చిత్తూరు బ్యూరో

కుప్పం :ప్రజా అభ్యున్నతికి కోసం పాటు పడే గొప్ప ప్రజా సేవకులు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు కొనియాడారు. ప్రజల గురించి ఆలోచించే చంద్రబాబు లాంటి నిత్య శ్రామికులు మరొకరు లేరుని కుండబద్దలు కొట్టారాయన.మూడు రోజుల పర్యటన నిమిత్తం కుప్పం నియోజకవర్గానికి విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి మొదటి రోజు హెలిప్యాడ్ వద్ద సాదర స్వాగతం పలికిన చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు.రెండో రోజు కుప్పంలో నిర్వహించిన పేదల సేవలో ప్రజా వేదిక సదస్సులో ఏపీ సీఎం చంద్రబాబు నాయుడుతో కలసి చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు మాట్లాడారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళుగా భావించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నవ్యాంధ్ర సాధనకు అహర్నిశలు శ్రమిస్తున్నారని, సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు చేరువ చేసి, వారి జీవితాల్లో వెలుగులు నింపి, జనం మెచ్చిన నేతగా,ప్రజలు హృదయాలలో చెరగని ముద్ర వేసుకున్నారని ప్రశంసించారు. అలాగే సమకాలీన రాజకీయాల్లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు పొందిన రాజకీయ వేత్తగా ఎదిగారని, ముఖ్యమంత్రి పదవికే వన్నె తెచ్చిన ప్రజాప్రతినిధిగా. తెలుగు ముద్దుబిడ్డగా. చంద్రబాబు ఖ్యాతి గడించారని అభినందించారు. భావితరాలకు ఆదర్శప్రాయంగా. అభివృద్ధికి చిరునామాగా చంద్రబాబు కీర్తి ప్రతిష్టలు ఆర్జించి, నవ సమాజానికి స్ఫూర్తిగా నిలిచారని చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రశంసించారు. చంద్రబాబు ఆశయాలకు అనుగుణంగా ఆయన నాయకత్వంలో పనిచేయడం ఆనందంగా ఉందని చెప్పిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, కుప్పం ప్రగతిలో తాను భాగస్వామ్యం కావడం తన అదృష్టంగా భావిస్తున్నానని, అదే సమయంలో చిత్తూరు పార్లమెంటు ప్రజలకు సేవ చేసే భాగ్యం కల్పించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, తనను ఆదరించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాని చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు చెప్పారు.

## కోటి 17 లక్షలతో జల సిద్దేశ్వర స్వామి ఆలయం అభివృద్ధికి శ్రీకారం

ప్రజాభూమి ప్రతినిధి ,వాకాడు



వాకాడు మండల పరిధిలోని నెల్లిపూడి గ్రామంలో ఉన్న జలసిద్దేశ్వర స్వామి ఆలయం నిర్మాణానికి కోటి 17లక్షల రూపాయలు నిధులు మంజూరునకు ఎండోమెంట్ అసిస్టెంట్ కమిషనర్ పి రామకృష్ణారెడ్డి అంగీకరించి,మంజూరు చేసినట్లు నెల్లిపూడి టిడిపి ఇంచార్జ్ కల్లూరు హరీష్ బాబు నాయుడు తెలిపారు. శనివారం రోజున తిరుపతిలో అసిస్టెంట్ కమిషనర్, ఈవో ప్రసాద్ ను గ్రామంలోని కొందరు ప్రముఖులతో కలవడం జరిగిందని ఆలయ నిర్మాణం గూర్చి చర్చించగా ఫిబ్రవరి నెలలో ఆలయ నిర్మాణ పనులు ప్రారంభించబోతున్నట్లు ఏసీ తెలిపినట్లు హరీష్ బాబు నాయుడు తెలిపారు. ఎండోమెంట్ అధికారులను కలిసిన వారిలో మధుసూదన్ రెడ్డి,విజయ్,బాలకృష్ణయ్య,కస్తూరయ్య,సుబ్బయ్య తదితరులు ఉన్నారు.

## మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలి -సిపిఎం - సంతకాల సేకరణ

ప్రజాభూమి ప్రతినిధి - తొట్టంబేడు



గ్రామీణ ప్రాంత పేదలకు పని కల్పించే మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని యధావిధిగా కొనసాగించాలని సి.ఐ.టి.యు జిల్లా కార్యదర్శి పేనగడం. గురవయ్య పేర్కొన్నారు. మండలం లోని కల్లిపూడి గ్రామంలో శనివారం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని ప్రస్తుతం కేంద్రంలో అధికారంలో ఉన్న బి.జె.పి ప్రభుత్వం వి.బి జి.ఆర్.ఏ.ఎం గా పేరు మార్చటంలో దాగి ఉన్న కుట్రను సి.పి.ఎం పార్టీ ఆధ్వర్యంలో గ్రామస్తులకు వివరించడం జరిగింది. అనంతరం సి.ఐ.టి.యు జిల్లా కార్యదర్శి పేనగడం గురవయ్య మాట్లాడుతూ..వామపక్షాల పోరాటాల ఫలితంగా సాధించుకున్న ఉపాధి హామీ చట్టం వలన గ్రామాల్లో నివసించే పేద రైతులు, కౌలు రైతులు, రైతు కూలీలకు వారు నివసించే ప్రాంతాల్లోనే 100 రోజుల పనిని కల్పించుకునే హక్కును కలిగి ఉండేవారని ఈ చట్టంలో ఉపాధి హామీ కూలీల కొరకు కేంద్ర ప్రభుత్వం 90 శాతం నిధులు వెచ్చిస్తే ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు 10 శాతం నిధులు ఖర్చు చేసేవి. కేంద్ర ప్రభుత్వం ఇప్పుడు నూతనంగా తీసుకొచ్చిన చట్టంలో 60 శాతం నిధులు కేంద్రం నుంచి 40 శాతం నిధులు ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు ఖర్చు చేసేలా చట్టం చేసింది. ఈ చట్టాన్ని పూర్తిగా నిర్వీర్యం చేయాలనే దురుద్దేశంతో మొదటగా..ఈ చట్టానికి పేరు మార్చి రాబోయే రోజుల్లో ఉపాధి హామీ కూలీలకు అయ్యే నిధులు మొత్తం ఆయా రాష్ట్ర ప్రభుత్వాల మీదే భారం మోపి కేంద్ర ప్రభుత్వం ఈ పథకం నుంచి చేతులు దులుపుకుంటుందని అన్నారు. ఇదేగాని జరిగితే గ్రామాల్లో నివసించే ప్రజలు వలసల బాటలు పట్టక తప్పదని అన్నారు. పేదల కడుపు కొట్టే ఇటువంటి చట్టాలను తిప్పి కొట్టాలంటే దేశవ్యాప్తంగా ఉన్న ఉపాధి హామీ కూలీలంతా ఒక తాటి పైకి రావాలని కోరారు. అనంతరం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకమే కావాలంటూ గ్రామాల్లో నివసించే ప్రజల నుంచి సంతకాలు సేకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సి.పి.ఎం పార్టీ శ్రీకాళహస్తి పట్టణ బాధ్యులు గంధం మనీ, పార్టీ కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు...

# అభివృద్ధి, సంక్షేమమే కూటమి ప్రభుత్వం లక్ష్యం

**- నారాయణవనంలో పండుగను తలపించిన పింఛన్ల పంపిణీ**
**- పాల్గొన్న సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం జడ్పీటీసీ సుమన్ కుమార్**

ప్రజా భూమి ప్రతినిధి
నారాయణవనం



రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం, ఉమ్మడి చిత్తూరు జిల్లాల జడ్పీ ఫైనాన్స్ కమిటీ సభ్యులు,నారాయణవనం జడ్పీటిసి కోనేటి సుమన్ కుమార్ లు పేర్కొన్నారు.ఒకరోజు ముందుగానే అందిస్తున్న పెన్షన్ పంపిణీ కార్యక్ర



మంలో భాగంగా శనివారం ఉదయం నారాయణ వనం మండల కేంద్రంలోని మిట్టవీధి, నవసందు వీధిలలో అర్హులైన లబ్ధిదారులకు ఎమ్మెల్యే, జడ్పీటీసీ ఇంటింటికి వెళ్లి పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిమూలం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతినెల క్రమం తప్పకుండా అర్హులైన లబ్ధిదారులందరికీ వృద్ధప్య, వితంతు, వికలాంగు, చేనేత, డయాలసిస్ పింఛన్లను అందిస్తుందన్నారు. ఈ ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి దక్కుతుందని ఆయన స్పష్టం చేశారు. ఎమ్మెల్యే ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులకు పింఛన్ పంపిణీ చేసి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఏపీ భక్తవత్సలం, ఎంపిటిసి మోహన్, డిప్యూటీ ఎంపీడీవో డాక్టర్ వేణయ్య, ఎస్సై వై శ్రీనివాసులు, ఎంపీటీసీ మోహన్, సర్పంచ్ కేజీ శారదమ్మ, లక్ష్మణ్ రామన్, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు హరి, ముని బాబు, మోహన్ బాబు, బాలమురుగన్, శంకర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఒకరోజు ముందుగా పెన్షన్ల పంపిణీ

ప్రజాభూమి ప్రతినిధి - నాయుడు పేట రూరల్



తిరుపతి జిల్లా నాయుడుపేట మండలాలలో ఒకరోజు ముందుగా పెన్షన్లను పంపిణీ చేయడం జరిగింది. నాయుడుపేట పట్టణం 14వ వార్డు గరుడ వీధిలో ఉన్నటువంటి వృద్ధులకు వికలాంగులకు సూళ్లూరుపేట నియోజకవర్గ సభ్యురాలు డాక్టర్ నెలవల విజయశ్రీ అధికారులతో కలిసి ఇంటింటికి పెన్షన్లను పంపిణీ చేయడం జరిగింద. నాయుడుపేట మండలం లో శనివారం తెల్లవారుజాము నుంచి పింఛన్ల ను సచివాలయం ఉద్యోగులు పంపిణీ చేయడం జరిగింది. గ్రామాలలో పెన్షన్లు రావడంతో లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు...

# జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల ముగింపు కార్యక్రమం

ప్రజాభూమి ప్రతినిధి – తిరుపతి కలెక్టరేట్:



జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల ముగింపు కార్యక్రమం శనివారం జిల్లా కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జిల్లా ఎస్పీ ఎల్ సుబ్బరాయుడు, జాయింట్ కలెక్టర్ గోవిందరావు, ప్రాంతీయ సంయుక్త రవాణా కమీషనర్ డాక్టర్ కృష్ణవేణి లతో కలిసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్.పి మాట్లాడుతూ.. తిరుమల ప్రాశస్త్యం దృష్ట్యా తిరుపతి జిల్లాను ప్రమాద రహిత జిల్లాగా మార్చుటకు అన్ని శాఖలు సంయుక్తంగా సమన్వయంతో పనిచేసినప్పుడు మాత్రమే సాధ్యమవుతుందని తెలిపారు. మద్యం తాగి వాహనాలు నడిపే వారి మీద ఇప్పటికే జనవరి నెలలో 850 కేసులు నమోదు చేశామని, ఇది ప్రమాదభరితంగా ఉందని ఇటువంటి పరిణామాలు పునరావృతం కాకూడదని వాహన దారులను హెచ్చరించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కుటుంబ శ్రేయస్సును దృష్టిలో ఉంచుకోవాలని ప్రమాదాల బారిన పడకూడదని కుటుంబం బాగుంటేనే



మనం బాగుంటాం అన్నారు. తిరుపతి జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు డ్రైవర్లు సహకరించాలని, ప్రతి ఒక్కరు కలిసి భాగస్వామ్యులు కావాలని, ఇలాంటి అవగాహన కార్యక్రమాలను నిర్వహించిన రవాణాశాఖకు సిబ్బందికి పోలీసు శాఖ ఎల్లప్పుడూ సహకారంగా ఉంటుందని తెలిపారు. జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో రహదారి ప్రమాదాల వల్ల అనేక కుటుంబాలు తీవ్రంగా నష్టపోతున్నాయని తెలిపారు. రహదారి భద్రత నినాదంగా కాకుండా జీవన విధానంగా మారాలని అన్నారు. హెల్మెట్, సీట్‌బెల్ట్ ధరించడం తప్పనిసరి అని, ఇవి ప్రాణాలను కాపాడే రక్షణ కవచాలని తెలిపారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా, మద్యం సేవించి వాహనం నడపడం తీవ్రమైన నేరమని హెచ్చరించారు. పోలీసులు చర్యలు తీసుకోవడం శిక్షించడానికి కాదని, ప్రజల ప్రాణాలను కాపాడటానికేనని స్పష్టం చేశారు. ప్రభుత్వం చేపడుతున్న రహదారి భద్రతా కార్యక్రమాలు సమన్వయంతో విజయవంతంగా అమలవుతున్నాయని తెలిపారు. సరైన డ్రైవింగ్ శిక్షణ పొందిన తరువాతే వాహనం నడపాలనే కేంద్ర ప్రభుత్వ నినాదాన్ని గుర్తు చేశారు. చిన్న నిర్లక్ష్యం కూడా జీవితాంతం బాధకు కారణమవుతుందని హెచ్చరించారు. రహదారి భద్రత అందరి వ్యక్తిగత బాధ్యతగా భావించి నియమాలు పాటించాలని తెలియజేశారు. ప్రాంతీయ సంయుక్త రవాణా కమీషనర్ మాట్లాడుతూ జిల్లాలో ట్రామా కేర్ సెంటర్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి విన్నపం చేస్తామన్నారు. శతాబ్దాలుగా ఎదురవుతున్న రహదారి ప్రమాదాలను నివారించాలంటే, ముఖ్యంగా డిసెంబర్ నెలలో రోడ్డు భద్రతపై ప్రత్యేక శ్రద్ధ అవసరమని తెలిపారు. ఈ కాలంలో వాహనాల రద్దీ, దీర్ఘ ప్రయాణాల వల్ల డ్రైవర్ల అలసట ప్రమాదాలకు దారితీస్తుందని పేర్కొన్నారు. లాంగ్ జర్నీ అనంతరం విశ్రాంతి తీసుకుని, లోకల్ డ్రైవర్లను వినియోగించడం ద్వారా ప్రమాదాలను తగ్గించవచ్చని సూచించారు. స్థానిక డ్రైవర్లకు మార్గాలపై అవగాహన ఉండటం వల్ల రాంగ్ రూట్ ప్రమాదాలు తగ్గుతాయని తెలిపారు. వాహనాల్లో డ్యాష్ క్యామ్స్ వినియోగం భద్రతకు, అవసరమైన ఆధారాలకు ఉపయోగపడుతుందని చెప్పారు. ప్రతి డ్రైవర్ పూర్తి ఏకాగ్రతతో వాహనం నడిపి రోడ్డు నియమాలు పాటిస్తే అనేక ప్రాణాలు కాపాడవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో టాక్సీ, మ్యాక్సీ వాహన డ్రైవర్లు మరియు , డ్రైవింగ్ స్కూల్ పొల్యూషన్ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




# కోటలో స్వర్గీయ నల్లపరెడ్డి గోపాల్ రెడ్డి వర్ధంతి

ప్రజాభూమి ప్రతినిధి – కోట



నెల్లూరు జిల్లా కోట పట్టణంలో శనివారం స్వర్గీయ నల్లపరెడ్డి గోపాల్ రెడ్డి 38వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు నల్లపరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ..మా తాతగారైన స్వర్గీయ నల్లపరెడ్డి గోపాల్ రెడ్డి ఈ ప్రాంత ప్రజలకు ఎనలేని సేవలు అందించారన్నారు. స్వర్గీయ నల్లపరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి నల్లపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి రాష్ట్ర స్థాయిలో మంత్రులుగా ఎమ్మెల్యేలుగా ప్రజా సేవ చేస్తుంటే స్వర్గీయ నల్లపురెడ్డి గోపాల్ రెడ్డి గ్రామ స్థాయిలో ఈ ప్రాంతంలో ఉన్నటువంటి బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఏ అవసరాలు వచ్చినా తీర్చేవాడిని ఎలాంటి సమస్యనైనా చక్కపెట్టే వారన్నారు. అనంతరం టిడిపి తిరుపతి జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షులు షేక్.జలీల్ అహ్మద్ మాట్లాడుతూ..ఈ ప్రాంత పెద్దాయనగా పిలుచుకునే స్వర్గీయ నల్లపురెడ్డి గోపాల్ రెడ్డి లేని లోటు తీర్చలేనిది అన్నారు. ఇంటికి దీపం ఇల్లాలైతే ఈ ప్రాంతం ప్రజలకు నల్లపురెడ్డి గోపాల్ రెడ్డి పెద్దదిక్కుగా ఉండేవారన్నారు. నల్లపురెడ్డి జగన్మోహన్ రెడ్డి ఈ కార్యక్రమంలో లేకపోయినప్పటికీ ఆయన పిలుపుమేరకు పార్టీలకతీతంగా వర్ధంతి కార్యక్రమంలో పాల్గొనడం జరిగిందన్నారు. టిడిపి నాయకులు మిజూరు.మల్లికార్జున రావు మాట్లాడుతూ..1984లో పెద్ద తుఫాను సంభవిస్తే స్వర్గీయ నల్లప రెడ్డి గోపాల్ రెడ్డి తూర్పు పల్లెల్లో ఉన్నటువంటి వరద బాధితులను ట్రాక్టర్ల సహాయంతో, బండ్లు సహాయంతో పడవల సహాయంతో వారిని తీసుకువచ్చి నల్లపరెడ్ల ఇంట్లోనే ఆశ్రయం కల్పించి సహాయ సహకారాలు అందించిన గొప్ప వ్యక్తి గోపాల్ రెడ్డి అని అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కోట మండల పార్టీ అధ్యక్షుడు పలగాటి.భాస్కర్ రెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు, తూర్పు కనుపూరు ముత్యాలమ్మ ఆలయ ట్రస్ట్ చైర్మన్ చిల్లకూరు దశరథరామిరెడ్డి, జిల్లా రైతు కార్యదర్శి నెల్లూరు.మోహన్ రెడ్డి, పల్లెమల్లు.వెంకట కృష్ణారెడ్డి, వాకా విజయభాస్కర్ రెడ్డి, శ్రీరామ్ గురుస్వామి, శిరిడి సాయి అక్షయ సేవసమితి చైర్మన్ అల్లం రమణయ్య, ఎంపీటీసీలు షేక్ సంశుద్దీన్, దారా.సురేష్, మర్రి పోలయ్య, పలగాటి.జితేందర్ రెడ్డి, బాలసుబ్రమణ్యం, తిరుమల శెట్టి కోటేశ్వరరావు, ఆనందయ్య, చంద్రశేఖర్, భాష, మహిళా నాయకురాలు సిద్ధపరెడ్డి.పోలమ్మ, సుహాసిని, నౌషద్, ఆవుల సుబ్బయ్య, తిరుమూరు.మురళి, ఎన్నమాల అనూక్, వాటంభేట.చంగల్ రావు, పిండి. వెంకట కృష్ణయ్య, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు...

# పేదల సేవలో ప్రజావేదిక




- నారాచంద్రబాబు నాయుడు స్ఫూర్తిదాయకమైన నాయకుడు
- చిత్తూరు పార్లమెంట్ సభ్యులు దగ్గుమళ్ల ప్రసాద్

ప్రజాభూమి ప్రతినిధి – చిత్తూరు/కుప్పం:

రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు స్ఫూర్తిదాయకమైన నాయకుడని, అభివృద్ధి మరియు సంక్షేమానికి నిదర్శనంగా నిలుస్తున్నారని ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. కుప్పం నియోజకవర్గం శాంతిపురం మండలం తులసి నాయన పల్లె వద్ద ఏర్పాటుచేసిన పేదల సేవలో ప్రజావేదిక బహిరంగ సభలో ఎమ్మెల్సీ మాట్లాడుతూ, ఈవి సైకిల్స్ ఇవ్వటమే కాదు దాని వాడకాన్ని ఎలా చేయాలో చూపించారన్నారు.తన ఇంటి వద్దనుండి ఈవి సైకిల్ నడుపుతూ మూడు కిలోమీటర్ల వద్ద నున్న ప్రజా వేదిక వద్దకు ఎంతో ఉత్సాహంగా చేరుకున్నారన్నారు. నేడు గిన్నిస్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డులోకి కుప్పం ను ఎక్కించినందుకు అభినందనలు తెలిపారు. నియోజకవర్గంలో ఉండేటటువంటి ప్రజల గురించి ఇంత అద్భుతంగా ఆలోచించేటటువంటి నాయకుడు దొరకటం మన అందరి అదృష్టం అన్నారు. పంజాబ్, రాజస్థాన్ వంటి రాష్ట్రాలలో రాకాసి మిడతల దాడి జరిపి పంటలను తినేసి రైతులకు ఎంతో నష్టాన్ని కలిగించిందన్నారు.అలాంటి దాడే ఈ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మీద జరిగి ఒక్క వనరును కూడా ఏది మిగల్చకుండా మన రాష్ట్రాన్ని 2019 నుంచి 2024 మధ్య ఏ విధంగా దోచుకున్నారో, ఏ విధంగా నాశనం చేశారో మనమందరం చూశామన్నారు.ఆ పాలకులు రాష్ట్రాన్ని సర్వనాశనం చేస్తే దాన్ని తిరిగి గాడిలో పెట్టేందుకు, తమ జీవితాలు మార్చగల శక్తి నారా చంద్రబాబు నాయుడుకే ఉందని బలంగా నమ్మి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చరిత్రలోనే ఎన్నడూలేని 93% ప్రజల మద్దతును ఆయన నాయకత్వానికి పలికి కూటమి ప్రభుత్వానికి 164 సీట్లు ఇచ్చారన్నారు. మనం గతం మర్చిపోకూడదన్నారు. చిన్నా భిన్నమైన వ్యవస్థలన్నింటినీ సరిచేస్తూ ఒక డాక్టర్ లాగా ఈ ఛిద్రమైపోయిన రాష్ట్రానికి ఆపరేషన్ చేస్తూ ఒక్కొక్క కుట్టు ,ఒక్కొక్క కుట్టు వేసుకొస్తున్నటువంటి నవ్యాంధ్ర డాక్టర్ మన నారా చంద్రబాబు నాయుడు అన్నారు.ఈరోజు ఒకటో తారీకున జీతాలు ఇస్తున్నారు, ఒకటో తారీకు పెన్షన్లు ఇస్తున్నారన్నారు. బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ అని చెప్పిన ప్రతి మాటని నిలబెట్టుకున్న నాయకుడు చంద్రబాబు నాయుడన్నారు. అభివృద్ధి అంటే, సంక్షేమం అంటే పంచటం కాదని సంపద పెంచాలి, సంపద పంచాలి అనే విధానంలో, అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళుగా ముందుకు తీసుకెళ్లాలని నమ్మిన నాయకున్ని మనమందరం గుర్తుపెట్టుకోవాలన్నారు. నాలుగు సార్లు ముఖ్యమంత్రి,ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కి రెండు సార్లు విభజన చెందిన ఆంధ్రప్రదేశ్ కష్టాల్లో ఉన్నప్పుడు,రాజధాని లేనప్పుడు ఒకసారి, ఈ విధ్వంసకరమైన పాలన జరిగిన తర్వాత మళ్ళీ బాగు చేయటానికి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయ్యారన్నారు. అహర్నిసలు నన్ను నమ్మి నా కోసం నిలబడ్డ నా ఈ రాష్ట్ర ప్రజల కోసం పని చేయాలని 75 సంవత్సరాల వయసులో రోజుకు 18 గంటలు కష్టపడుతున్నారంటే మన మీద ,మన బిడ్డల మీద, ఈ రాష్ట్ర భవిష్యత్తు మీద ఆయనకు ఎంత ప్రేమ ఉందో ఒక్కసారి గుర్తు చేసుకోవాలన్నారు. సంజీవిని హెల్త్ స్క్రీనింగ్ ద్వారా ఈరోజు ప్రతి కుటుంబం యొక్క ఆరోగ్యం బాగుండాలని 48 రకాల ఉచిత హెల్త్ స్క్రీనింగ్లు చేయించారన్నారు. కుప్పం నియోజకవర్గంలో చదువుకునే ప్రతి బిడ్డకి ఉద్యోగం రావాలనే లక్ష్యంతో 30 వేల ఉద్యోగాల కల్పన దిశగా ఈరోజు అడుగులు పడ్డాయన్నారు.






ఏడు కంపెనీలు వాటికి సంబంధించిన పనులు ప్రారంభించాయన్నారు.మళ్ళీ ఈరోజు మరికొన్ని కంపెనీలకి సంబంధించిన ఎంఓయులు చేసుకోనున్నామన్నారు. .రాబోయేటటువంటి మూడు సంవత్సరాల్లో 50 వేల ఉద్యోగాలు కల్పన దిశగా చంద్రబాబు నాయుడు ఈరోజు అడుగులు వేస్తున్నారన్నారు. ఒక పార్టీ వారికో, ఒక కులం వారికో, ఒక మతం వారికో కాదు,ఈ నియోజకవర్గంలో ఉన్న అందరికీ న్యాయం జరగాలని గొప్ప మనసుతో ముఖ్యమంత్రి ఆలోచిస్తున్నారన్నారు. చిత్తూరు పార్లమెంట్ సభ్యులు దగ్గుమళ్ల ప్రసాద్ మాట్లాడుతూ ముందుగా గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ ఘనత సాధించిన ముఖ్యమంత్రి కి అభినందనలు తెలియజేస్తున్నానన్నారు.అలాగే ఈ సమకాలీన రాజకీయాల్లో ,రాజకీయ నాయకుల్లో ప్రజల గురించి ఆలోచించే నాయకులు చంద్రబాబు నాయుడు తప్ప మరెవ్వరూ లేరన్నారు.అలాంటి నాయకున్ని మనం చూస్తున్నాం,వారితో కలిసి పని చేస్తున్నామని రానున్నకాలంలో చెప్పుకోవడానికి ఇదో పెద్ద భాగ్యంగా భావిస్తున్నామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి అభివృద్ధి, సంక్షేమం సమాంతరంగా తీసుకెళ్తున్నారన్నారు. ఆర్థికంగా, విద్యా, వైద్య పరంగా రాష్ట్రం తో పాటు చిత్తూరు జిల్లా, కుప్పం నియోజకవర్గం వర్గాన్ని సైతం అభివృద్ధి చేస్తున్నారన్నారు. చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వర్యులు మూడు కిలోమీటర్లు వారి ఇంటి నుంచి సభ వరకు సైకిల్ లో వచ్చారన్నారు.తద్వారా అందరిలో స్ఫూర్తి వచ్చిందని, ఎలా ఫిట్నెస్ గా ఉండాలి, ఎలా ఆరోగ్యంగా ఉండాలో వారి నుంచి నేర్చుకుంటున్నామన్నారు. కుప్పంలో హంద్రీనీవా సుజల స్రవంతి జలహారతి కార్యక్రమం తర్వాత 105 చెరువులకు నీటిని అందించామన్నారు. తద్వారా రబీలో ఉద్యాన పంటలు పెరిగాయన్నారు. 24 గంటల్లో 5555 ఈ సైకిల్ పంపిణీతో గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ సాధించామన్నారు. కుప్పం నియోజకవర్గంలో 40 వేలకు పైగా పెన్షన్లు పంపిణీ చేశామన్నారు. చిత్తూరు జిల్లాలో రెండు లక్షల 30 వేల పెన్షన్లను పంపిణీ చేశామన్నారు. ప్రతివారం అధికారులతో రాష్ట్ర ముఖ్యమంత్రి సమీక్షలు జరుపుతున్నారని, అలాగే కుప్పం నియోజక అభివృద్ధికి లక్ష్యాలను నిర్దేశిస్తున్నారని, ఆ లక్షాలన్నింటినీ పూర్తి చేస్తామని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.

# లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా పోరాడుదాం : సిఐటియు

ప్రజాభూమి ప్రతినిధి – సత్యవేడు:



కేంద్ర బిజెపి ప్రభుత్వం అమలు చేసిన లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా పోరాడాలని సిటియు జిల్లా ఉపాధ్యక్షులు మెలుగు రమేష్ కోరారు. శనివారం సత్యవేడు మండల కేంద్రంలోని సిఐటియు కార్యాలయంలో కార్మిక సంఘ నాయకులు,కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ల ఒత్తిడితోనే లేబర్ కోడ్ను అమలులోకి తెచ్చిందన్నారు. తద్వారా 29 కార్మిక చట్టాలు రద్దయి కార్మిక హక్కులు తొలగించబడ్డాయని పేర్కొన్నారు. శ్రామికులను కర్షకులను మరింత దోచుకోవడానికి ఈ కార్మిక చట్టాలను అమలు చేయడం దుర్మార్గమని ఆవేదన వ్యక్తం పరిచారు. లేబర్ కోడ్లలలో మార్పుల వల్ల వేతనాలు పెంచుకునే వ్యవస్థ,పని గంటల విధానం,ట్రేడ్ యూనియన్ రిజిస్ట్రేషన్,ఈఎస్ఐ వర్తింపు, పరిశ్రమల లే ఆఫ్ .లాకౌట్ ,రాష్ట్రంలో ఉన్న సంక్షేమ బోర్డులన్నీ రద్దవుతాయని తెలిపారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని ధ్వంసం చేస్తుందని తెలిపారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్పొరేట్లకు అమ్ముడుపోయి ఉపాధి హామీ పథకమును పూర్తిగా నాశనం చేసిందన్నారు. మన రాష్ట్రంలోని టిడిపి జనసేన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలు పార్లమెంట్లో లేబర్ కోడ్లకు ఓటు వేసి అమలు చేయడానికి పూనుకోవడం సిగ్గుచేటని విమర్శించారు. ఇలాంటి నిరంకుశ కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్లను వాడవాడలా ప్రచారం చేపట్టి ప్రజలను చైతన్యపరిచి ఫిబ్రవరి 12న నిర్వహించనున్న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని కార్మిక సంఘ నాయకులకు,కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్స్ యూనియన్ కార్యదర్శి నిర్మల, త్రీ నంబర్స్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి మునుస్వామి, భవన నిర్మాణ కార్మిక సంఘ కార్యదర్శి తిరుమలరెడ్డి, ఆశా వర్కర్ యూనియన్, మిడ్ డే మీల్ యూనియన్ ,ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్ర పారిశుద్ధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ సామాజిక భద్రత పింఛన్లతో పేదలకు ఆర్థిక భరోసా: మాజీ ఎంపీపీ డి బిందు మాధవి

**–ఆర్ సి పురం లో 92.54 శాతం పింఛన్ల పంపిణీ.**
**–దేశంలోని సంక్షేమ పథకాల అమలులో ఏపీ నెంబర్ వన్**

ప్రజా భూమి ప్రతినిధి,రామచంద్రాపురం.



ఎన్టీఆర్ సామాజిక భద్రత పింఛన్లతో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పేదలకు ఆర్థిక భరోసా కల్పిస్తున్నదని మాజీ ఎంపీపీ డి బిందు మాధవి అన్నారు . శనివారం మండలంలో అన్ని గ్రామాలలో స్థానిక కూటమి పార్టీల నాయకుల ద్వారా సచివాలయ సిబ్బంది పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశంలోనే సంక్షేమ పథకాలను అమలు చేయడంలో సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ ల సారధ్యంలో ఏపీ నెంబర్ వన్ గా ఉందన్నారు. ఆర్థికంగా ఇబ్బందులు ఎన్ని ఉన్నా ఎన్నికల్లో ఇచ్చిన మాటకు కట్టుబడి ఎన్టీఆర్ భరోసా పింఛన్లను ఇస్తున్న ఏకైక ప్రభుత్వం ఎన్డీఏ కూటమి ప్రభుత్వమని ఆమె తెలిపారు.. ఎన్టీఆర్ సామాజిక భద్రతా పింఛన్లను ఒకటవ తేదీ ఆదివారం కావడంతో ఒక్కరోజు ముందే సచివాలయ సిబ్బంది ద్వారా లబ్ధిదారులకు ప్రభుత్వం అందజేస్తున్నదని పేర్కొన్నారు. లబ్ధిదారులకు పింఛన్ నగదు సక్రమంగా అందుతున్నాదా..... లేదా...అని లబ్ధిదారులను ఆయన అడిగి తెలుసుకున్నారు. మండలంలో 5521 మంది పింఛన్దారులకు గాను 5,127 మందికి పింఛన్ నగదు అందజేశామని ఎంపీడీవో పులిరాం సింగ్ తెలిపారు. ఎన్టీఆర్ సామాజిక భద్రత పింఛన్లను సచివాలయ సిబ్బంది 92.54 శాతం పంపిణీ చేశారని ఆయన తెలిపారు. పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో , పంచాయతీ కార్యదర్శులు, స్థానిక సచివాలయ సిబ్బంది, కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## చిల్లకూరులో ఘనంగా సివిల్ రైట్స్ డే

ప్రజాభూమి ప్రతినిధి – చిల్లకూరు



నెల్లూరు జిల్లా చిల్లకూరు మండల కేంద్రమై శంకర గిరిజన కాలనీలో తహసీల్దార్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో పౌర హక్కుల దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిల్లకూరు పి.ఎ.సి.ఎస్ అధ్యక్షులు కొండా రామచంద్రారెడ్డి, మాజీ సర్పంచ్ రామ్మూర్తి, జిల్లా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ నెంబర్ యేసుపాక పెంచలయ్య, ఎలక్ట్రిసిటీ ఏఈ బొలిగర్ల శేషాద్రి, విఆర్ఓ అసోసియేషన్ అధ్యక్షులు గిద్దలూరు.రమణయ్య, హెల్త్ సూపర్వైజర్ రవి, తదితరులు పాల్గొన్నారు...

## 2వ సెమిస్టర్ ఎంబీఏ లో 92% ఉత్తీర్ణత -స్కిమ్స్ కళాశాల

ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి రూరల్



తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి మండలం, కాపుగున్నేరి గ్రామ సమీపంలోని శ్రీకాళహస్తీశ్వర ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ అండ్ మేనేజ్మెంట్ సైన్సెస్ స్కిమ్స్ కళాశాల నందు శనివారం ఎంబీఏ రెండవ సెమిస్టర్ 2024 – 26 బ్యాచ్ ఫలితాలు విడుదల అయ్యాయి. ఈ సందర్భంగా విజయోత్సవ సభ అత్యంత వైభవంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి కళాశాల కరస్పాండెంట్ మిద్దెల హరి, డైరెక్టర్, హెచ్ఓడి లు, అధ్యాపక బృందం అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మిద్దెల.హరి ప్రసంగిస్తూ..జూలై మాసంలో జరిగిన రెండవ సెమిస్టర్ పరీక్షల ఫలితాలు 31 జనవరి 2026న విడుదల అయ్యాయి, ఇందులో స్కిమ్స్ కళాశాల విద్యార్థులు 92% ఉత్తీర్ణత సాధించి విశ్వ విద్యాలయం స్థాయిలోనే అత్యుత్తమ ప్రతిభ కనపరిచారు, వీరిలో మెరుం మమత – ప్రథమ స్థానం, బొడుగు రజినీ – ద్వితీయ స్థానం, జలదంకి లిఖిత – తృతీయ స్థానంలో నిలిచారు. ఇంతటి ఘన విజయానికి కారకులైన అధ్యాపక బృందాన్ని మరియు విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు...

## నాయుడుపేట తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడిగా 786 రఫీ నియామకం

ప్రజాభూమి ప్రతినిధి – నాయుడుపేట రూరల్




తిరుపతి జిల్లా సూళ్లూరుపేట నియోజకవర్గంలోని నాయుడుపేట పట్టణం తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా 786 రఫీని పార్టీ అధిష్టానం ఉత్తర్వులు జారీ చేసింది. శనివారం నాడు పార్టీ కేంద్ర కార్యాలయం నుండి తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు విడుదల చేసిన జాబితాలో నాయుడుపేట అధ్యక్షుడిగా 786 రఫీని నియమించడం జరిగింది. ఈ సందర్భంగా 786 రఫీ మాట్లాడుతూ..తన బాస్ కొండేపాటి.గంగా ప్రసాద్, సూళ్లూరుపేట నియోజకవర్గం సభ్యురాలు డాక్టర్ నెలవల విజయశ్రీ, మాజీ పార్లమెంట్ సభ్యులు నెలవల.సుబ్రహ్మణ్యం సహకారంతో అధ్యక్షులుగా నియమితులు అవడం జరిగిందని రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో నాయకులు కార్యకర్తలు సహకారంతో అత్యధిక స్థానాల గెలిచి నాయుడుపేట మున్సిపాలిటీ గడ్డపైన జెండాను ఎగరవేస్తారని పార్టీ తన పై ఉంచుకున్న నమ్మకాన్ని ఒమ్ము చేయనని సంతోషం వ్యక్తం చేశారు. దీనికి కృషి చేసిన కార్యకర్తలకు అభిమానులకు కృతజ్ఞతలు తెలియజేశారు...

## రిలయన్స్ మార్ట్‌లో

ప్రజాభూమిప్రతినిధి నగరి

పట్టణ పరిధిలోని రిలయన్స్ మార్ట్‌లోను, కీళపట్టు రామాలయం, పచ్చమ్మ ఆలయంలో శుక్రవారం అర్ధరాత్రి చోరీజరిగింది. ఎస్ఐ విజయ్‌నాయక్ తెలిపిన వివరాల మేరకు గుర్తు తెలియని వ్యక్తులు శుక్రవారం అర్ధరాత్రి కుశస్థలి నది గట్టున ఉన్న రిలయన్స్ మార్ట్ షటర్ తాళాలు పగలగొట్టి రోలింగ్ షటర్ రాకపోవడంతో ముందస్తుగా సీసీ కెమెరాలు పగలగొట్టి ఆపై టాప్‌పైకి ఎక్కి అద్దాలు పగలగొట్టి లోపలకు చొరబడే ప్రయత్నం చేశారు. ఇంతలో అలారం మోగడంతో ఉడాయించారు. శుక్రవారం రాత్రే కీలపట్టు పచ్చమ్మ ఆలయంలో హుండీ చోరీచేసుకు వెళ్లారు. శ్రీరామ ఆలయంలో రెండు గ్రాముల బంగారం, హుండీ పగలగొట్టి అందులోని నగదు చోరీచేసుకొని వెళ్లారు. ఒకే రాత్రి పక్క పక్కనే ఉన్న ప్రాంతాల్లో చోరీ జరగడంతో అన్ని చోరీలకు ఒకముఠానే పాల్పడిందా లేక వెవ్వేరు వ్యక్తులు చోరీచేసారా అనే అంశాలపై దర్యాప్తు చేస్తున్నారు. సీసీ కెమెరాల ఆధారంగా దుండగుల ఆచూకీని ఆరాతీస్తున్నారు.



## ఉచిత కోర్సులకు దరఖాస్తుల ఆహ్వానం

**ప్రజాభూమి, హిందూపురం టౌన్**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాల సంయుక్తంగా కస్టమర్ కేర్ సీనియర్ ఎగ్జిక్యూటివ్ ( వాయిస్, నాన్ వాయిస్) కోర్సు ను ఫిబ్రవరి మొదటి వారంలో ప్రారంభిస్తున్నట్లు ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ క్రిష్ణ మూర్తి నాయుడు, జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి హరికృష్ణ తెలిపారు. పది, ఇంటర్,డిగ్రీ పాస్ లేదా ఫెయిల్ ఆ పైన చదివిన నిరుద్యోగ యువతీ, యువకులు ఈ కోర్సులను నేర్చుకోవడానికి అర్హులన్నారు. కోర్స్ తో పాటు కంప్యూటర్, కమ్యూనికేషన్ స్కిల్స్ పై శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఆసక్తి ఉన్న యువత ఆధార్ జిరాక్స్ కాపీతో పాటు మొబైల్ నెంబర్ కలిగి ఉండాలన్నారు. కోర్సు మూడు నెలలు ఉంటుందని, శిక్షణ అనంతరం మంచి ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. ఆసక్తి కలవారు స్కిల్ హబ్ కో ఆర్డినేటర్ శివప్రసాద్ ను 9676706976 నెంబర్ లో సంప్రదించాలన్నారు..

## టిడిపి ఇంచార్జ్ బీటెక్ రవికి శ్రీ ఆంజనేయ స్వామి చిత్రపటం బహుకరణ

**ప్రజాభూమి,పులివెందుల**



పులివెందుల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ బీటెక్ రవికి పసుపులేటి బాబు శ్రీ ఆంజనేయ స్వామి చిత్రపటాన్ని బహుకరించారు. ఈ సందర్భంగా ఆయన బీటెక్ రవి ప్రజాసేవలో మరింత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. అనంతరం బీటెక్ రవి మాట్లాడుతూ ప్రజల అభివృద్ధి, సంక్షేమమే టిడిపి కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. పార్టీ కార్యక్రమాలను మరింత బలోపేతం చేయడంలో కార్యకర్తలు ఐక్యంగా పని చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గోసల మురళి, కావేటి శ్రీను, గణేష్, కార్తీక్, అరుణ్, బాలు, చరణ్, జనసేన పార్టీ నాయకులు గోసల ఆంజనేయులు, నాగ మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

## పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న బద్వేల్ మార్కెట్ యార్డ్ చైర్మన్ నారిశెట్టి సుప్రజ

**ప్రజాభూమి పోరుమామిళ్ల :**



ప్రధాని నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మక చేపట్టిన పేదల సేవలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమము శనివారం ఒకరోజు ముందుగానే ప్రారంభం అయినది. అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఎన్టిఆర్ భరోసా పెన్షన్ పథకం కింద రూ 4 వేలు పెన్షన్ అందిస్తోంది. బద్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ సుప్రజ పెన్షన్ లబ్ధిదారులందరికీ ఒకరోజు ముందుగానే పెన్షన్ అందిస్తున్న సుప్రజ, టిడిపి, బీజేపీ, కఃటిమి నాయకులు కార్యకర్తలు కూటమి నాయకులు, గ్రామస్తులు, పెన్షన్ల లబ్ధిదారులు తదిపరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## గ్రూప్ 2 ఎంపికైన కమలాపురం నవ్య

**ప్రజాభూమి పోరుమామిళ్ల:**



పోరుమామిళ్ల గ్రామానికి చెందిన కమలాపురం నవ్య గ్రూప్ 2. లో ఏ. ఎస్. ఓ గా. (జి ఏ డి.) విజయవాడలో ఉద్యోగం సాధించింది. తండ్రి కీర్తిశేషులు కమలాపురం పిరారెడ్డి తల్లి జయలక్ష్మి. వీరికి ఇద్దరు అమ్మాయిలు. పెద్ద కూతురు డాక్టర్ బీ.డీ.ఎస్ అమెరికాలో ఉన్నారు. చిన్న కూతురు నవ్య కష్టపడి చదివి గ్రూపు 2 లో ఉద్యోగం సాధించారు మీరు ఇది రైతు కుటుంబం. చిన్న వయసులోనే తండ్రి చనిపోవడం. తల్లి జయలక్ష్మి కష్టపడి చదివించారు. ఒకటవ తరగతి నుండి పదవ తరగతి వరకు పోరుమామిళ్లలోనూ ఇంటర్ విజయవాడలోనూ. ఇంజనీరింగ్ కె ఎస్ ఆర్ ఎం . కడప . ఎంటెక్ తిరుపతి .ఎస్వీ యూనివర్సిటీలో చదివారు.

## మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే విధానానికి వ్యతిరేకంగా

**ఫిబ్రవరి 2 న రేణిగుంట ఎంపీడీవో కార్యాలయాల వద్ద ధర్నాలు జయప్రదం చేయండి**

**సిపిఐ మండల కార్యదర్శి వైఎస్ మణి పిలుపు**

**ప్రజాభూమి ప్రతినిధి – రేణిగుంట**




పేద, మధ్యతరగతి గ్రామీణలకు ఉపాధి కల్పిస్తున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం గతంలో లాగానే యధాతధంగా కొనసాగించాలని గురువారం రేణిగుంట మండల సిపిఐ మండల కార్యదర్శి వైఎస్ మణి, రేణిగుంట మండలం ఎంపీడీవో కార్యాలయం వద్ద ఉదయం 10 గంటలకు జరుగు ధర్నాను మండలములోని ప్రతి ఒక్క వ్యవసాయ కూలీలు పాల్గొని జయప్రదం చేయాలని వైయస్ మణి పిలుపునిచ్చారు ఆయన మాట్లాడుతూ 2014 సంవత్సరంలో ప్రధానమంత్రిగా నరేంద్ర మోడీ అధికారం చేపట్టనుండి ఉపాధి హామీ చట్టాన్ని నీరు కార్చే విధంగా చూస్తున్నారన్నారు చివరగా ఇప్పుడు మహాత్మా గాంధీ పేరును మార్పు చేసి గాంధీని చంపిన గాడ్సే వారసులను కాషాయ శక్తులను సంతృప్తి పరచడానికే ఈ పథకాన్ని మార్పులు చేయడం జరుగుతుందన్నారు ఈ మార్పుల వలన పేదలకు ఒరిగేది ఏమీ లేదన్నారు ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం స్పందించి జి రామ్ జి పేరును మార్పు చేసి మహాత్మా గాంధీ పేరును పొందుపరచాలన్నారు ఫిబ్రవరి రెండో తారీఖున ఉపాధి హామీ కూలీలు అందరూ వ్యవసాయ కార్మిక సంఘం సిపిఐ ఆధ్వర్యంలో రేణిగుంట ఎంపీడీవో కార్యాలవర్ద ధర్నాను జయప్రదం చేయండి అని పిలుపునిచ్చారు కార్యక్రమంలో ఏఐటీయూసీ రేణిగుంట కార్యదర్శి వి కార్తీక్ పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం లో అభివృద్ధి పనులు వేగవంతం

**ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్**

**ప్రజాభూమిప్రతినిధి –నగరి**



కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చాక ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సహకారంతో నగరి నియోజకవర్గంలో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులకు సంబందించి అభివృద్ధి పనులు వేగవంతం చేస్తున్నామని నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ పేర్కొన్నారు. శనివారం నాడు నగరి మున్సిపాలిటీ 1వ వార్డు నగరి పేట నందు రు. 10 లక్షలతో సిమెంట్ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు. అనంతరం 2 వ వార్డు కాకవేడు నందు స్మశానం రు. 5 లక్షల వ్యయంతో రోడ్డు నిర్మాణం, దళిత వాడ లో రు.12 లక్షల వ్యయంతో సీసీ డ్రైన్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. త్వరగా నిర్మాణం పూర్తి చేసి అందుబాటులోకి తెస్తామని పేర్కొన్నారు.

**ఈ సైకిళ్ల పంపిణీ**

నగరి : ఈ సైకిల్ కొరకు అభ్యర్ధనలు చేసుకున్న వారికి శనివారం ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ ఈసైకిల్‌లను అందజేశారు. 166 మందికి ఈ సైకిల్‌లను అందజేస్తున్నట్లు బాలాజీ నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బాలాజీ నాయక్ డిఈ రవీంద్ర. నగరి టిడిపి పట్టణ అధ్యక్షులు గుణశేఖర్. కార్యదర్శి శ్రీనివాసులు.రాష్ట్ర మొదలియార్ కార్పొరేషన్ డైరెక్టర్ కరుణ. కౌన్సిలర్ ఢిల్లీ బాబు. కొల్లాపూరి. సంధ్య.సుధాకర్.శ్రీధర్. సలీం. సుశీల్. . సుజాత.జ్యోతి నాయుడు.శ్రీనివాసులు.వేలు.శంకర్.మణి.దొరస్వామి. దావిత్ రాజా. అరుల్. వార్డు టిడిపి నాయకులు, మెప్మా సిబ్బంది, రిసోర్స్ పర్సన్లు, అన్ని వార్డు ఆర్పీలు, లబ్ది దారులు పాల్గొన్నారు.

## అంబటి రాంబాబు దిష్టిబొమ్మ దహనం చేసిన తెదేపా శ్రేణులు

**అంబటి రాంబాబును అరెస్టు చేసి శిక్షించాలి**

**తక్షణమే అంబటి రాంబాబు చంద్రబాబుకు భేషరత్తుగా క్షమాపణ చెప్పాలి**

**ప్రజా భూమి, ధర్మవరం**



రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై అసభ్య పదజాలంతో దూషించిన వైసీపీ నాయకుడు అంబటి రాంబాబును తక్షణమే అరెస్ట్ చేసి శిక్షించాలని డిమాండ్ చేస్తూ,ధర్మవరం నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ ఆధ్వర్యంలో తెదేపా శ్రేణులు ధర్మవరం పట్టణంలో భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అంబటి రాంబాబు తో కూడిన దిష్టిబొమ్మను కళాజ్యోతి సర్కిల్లో దహనం చేశారు. అనంతరం అక్కడి నుండి ర్యాలీగా వెళ్లి వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేస్తూ రాష్ట్రంలోనే అత్యున్నత రాజ్యాంగ పదవి నిర్వహిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తిని అసభ్య పదజాలంతో దూషించిన అంబటి రాంబాబును వెంటనే అరెస్టు చేయాలని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో గత వైసిపి ప్రభుత్వ హయాంలో జరిగిన దూషణల పర్వమే తిరిగి కొనసాగించాలని చూస్తున్నారని,ఎట్టి పరిస్థితుల్లో ప్రజా ప్రభుత్వంలో ఇది కొనసాగదని అంబటి రాంబాబుని తెదేపా నాయకులు హెచ్చరించారు. అంబటి రాంబాబు ఒళ్ళు దగ్గర పెట్టుకుని మసులుకోవాలని లేదంటే రాష్ట్రం నుంచి తెలుగుదేశం పార్టీ శ్రేణులు తరిమి తరిమి కొడతారని ఈ సందర్భంగా అంబటి రాంబాబును హెచ్చరించారు. తక్షణమే అంబటి రాంబాబు బేషరతుగా చంద్రబాబుకు క్షమాపణ చెప్పి తీరాలని తెలుగుదేశం పార్టీ నాయకులు డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా అసభ్య పదజాలంతో దూషించిన అంబటి రాంబాబు పై చట్టపరమైన చర్యలు తీసుకుని అరెస్టు చేసి శిక్షించాలని తెలుగుదేశం పార్టీ నాయకులు పోలీసులను కోరారు ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున తెదేపా శ్రేణులు హాజరయ్యారు.

## రూ. 375 కోట్లతో బడ్జెట్ ఆమోదం

**– అప్పులతో కాదు నిధులు తీసుకుని వచ్చి అభివృద్ధి చేయండి**

**– నిధులే అన్న కమిషనర్... అప్పులే అన్న వైసిపి కౌన్సిలర్లు**

**– బడ్జెట్ అజెండాను వ్యతిరేకిస్తూ వైసిపి వాకౌట్**

**ప్రజాభూమి, హిందూపురం టౌన్**



హిందూపురం పురపాలక సంఘం 2026 –27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి బడ్జెట్ ను చిన్నపాటి సవరణలతో చరిత్రలో ఎప్పుడు లేని విధంగా రూ.375 కోట్లతో కౌన్సిల్ సభ్యులు ఆమోదం తెలిపారు. శనివారం మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్ అధ్యక్షతన బడ్జెట్ పై ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రూ. 375 కోట్లతో హిందూపురం మున్సిపల్ బడ్జెట్ ను అధికారులు రూపొందించారు. బడ్జెట్ కు సంబంధించి మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున, అకౌంట్స్ అధికారి మనోహర్ లు సమగ్రంగా సభ్యులకు వివరించారు. కేంద్ర ప్రభుత్వం నుంచి రూ.78 కోట్లు, రాష్ట్ర ప్రభుత్వం నుంచి రూ. 228 కోట్లు నిధులు వస్తాయని, మున్సిపాలిటికి బిపిఎస్ పథకం ద్వారా వచ్చే రూ.9కోట్లను కలిపి రూ.315 కోట్లను అభివృద్ధి పనులకు వెచ్చిస్తున్నట్లు బడ్జెట్ లో పేర్కొన్నారు. ఈ నిధులతో పట్టణంలో రహదారులు మురుగు కాలువలు, విద్యుత్ దీపాలు, సెంట్రల్ లైటింగ్ వ్యవస్థ, మురుగు నీటి శుద్ధి కేంద్రం, పట్టణంలో ఇంటింటికి నీటిని అందించడానికి రూ.136 కోట్ల నూతనంగా పైప్ లైన్ ఏర్పాటు చేస్తున్నట్లు బడ్జెట్ లో వివరించారు. ఏకంగా రూ.315 కోట్లను అభివృద్ధి పనులకు వెచ్చిస్తుండడంతో పట్టణ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి జరిగే అవకాశం ఉందని అధికారులు వివరించారు. ఇకపోతే పౌరపాలక సంఘానికి సొంత ఆదాయం రూ.41.55 కోట్లు వస్తుందని, ఇందులో రూ.35 కోట్లు మున్సిపల్ ఉద్యోగుల జీతభత్యాల నిర్వహణ, ఇంటింటా చెత్త సేకరణ, ఇతరత్రా నిర్వహణ పనులు, విద్యుత్ చార్జీల చెల్లింపు తదితర వాటికి వెచ్చిస్తున్నట్లు పేర్కొన్నారు. మున్సిపల్ బడ్జెట్ ప్రారంభ విలువ రూ.31. 31 కోట్లు, మున్సిపల్ సొంత ఆదాయం రూ.41. 5 కోట్లు, మూల ధనజమలు రూ.315. 66 కోట్లతో అంచనా వేశారు. ఇందులో రూ.340 కోట్లు అభివృద్ధి పనులకు, రూ.35 కోట్లు మునిసిపల్ నిర్వహణకు వెచ్చిస్తున్నట్లు పేర్కొన్నారు. మొత్తం ఖర్చుగా రూ.375 కోట్లను పేర్కొన్నారు. అయితే అధికారులు రూపొందించిన ఈ బడ్జెట్ పై వైసీపీ కౌన్సిలర్లు తీవ్ర విస్మయాన్ని వ్యక్తం చేశారు. 2014–19 మధ్యకాలంలో అధికారంలో ఉన్నప్పుడు ఇదే తెలుగుదేశం పార్టీ గొల్లపల్లి నీటి పథకం కోసం చేసిన అప్పులకు నేటికీ వడ్డీలు చెల్లిస్తున్నామని పేర్కొన్నారు. ప్రస్తుతం తాజాగా అప్పులతో అభివృద్ధి చేసి ఆ భారాన్ని పట్టణ వాసులపై మోపడం ఎంతవరకు న్యాయమని కౌన్సిల్ ప్రతిపక్ష నేత ఆసిఫ్, మున్సిపల్ వైస్ చైర్మన్ బలరామిరెడ్డి, కౌన్సిలర్ నాగేంద్రబాబులు ప్రశ్నించారు. అప్పులతో అభివృద్ధి చేయడం బాలకృష్ణ నైజమా అన్నారు. దీంతో టిడిపి, వైసిపి కౌన్సిలర్ల మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. ఈ విషయంపై మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున అప్పులు ఎక్కడ చేయడం లేదని, వచ్చే నిధులను మాత్రమే



చూపించామని పేర్కొన్నారు. ఇదే విషయంపై కౌన్సిలర్ నాగేంద్రబాబు ఎన్ హెచ్ బి లోన్ కింద రూ.136 కోట్లు వస్తున్నట్లు అకౌంట్ కోడ్ 3305002 లో ఎలా చూపించారని ప్రశ్నించారు. రుణాలు కాకపోతే అకౌంట్ కోడ్ మార్చాలని నిలదీస్తూ, అప్పులతో అభివృద్ధి వద్దంటూ ప్లకార్డులు ప్రదర్శిస్తూ నినాదాలు చేశారు. దీంతో కమిషనర్ ఓ సినిమా కథను సభ్యులకు వివరించి నచ్చే చెప్పడానికి ప్రయత్నించారు. చివరకు అధికారపక్షం, అధికారులు వినకపోవడంతో బడ్జెట్ ను వ్యతిరేకిస్తున్నామని వైసిపి కౌన్సిలర్లు పేర్కొంటూ సమావేశం నుంచి వాకౌట్ చేశారు. అనంతరం అధికార పక్షం కౌన్సిలర్లు అందరూ బడ్జెట్ ను, చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఈ బడ్జెట్ ఉందని, జంబో బడ్జెట్ అంటూ హర్షించారు. అయితే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి నిధులు మంజూరు అయితేనే మున్సిపల్ బడ్జెట్ సాధ్యమవుతుందని, లేనిపక్షంలో అంకెలగానే మిగిలి పోతుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఈ సమావేశంలో మునిసిపల్ కమిషనర్ తో ఆయా విభాగాల అధికారులు పాల్గొన్నారు.

**పట్టణ వాసులపై భారాన్ని మోపుతున్నారు– వైసిపి**

పురపాలక సంఘ కార్యాలయ ఆవరణంలో బడ్జెట్ పై జరిగిన ప్రత్యేక సమావేశాన్ని వైసీపీ కౌన్సిలర్లు బహిష్కరించి బయటకు వచ్చారు. ఈ విషయంపై మున్సిపల్ వైస్ చైర్మన్ బలరామిరెడ్డి, ప్రతిపక్ష నేత ఆసిఫ్ లు మాట్లాడుతూ,స్థానిక ఎమ్మెల్యే బాలకృష్ణ తో పాటు నాయకులందరూ హిందూపురం పట్టణాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసి ఆదర్శవంతంగా నిలుపుతామని పేర్కొంటున్నారని, దీనికి ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న తమ పార్టీ పూర్తిగా సహకరిస్తుందని పేర్కొన్నారు. అయితే గతంలో చేసిన అప్పులకు ఇప్పటికీ అసలు, వడ్డీలు చెల్లిస్తున్నామన్నారు. తాజాగా రూ.136 కోట్లు అప్పు చేస్తే, ఈ భారం అంతా పట్టణ వాసులపై పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. గత 40 సంవత్సరాలు నుంచి టిడిపి ఇక్కడ అధికారంలో ఉంది. ఇంతవరకు ఎటువంటి అభివృద్ధి జరగలేదన్నారు. వైసిపి అధికారంలో ఉన్న సమయంలో రైల్వే రోడ్డు విస్తరణ చర్యలు చేపట్టి, 90 శాతం మందికి నష్టపరిహారం సైతం చెల్లించడం జరిగింది. మూడవసారి బాలకృష్ణ ఎమ్మెల్యేగా గెలుపొంది రెండు సంవత్సరాల అవుతున్నప్పటికీ ఇంతవరకు రైల్వే రోడ్డును వేయలేకపోయారు. కేవలం కొలతలు వేస్తూ, ప్రచారం చేసుకుంటున్నారని ఆరోపించారు. రోజు రోజుకు పట్టణ జనాభా విపరీతంగా పెరగడం, వాహనాల సంఖ్య అధికం కావడంతో బెంగళూరు రోడ్డు తో పాటు అన్ని రోడ్లు గంటల తరబడి ట్రాఫిక్ జామ్ అవుతున్నది. అయినప్పటికీ అధికార యంత్రాంగం ఏమాత్రం చర్యలు తీసుకోవడం లేదు. అంకెల గారడితో రూపొందించిన ఈ బడ్జెట్ ను తాము వ్యతిరేకిస్తున్నామని... అప్పులు వద్దు.. అభివృద్ధి ముద్దు అంటూ.. సభలో నుంచి వెళ్ళిపోయారు. వీరితోపాటు వైసీపీ కౌన్సిలర్లు ఉన్నారు.

**అజెండాకు ఆమోదం...**

బడ్జెట్ సమావేశం అనంతరం మున్సిపల్ చైర్మన్ రమేష్ కుమార్ అధ్యక్షతన అత్యవసర సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ అధికారులు 19 అంశాలతో కూడిన అజెండాను కౌన్సిల్ దృష్టికి తీసుకొని వచ్చారు. ప్రధాన ప్రతిపక్షం లేకపోవడంతో అజెండాపై తూతూమంత్రంగా చర్చించి, సభ్యులు ఆమోదం తెలిపారు. ఇదే సందర్భంగా పలువురు కౌన్సిలర్లు వార్డుల్లో ఎదుర్కొంటున్న సమస్యలను అధికారులు దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన కమిషనర్ మల్లికార్జున సమస్యలను పరిష్కరిస్తామని సభ్యులకు తెలిపారు. ఈ సమావేశంలో అధికారం పార్టీ కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.

## అర్ధరాత్రి పోలీసుల అత్యుత్సాహం

**–నోటీసులు అందించేందుకు యత్నం**

**–ఆగ్రహం వ్యక్తం చేసిన వైకాపా నేతలు**

**ప్రజాభూమి, హిందూపురం టౌన్**



వైకాపా నియోజకవర్గ సమన్వయకర్త దీపిక, ఆమె భర్త గుడ్డంపల్లి వేణు రెడ్డిలకు నోటీసులు ఇచ్చేందుకు పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించారు. అర్ధరాత్రి 1 గంట సమయంలో వారి ఇంటి తలుపులు తట్టి నోటీసులు అందజేసేందుకు ప్రయత్నించారు. దీనిపై వేణు రెడ్డి, దీపికలు తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. పేట వెంకటరమణ స్వామి దేవాలయం వద్ద శనివారం పాత్రికేయుల సమావేశాన్ని నిర్వహిస్తామని వైకాపా నేతలు ముందుగానే ప్రకటించారు. ఈ నేపథ్యంలో ఆ విషయం తెలుసుకున్న పోలీసులు ప్రస్తుతం పేట వెంకటరమణ స్వామి బ్రహ్మోత్సవాలు జరుగుతుండగా ముందస్తు అనుమతి లేకుండా ఎలాంటి సమావేశాలు, సభలు నిర్వహించకూడదని పోలీసులు నోటీసులు తయారుచేసి వైకాపా నేతలకు అందజేసేందుకు అర్ధరాత్రి ఒంటి గంట సమయంలో వేణు రెడ్డి ఇంటి తలుపులు తట్టారు. దీంతో తీవ్ర అగ్రహానికి గురైన వేణు రెడ్డి ముందుగానే కార్యక్రమాన్ని నిర్వహిస్తామని చెప్పాము కదా, చేస్తున్నామంటే అడ్డుకోండి లేక హౌస్ అరెస్ట్ చేయండి అంతేకాని ఇలా అర్ధరాత్రి అర్ధరాత్రి వేళ ఇంటి వద్దకు రావడం వెనుక ఉద్దేశం ఏమిటని ప్రశ్నించారు. రోజులు ఎప్పుడూ ఇలాగే ఉండవని, సమయం వచ్చినప్పుడు చెబుతామని సమన్వయకర్త దీపిక పేర్కొన్నారు.మహిళలకు పోలీసులు ఇచ్చే గౌరవం ఇదేనా అంటూ మండిపడ్డారు. నోటీసులు ఇవ్వడానికి ఇదే నా సమయం అంటూ ప్రశ్నించారు. ఉన్నతాధికారులు చెబితే వచ్చామని నోటీసులు ఇవ్వకుండానే పోలీసులు వెనుతిరిగారు. చివరకు శనివారం ఉదయం ఎస్సై శ్రీధర్ పేట వెంకటరమణ స్వామి దేవాలయం వద్ద పాత్రికేయుల సమావేశం నిర్వహించకూడదని వేణు రెడ్డి, దీపికలకు నోటీసులు అందజేశారు. కాగా పోలీసుల తీరు పట్ల వైకాపా శ్రేణులు తీవ్ర విస్మయం వ్యక్తం చేస్తున్నాయి.

## ఒకరోజు ముందుగా పెన్షన్లు పంపిణీ

**ప్రజాభూమి ప్రతినిధి దొరవారిసత్రం**



తిరుపతి జిల్లా దొరవారి సత్రం మండలంలో ఒకరోజు ముందుగా పెన్షన్లు పంపిణీ చేయడం జరిగింది అందులో భాగంగా మండల పరిధిలోని పూలతోట గ్రామంలో పెన్షన్లు పంపిణీ చేశారు. వృద్ధులకు ఇళ్ల వద్దకే వెళ్లి పెన్షన్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకుడు ప్రసాద్ నాయుడు మాట్లాడుతూ ఒకటవ తారీకు సెలవు రోజు కనుక ముందు రోజు ఫిన్షన్ పంపిణీ చేయడం జరిగిందని తెలియజేశారు

## అవార్డు గ్రహీత కు సన్మానం

**ప్రజాభూమి, ఎన్.పి కుంట**



అవార్డు గ్రహీత తాసిల్దార్ దేవేంద్ర నాయక్ కు రిటైర్డ్ తాసిల్దార్ ఎల్ రెడ్డి రిటైర్డ్ వీఆర్వో ఓబుల్ రెడ్డి తాసిల్దార్ కార్యాలయం నందు శాలువా కప్పి పూలమాలలు వేసి సన్మానం చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మారుమూల గ్రామమైన ఎన్ పి కుంట మండలంలో ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలను పరిష్కరిస్తున్న తహసిల్దార్ కు అవార్డు రావడం మండలానికి చాలా గర్వకారణం అని తెలిపారు మరిన్ని ఉన్నత పదవులు అలంకరించి మరిన్ని అవార్డులు అందుకోవాలని తహసిల్దార్ కు తెలియజేశారు

## దేవుడిని కూడా వాడుకుని చంద్రబాబు దిగజారిపోయారు

**.. గుర్రం శ్రీనివాసులు రెడ్డి**

**వెంకటేశ్వర స్వామి కూటమి నేతలకు మంచి బుద్ధి ప్రసాదించండి..**

**వైసిపి పార్టీపై విష ప్రచారాన్ని ఇకనైనా కూటమి నేతలు ఆపండి..**

**ప్రజా భూమి, ధర్మవరం**



తిరుపతి కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి లడ్డు ప్రసాదం పై అసత్య ప్రచారాలు చేస్తున్న కూటమి నేతలకు మంచి బుద్ధి ప్రసాదించాలని వైసిపి అధికార ప్రతినిధి గుర్రం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. ధర్మవరం ని యో జ క వ ర్గ వైయస్ఆర్ సీపీ నాయకుల ఆధ్వర్యంలో ధర్మవరం పట్టణంలోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గుర్రం శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి స్థానంలో ఉన్న చంద్రబాబు కోట్లాది మంది ఆరాధ్యంగా బావించే వెంకటేశ్వరస్వామి ప్రసాదం గురించి నోటికొచ్చినట్లు విమర్శలు చేస్తున్నారు. కనీస అవగాహన లేకుండా వైయస్ఆర్ సీపీ పై అబద్ధాలు ప్రచారం చేయాలనే ఉద్దేశంతో జంతువుల కొవ్వు కలిసిందనీ మాట్లాడారు. రాజకీయాల కోసం దేవుడిని కూడా వాడుకుని చంద్రబాబు దిగజారిపోయారు. ఎన్ డి డి బి/ఎన్ డి ఆర్ ఐ ఇచ్చిన రిపోర్ట్ దృష్టిలో ఉంచుకొని కూటమి నేతలు బహిరంగ క్షమాపణలు చెప్పాలి. పవన్ కళ్యాణ్ దుర్గ గుడికి వచ్చి మెట్లు కడగాలి. హిందుత్వం పై నమ్మకం ఉంటే చేసిన తప్పు సరిదిద్దుకోవాలి. రాజకీయ లబ్ధి కోసం జగన్ పై వైయస్ఆర్ సీపీ పై బురద జల్లాలనుకున్నారు. పైన వెంకటేశ్వర స్వామి అన్ని చూస్తున్నాడు ఎవరిని వదలడు. ఇప్పుడు మొహం చూపించుకోలేక కూటమి నేతలు దాక్కొని తిరుగుతున్నారు. ఎల్లో మీడియా తో మళ్ళీ అబద్ధాలు ప్రచారం చేయించాలని చూస్తున్నారు. ప్రజల దగ్గరకు వచ్చి లెంపలు వేసుకొని, గుంజీలు తీసి క్షమాపణలు కోరాలి. భక్తులు స్వయంగా వచ్చి కూటమి నేతలు తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మళ్ళీ ఇలాంటి ప్రచారాలు చేయకూడదని డిమాండ్ చేస్తున్నారు. జగన్ హయాంలో అన్ని వర్గాల ప్రజలకు మంచి జరిగింది. చంద్రబాబు గతంలో అభివృద్ధి పేరుతో అనేక గుడులు కూల్చేశారు. హిందువులు అంటే చంద్రబాబు, పవన్ కళ్యాణ్ కు గౌరవం లేదు. జంతువుల కొవ్వు కలిసింది అని సంవత్సరం పాటు అబద్ధపు ఆరోపణలు చేశారు. విష ప్రచారం ఇకనైనా ఆపాలని వైయస్ఆర్ సీపీ శ్రేణుల డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ పార్టీ అధికార ప్రతినిధి గుర్రం శ్రీనివాసులురెడ్డి, వైసిపి జిల్లా ఉపాధ్యక్షుడు మాసపల్లి సాయికుమార్, చందమూరు నారాయణరెడ్డి, బాల్ రెడ్డి, గడ్డం కుల్లాయప్ప, గజ్జల శివ, చాంద్ భాషా, కౌన్సిలర్ రమాదేవి, కేతా లోకేష్, చౌడప్ప, దేవరకొండ రమేష్, అజంతా కృష్ణ, గడ్డం కుమార్, సుభహాన్, రెడ్డివారి రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


Printed by MK PUBLICATIONS AND OFFSET PRINTERS Published by ANKIREDDYPALLE RAMAMOHAN REDDY on behalf of ANKIREDDYPALLE RAMAMOHAN REDDY , printed at visakhapatnam and published at D. No.k31-27-31/3,oppsite pavanpublic school,duvvada station road,kurmnnapalem, visakhapatnam, editor ANKIREDDYPALLE RAMAMOHAN REDDY .RNI NO:APTEL/25/A1888.cell:9502116677.

# 37వ రహదారి భద్రత వారోత్సవాలు ముగింపు.

ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా

రహదారి భద్రత - జీవన భద్రత అనే నినాదంతో, ఏలూరు జిల్లా పోలీస్ యంత్రాంగం నిర్వహించిన 37వ రహదారి భద్రత మాసోత్సవాలు నేటితో (జనవరి 31, 2026) విజయవంతంగా ముగిశాయి. జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్, ఆదేశాల మేరకు, గత నెల రోజులుగా 01.01 .2026 నుండి 31.01 .2026 వరకు జిల్లా లోని అన్ని ప్రాంతాల్లో వాహనదారులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.ఏలూరు సి ఆర్ రెడ్డి ఇంజినీరింగ్ కాలేజీ లో ఆటో, బస్సు మరియు డ్రైవర్లకు సమావేశము ను పోలీస్ ఆర్.టి.సి మరియు రోడ్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ



అధికారులు పాల్గొని వారదారులకు పలు సూచనలు తెలియజేశారు.హెల్మెట్ మరియు సీట్ బెల్ట్ ఆవశ్యకత ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కార్లు మరియు ఇతర వాహనాలు నడిపే వారు సీట్ బెల్ట్ ధరించడం ద్వారా ప్రాణాపాయం నుండి ఎలా తప్పించుకోవచ్చో డెమోల ద్వారా వివరించారు.ఆటో, బస్సు మరియు డ్రైవర్లకు ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసి, అతి వేగం, మద్యం సేవించి వాహనం నడపడం వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు. ట్రాఫిక్ సిగ్నల్స్ పాటించడం, రాంగ్ రూట్ డ్రైవింగ్ నివారించడం మరియు మలుపుల వద్ద తీసుకోవాల్సిన జాగ్రత్త లపై వాహనదారులకు అవగాహన కల్పించారు. కాలేజీ విద్యార్థులకు రోడ్డు భద్రతాని గురించి బాధ్యతాయు తమైన పౌరులుగా ఎదిగేలా ప్రోత్సహించారు.ఈ కార్యక్రమములో ఆర్ టి సి ఆర్.ఎం ఎస్ కె శబ్నం,డిస్ట్రిక్ట్ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ శేఖర్, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ జగదీష్, సురేష్, ఏలూరు 3 టౌన్ ఇన్స్పెక్టర్ కోటేశ్వర రావు, సి ఆర్ రెడ్డి ఇంజినీరింగ్ కాలేజీ విద్యార్థిని విద్యార్థులకు డ్రైవర్ లు పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంలో జోరుగా సంక్షేమం, అభివృద్ధి

- పేద కుటుంబాల్లో ఆనందం కోసమే ముందుగానే పింఛన్లు పంపిణీ.
- కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్.

ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం

రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో సంక్షేమం పథకాల అమలు, అభివృద్ధి పనులు జోరుగా జరుగుతున్నాయని, కూటమి ప్రభుత్వం మంచి ప్రభుత్వంగా ప్రజల మన్ననలు అందుకొంటుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. శనివారం రామచంద్రపురంలోని కవల సావరం, ముచ్చిమిల్లి 18వ వార్డులో పలువురు లబ్ధిదారులకు మంత్రి సుభాష్ ఎన్టీఆర్ సామాజిక పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగ లబ్ధిదారులతో ఆప్యాయంగా మాట్లాడారు. ఏపి ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి పొందుతున్నారో అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగామంత్రి సుభాష్ మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సూపర్ సిక్స్ హామీలను అమలు చేశామని, కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలతో ప్రతి కుటుంబం ఆనందంగా ఉందన్నారు. గడిచిన 18 నెలల్లో ఒక్కరోజు కూడా ఆలస్యం కాకుండా పింఛన్లు పంపిణీ చేస్తున్నామని, అవసరమైతే ఒక రోజు ముందుగానే ఇచ్చిన ఘనత కూటమి



ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. మహిళలకు ఉచిత బస్సు, విద్యార్థులకు తల్లికి వందనం ద్వారా నిధులు, రైతులకు అన్నదాతా సుఖీభవ నిధులు, మహిళలకు దీపం 2.0 ద్వారా ఉచిత గ్యాస్ సిలిండర్లు, మెగా డీఎస్సీ ద్వారా ఉద్యోగ నియామకాలు, ఇంకా అనేక సంక్షేమ, అభివృద్ధి పనులను ఏడాదిన్నర కాలంలోనే పూర్తి చేసినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంతరాయ్, పట్టణ టిడిపి అధ్యక్షులు ఉండవెల్లి శివ, ఏఎంసీ డైరెక్టర్ నారపురెడ్డి బలరాం, కవల నానాజీ, కంచుమర్తి బాబురావు, మాజీ కౌన్సిలర్ దిగుమర్తి వీరబాబు, జనసేన సంపత్, వాసంశెట్టి చంద్రశేఖర్, కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు, పింఛనుదారులు పాల్గొన్నారు.

## మండలంలో ఒకరోజు ముందుగానే ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ



ప్రజాభూమి ప్రతినిధి-కుకునూరు

కుక్కునూరు మండలంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో సిబ్బందితో పాటు కూటమి నాయకులు ప్రతి పంచాయితీలో పాల్గొని పెన్షన్ లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ చేశారు ఇదిలా ఉండగా మండల కేంద్రమైన కుకునూరులో టిడిపి మండల అధ్యక్షుడు నాగు ఉప సర్పంచ్ పిచ్చుక రాజు మరియు సచివాలయ సిబ్బంది ఆధ్వర్యంలో పింఛన్లు పంపిణీ చేశారు కివ్వక గ్రామపంచాయతీలో మండల అభివృద్ధి అధికారి ఆధ్వర్యంలో కూటమి నాయకులు టిడిపి సీనియర్ నాయకులు ముప్పాల సాంబశివరావు కివ్వక గ్రామ సర్పంచ్ మడివి రాజులు టిడిపి గ్రామ సెక్రెటరీ పెండ్యాల నరసింహమూర్తి జనసేన పార్టీ ఉపాధ్యక్షులు మంత్రి గోపాలకృష్ణ మరియు మోదంపరుపు వెంకన్న బాబు బిజెపి నాయకులు వాడపల్లి లక్ష్మీనాచార్యులు ఒకరోజు ముందుగానే పెన్షన్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో హరిబాబు సూర్యం పాదం రాము చిలకాల వెంకన్న చిలకాల లక్ష్మణరావు దుర్గారావు కృష్ణ నాగరాజు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ఆత్రేయపురంలో ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీ పూర్తి

రూ.1.33 లక్షలు రికవరీకి ఆదేశాలు.



ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట.

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంఎన్ఆర్ఇజీఎస్) కింద 2024-25 ఆర్థిక సంవత్సరంలో చేపట్టిన పనులపై ఆత్రేయపురం మండలంలో సామాజిక తనిఖీ నిర్వహించారు. జనవరి 6 నుండి 29 వరకు గ్రామాల వారీగా సామాజిక ఆడిట్ చేపట్టగా, శనివారం మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన ప్రజా వేదికలో నివేదిక సమర్పించారు. ఈ ఆడిట్లో మొత్తం 538 పనులను రూ.11.34 కోట్ల వ్యయంతో పరిశీలించారు. తనిఖీ సందర్భంగా గుర్తించిన లోపాల నేపథ్యంలో రూ.1,33,652 మొత్తాన్ని రికవరీ చేయాలని ఎన్ఆర్ఇజీఎస్, ఆర్డబ్ల్యూ సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. ప్రజా వేదిక కార్యక్రమంలో డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎస్. మధుసూదన్, అంబుడ్స్మన్ అడపా శ్రీనివాస్, అదనపు విజిలెన్స్ అధికారి కె. సత్యనారాయణ, సోషల్ ఆడిట్ ఎస్ఆర్పీటీ వెంకటేశ్వర్లు, మండల పరిషత్ పరిపాలనాధికారి వి. రామ స్వరూప్, డిప్యూటీ ఎంపీడీవో పి.వి.ఆర్.కె. రాజు, ఏపీఓ సి.హెచ్. విజయరెడ్డి, ఉపాధి హామీ సిబ్బంది, సోషల్ ఆడిట్ బృందం పాల్గొన్నారు.

# వేద మంత్రోచ్ఛారణలతో వైభవంగా భీమేశ్వర స్వామి రథయాత్ర

- భారీగా తరలివచ్చిన భక్తజన సంద్రం.
- శంభో శంకర అంటూ రథ యాత్రను ప్రారంభించిన మంత్రి వాసంశెట్టి సుభాష్.

ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం


పంచరామక్షేత్రాల్లో ప్రముఖమైన ద్రాక్షారామ శ్రీ మాణిక్యాంబ సమేత శ్రీ భీమేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవాల్లో భాగంగా శనివారం నిర్వహించిన రథయాత్ర కార్యక్రమం భక్త జన సందోహం వేదోక్త మంత్రోచ్ఛారణలు శైవ ఆగమ శాస్త్ర పద్ధతుల మధ్య అత్యంత వైభవంగా జరిగింది. ఈ పవిత్ర కార్యక్రమంలో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్,



సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యంలు కొబ్బరికాయ కొట్టి రథోత్సవాన్ని ప్రారంభించారు. భక్తి పరవశంతో వేలాది మంది భక్తుల నడుమ స్వామివారి రథం ఊరేగుతూ ద్రాక్షారామ వీధులు భక్తి శబ్దాలతో మార్మోగాయి.శ్రీ భీమేశ్వర స్వామి కటాక్షం మనందరికీ దైవ బలమని, భక్తి, సేవ, సమర్పణే సమాజానికి పునాది అని పేర్కొన్నారు.

రథయాత్రతో ద్రాక్షారామం ఆధ్యాత్మిక కాంతులతో విరాజిల్లిందని, ఇటువంటి ధార్మిక కార్యక్రమాలు ప్రజల్లో ఐక్యత, సద్భావనను పెంపొందిస్తాయని మంత్రి తెలిపారు. దేవాలయాల అభివృద్ధి, సంప్రదాయాల పరిరక్షణకు ప్రభుత్వం ఎల్లప్పుడూ కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో అల్లు వెంకట దుర్గా భవాని, ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత రాయ్, కొత్తపల్లి అరుణ, దేవస్థాన అధికారులు, వేద పండితులు, ఆలయ కమిటీ సభ్యులు, వేలాది మంది భక్తులు పాల్గొని రథయాత్రను ఘనంగా నిర్వహించారు.

## ఘనంగా బాల రావమ్మ గ్రామోత్సవం



ప్రజాభూమి ప్రతినిధి-ఆగిరిపల్లి

ఏలూరు జిల్లా ఆగిరిపల్లి గ్రామంలో వెలసిన శ్రీ శ్రీ శ్రీ దుగ్గిరాల బాల రావమ్మ అమ్మవారి మాఘ పౌర్ణమి తిరుణాళ్ల మహోత్సవాలు శనివారం మూడవ రోజు ఆగిరిపల్లి గ్రామంలో అంగరంగ వైభవంగా గ్రామోత్సవం నిర్వహించారు. ఉదయమే అమ్మవారికి పంచామృత ఫలాభిషేకం, స్నపన, అలంకరణ, అష్టోత్తర శతనామావళి, సామూహిక మార్చన పూజలు నిర్వహించగా ఆలయ అర్చకులు పుల్లయ్యచే నీరాజనం, మంత్రపుష్పం, తీర్థ ప్రసాద వినియోగం జరిగింది. ఉదయం నుంచే భక్తులు కుటుంబ సమేతంగా వచ్చి పాలు పొంగలి జరిపి అమ్మవారి మొక్కులు తీర్చుకున్నారు. సాయంత్రం 6 గంటలకు మేళతాళాలు, సాంస్కృతిక కార్యక్రమాల మధ్య అమ్మవారు గ్రామోత్సవం నిర్వహించగా యాదవ యువసేన ఆధ్వర్యంలో ప్రసాదం పంపిణీ చేశారు. పూజా కార్యక్రమాలు, గ్రామోత్సవానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. అలాగే మండల పరిధిలోని తోటపల్లి, కనసనపల్లి గ్రామాలలో వెలసిన శ్రీ శ్రీ శ్రీ బాల రావమ్మ అమ్మవారికి కూడా భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి ఘనంగా గ్రామోత్సవం నిర్వహించారు.

# నిరుపేదల సంక్షేమానికి తొలి ప్రాధాన్యం

**దేశానికే ఆదర్శంగా ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ.**

**పింఛన్ల పంపిణీలో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.**

ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట.

భారతదేశంలో ఏ రాష్ట్రం లోనూ అమలుచేయని సంక్షేమ పథకాలను మన రాష్ట్రంలో కూటమి ప్రభు త్వం అమలు చేస్తోందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. పింఛన్ల పంపిణీ అందులో ఒక భాగమన్నారు. శనివారం రావులపాలెం మండలం కొమరాజులంక లో జరిగిన ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. గ్రామంలో లబ్ధిదారుల ఇంటికి వెళ్లి వారికి పింఛన్లను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు మాట్లాడుతూ ఎన్టీఆర్ భరోసా



పింఛన్ల పథకంతో దేశానికే ఆదర్శంగా నిలిచామన్నారు. ఆదివారం వస్తుంది అంటే ఒకరోజు ముందే పింఛన్లు అందించడం జరుగుతుందన్నారు. సంక్షేమంతో పాటు అభివృద్ధిలోనూ దూసుకుపోతున్నామన్నారు. కొత్తపేట నియోజకవర్గంలోనే 42069 మందికి సామాజిక, ఆర్థిక భద్రత కోసం పింఛన్లు అందిస్తున్నామని ఆయన అన్నారు. మొత్తం నియోజకవర్గానికి సంబంధించి రూ.18 కోట్ల 30 లక్షల 30 వేల రూపాయలుపంపిణీ జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## దీర్ఘకాల సేవలందించిన శేషుబాబుకు సన్మానం



ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి

అడవినెక్కలం జడ్పీ హై స్కూల్లో 30 సంవత్సరాలకు పైగా జీవశాస్త్ర ఉపాధ్యాయుడిగా సేవలందించి పదవీ విరమణ పొందిన శేషుబాబుకు శనివారం సన్మాన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నూజవీడు ఉప విద్యాశాఖాధికారి సుధాకర్, అగిరిపల్లి మండల విద్యాశాఖాధికారులు శిలారపు హేబేలు, ఆనంద్ కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రమణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొని ఆయన విద్యార్థులకు విలువలతో కూడిన విద్య అందించిన సేవలను ప్రశంసించారు. శేషుబాబు శేష జీవితం సుఖసంతోషాలతో, ఆరోగ్యంగా గడవాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

## రహదారుల అభివృద్ధిపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి.

**-కార్మిక శాఖ మంత్రి వాశంశెట్టి సుభాష్.**

ప్రజాభూమి ప్రతినిధి-కాజులూరు

రాష్ట్రంలో రహదారుల అభివృద్ధిపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని అందులో భాగంగా కోట్లాది రూపాయలు రహదారులు నిర్మాణానికి ప్రభుత్వం వెచ్చిస్తుందన్నారు. ఈమేరకు శనివారం కాజులూరు మండలం కోలంక గ్రామంలో మంత్రి సుభాష్ సి సి రోడ్ నిర్మాణానికి శంకుస్థాపన చేసారు .కార్యక్రమంలో ఎ ఎం సి చైర్మన్ రిశ్వంత రాయ్, జనసేన పార్టీ మండల అధ్యక్షులు బొండా వెంకన్న, కోలంక సొసైటీ చైర్ పర్సన్ బొండా వెంకట నరసింహ నాయుడు,డి సి లకాని కృష్ణ చైతన్య, వెలుగుబంట్ల శ్రీను,మేడిశెట్టి శంకర కృష్ణ,దాట్ల



చిన్న బుచ్చి వెంకటపతి రాజు, సిరిగినేడి చంద్రబాబు నాయుడు,బొండా ఫణీంద్ర పలువురు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రావులపాలెం
## జెడ్పీ బాలుర హైస్కూల్లో ఘనంగా వార్షికోత్సవం

**10వ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించాలి**

**ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు నగదు బహుమతులు.**

**జెడ్పీటీసీ కుడుపూడి, ఎస్.ఎం.సి ఛైర్మన్ నందం.**



ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట

రావులపాలెం మండలం ఈ ఏడాది 10వ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని, ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు రావులపాలెం జెడ్పీటీసీ కుడుపూడి శ్రీనివాసరావు, జెడ్పీ బాలుర హైస్కూల్ ఎస్.ఎం.సి ఛైర్మన్ నందం వీర వెంకట సత్యనారాయణ తెలిపారు. శనివారం జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా హాజరైన జెడ్పీటీసీ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ ఏడాది 10వ తరగతి పరీక్షల్లో మండల స్థాయిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు రూ.15 వేలు, రూ.10 వేలు, రూ.5 వేలు నగదు బహుమతులు అందజేస్తానని ప్రకటించారు. అలాగే రావులపాలెం జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాల స్థాయిలో ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు రూ.10 వేలు, రూ.5 వేలు చొప్పున నగదు బహుమతులు అందజేస్తానని ప్రకటించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో ఎంఈవో శ్రీనివాసరాజు, బాలికల ఉన్నత పాఠశాల ఎస్.ఎం.సి ఛైర్మన్ కోట సోమేశ్వరరావు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# విభిజి రామ్ జి పథకం పల్లెల అభివృద్ధికి దోహదం

- త్రిమెన్ కమిటీలు ద్వారా గ్రామాల్లో ప్రచారం.
- కోనసీమ జిల్లా అధ్యక్షులు అడబాల సత్యనారాయణ.

ప్రజాభూమి ప్రతినిధి-కాజులూరు

విభిజి రామ్ జి పథకం గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ఎంతగానో దోహదం పడుతోందని పథకం ఆవశ్యకతను ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని డాక్టర్లు బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా బిజెపి అధ్యక్షులు అడబాల సత్యనారాయణ పేర్కొన్నారు. ఈమేరకు శనివారం భారతీయ జనతా పార్టీ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా శాఖ,వి బి జి రాంజీ జిల్లా కార్యశాల ముమ్మిడివరం మండలం సిహెచ్ గున్నేపల్లి రామాలయ ప్రాంగణంలో నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు అడబాల సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చిల్డ్రన్స్ కమిటీ చైర్మన్ వేటుకూరి సూర్యనారాయణ రాజు విచ్చేశారు.జిల్లా అధ్యక్షులు అడబాల సత్యనారాయణ మాట్లాడుతూ ప్రతి మండలం నుంచి ఈ బి జి రాంజీ త్రీ మెన్ కమిటీలను నియమించడం జరిగిందని, ఈ కమిటీలు ప్రతి గ్రామంలోనూ పథకం యొక్క ఉపయోగాన్ని, గ్రామాల అభివృద్ధిని, రైతులకు ఉపయోగాన్ని, ప్రజలందరికీ వివరిస్తాయని అన్నారు, ముఖ్య అతిథి మాట్లాడుతూ విభిజీ రామ్ జీ అంటే,వికసిత భారత్ గ్యారంటీ పర్ రోజ్ గర్ ఏవం ఆజీవిక మిషన్, గ్రామీణ, అని వివరణ ఇచ్చారు, గ్రామాలలో అంగన్వాడీలు నిర్వహణ, సిమెంట్ రోడ్లు వేయడం,, భవన నిర్మాణ కార్మికులకు స్కిల్ డెవలప్మెంట్ శిక్షణ ఇవ్వడం, మహిళలకు నూరు శాతం పని కల్పించడం, మహిళా సాధికారత దిశగా, గ్రామ అభివృద్ధి దిశగా, విబీజి రాంజీ రూపకల్పన జరిగిందని, నరేంద్ర మోడీ గ్రామీణ అభివృద్ధికి, ప్రతీ గ్రామం వికసిత గ్రామాలుగా ఎదగడానికి, ఈ పథకాన్ని రూపొందించారని అన్నారు, రాష్ట్ర అధికార ప్రతినిధి నల్లా పవన్ కుమార్ మాట్లాడుతూ విభి జి రాంజీ పై ప్రతిపక్షాలు ముఖ్యంగా కాంగ్రెస్ అనవసర రాద్ధాంతం చేస్తున్నాయని, ఇప్పుడటి వరకు ఈపథకం ద్వారా నిధులను గోల్మాల్ చేసిన వ్యక్తులకి ఇది పారదర్శకంగా జరగడం వల్ల అలాంటి అవకతవకలకు తావు లేకపోవడం వల్ల వాళ్లకి ఇబ్బంది కలిగి, ఏవేవో




మాట్లాడుతున్నారని, ఇది నూరు శాతం గ్రామీణ ప్రజలకు, గ్రామాలకు చాలా ఉపయోగకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మాజీ ఎమ్మెల్యే మానేపల్లి అయ్యాజి వేమ, వి బి జి రాంజీ జిల్లా కన్వీనర్ సలాది వీరబాబు,, కొకన్వీనర్లు పివివిఎన్ రాజు, కటికిరెడ్డి తమ్మయ నాయుడు, చోల్లంగి త్రినాథ రావు, జిల్లా ఉపాధ్యక్షురాలు చిలకమర్రి కస్తూరి, జిల్లా ఉపాధ్యక్షులు మాలే శ్రీనివాస నగేష్, అనకాపల్లి జిల్లా ఇన్చార్జి కర్రి చిట్టిబాబు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలూరి సత్యానందం, మైనార్టీ మోర్చ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నన్నేషా హుస్సేన్, ఇళ్ల సత్యనారాయణ, ఆర్.వి నాయుడు, జిల్లామహిళా మోర్చా అధ్యక్షురాలు వై శకుంతల, ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షులు పసుపులేటి మహాలక్ష్మణరావు, జిల్లా యువ మోర్చా అధ్యక్షులు గానాల కళ్యాణ్, జిల్లా ప్రధాన కార్యదర్శిలు కొపనాతి దత్తాత్రేయ, చీకరమిల్లి శ్రీనివాస్, జిల్లా ట్రెజరర్ గ్రంధి నానాజీ, గోలకోటి వెంకటరెడ్డి, కోటిపల్లి సాయిరాం 28 మండలాల అధ్యక్షులు తోపాటు విబిజి రాంజీ మండలకన్వీనర్ కోకన్వీనర్లు, నామినేటెడ్స్, సొసైటీ నీటి సంఘ దేవాలయ డైరెక్టర్స్ అధిక సంఖ్యలో కార్యకర్తలు భారీస్థాయిలో పాల్గొన్నారు.

# నిడదవోలులో మంత్రి కందుల దుర్గేష్ విస్తృత పర్యటన

**నిడదవోలు పట్టణంలోని చర్చ్ పేటలోని డా. బి.ఆర్. అంబేద్కర్ పురపాలక పాఠశాల సందర్శన.. అనంతరం శ్రీ రాజరాజేశ్వరీ సమేత గోలింగేశ్వర ఆలయ దర్శనం**

ప్రజా భూమి ప్రతినిధి-నిడదవోలు

రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ శనివారం నిడదవోలు నియోజకవర్గంలో పర్యటించారు. నిడదవోలు పట్టణం చర్చ్ పేటలోని డా. బి.ఆర్. అంబేద్కర్ పురపాలక పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ఆత్మీయంగా మాట్లాడారు.పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న మౌలిక సదుపాయాలను స్వయంగా పరిశీలించారు.మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును, భోజనం నాణ్యతను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.తరగతి గదుల్లో బోధన జరుగుతున్న తీరుపై విద్యార్థుల నుంచి ఫీడ్‌బ్యాక్ తీసుకున్నారు. విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ ఆకాంక్షించారు.అనంతరం నిడదవోలు పట్టణంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ రాజరాజేశ్వరీ సమేత గోలింగేశ్వర స్వామి వారి దేవస్థానాన్ని మంత్రి దుర్గేష్ సందర్శించారు. ఆలయ అర్చకులు మంత్రి దుర్గేష్ కు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా స్వామి



వారిని దర్శించుకుని ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు.రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ రంగాల్లో ఆంధ్రప్రదేశ్ అగ్రగామిగా నిలవాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు.ఆ తర్వాత నిడదవోలు పట్టణంలోని నంగాలమ్మ గుడి దగ్గరి నుంచి గౌడ వీధి రామాలయం వరకు పలు వార్డుల్లో డ్రెయిన్ల పనితీరును, వివిధ అభివృద్ధి కార్యక్రమాల పురోగతిని పరిశీలించారు. నిడదవోలు పట్టణంలోని 10వ వార్డు రజకుల వీధికి వెళ్లిన మంత్రి దుర్గేష్ స్థానికులతో మాట్లాడారు. రజకులకు కమ్యూనిటీ హాల్ నిర్మించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

## కొత్తపేట కౌసిక్ నది శుభ్రత విషయంలో అధికారుల అలసత్వం తగదు

**- సామాజిక కార్యకర్త కుడిపూడి డిమాండ్.**





ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట

కొత్తపేట గ్రామంలోని చారిత్రాత్మక పవిత్ర కౌసిక్ నది శుభ్రపరిచే పనులు, అక్రమ నిర్మాణాల తొలగింపుపై అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని “నేను సైతం” టీం వ్యవస్థాపకుడు, సామాజిక కార్యకర్త కుడుపూడి విష్ణుమూర్తి ఆరోపించారు. గత ఏడు సంవత్సరాలుగా పలు మార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ సరైన చర్యలు తీసుకోలేదన్నారు. జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడంతో పంచాయతీ సెక్రటరీ నోటీసులు జారీ చేసి, అక్రమ నిర్మాణాలు తొలగించాలని సూచించినప్పటికీ, కొంతమంది ఆక్రమణదారుల వ్యతిరేకతతో పూడికతీత పనులు మధ్యలోనే ఆగిపోయాయని తెలిపారు. అనంతరం మళ్లీ వినతిపత్రాలు అందజేసినా పరిష్కారం కాలేదన్నారు. నదిలోకి డ్రైనేజీ నీరు, సెప్టిక్ ట్యాంక్ వ్యర్థాలు, చికెన్-మటన్ దుకాణాల మురుగు చేరుతోందని, దీంతో పరిసర ప్రాంతాల్లో దోమలు పెరిగి ప్రజలు అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారని చెప్పారు. నది ఇరువైపులా సుమారు 250 అక్రమ నిర్మాణాలు ఉన్నాయని, వాటిలో చాలా నిర్మాణాలకు విద్యుత్ కనెక్షన్లు, ఇంటి పన్నులు ఉండటం అనుమానాలకు దారి తీస్తోందన్నారు. సుమారు రూ.29 లక్షల అంచనాతో చేపట్టిన శుభ్రత పనులు కూడా పూర్తికాకుండా నిలిచిపోయాయని పేర్కొన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఆక్రమణలు తొలగించి, కౌసిక్ నదికి పూర్వ వైభవం తీసుకురావాలని స్థానికులు కోరుతున్నారు.

## ఘనంగా పాఠశాల వార్షికోత్సవం



ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి

ఆగిరిపల్లి మండల పరిధిలోని సీతారాంపురం గ్రామ ఎంపీపీ పాఠశాల వార్షికోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల విద్యాధికారి 2 ఆనంద్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి విద్యాభివృద్ధికి సహకరించాలని కోరారు. కార్యక్రమానికి కాంప్లెక్స్ చైర్మన్ శారద, గ్రామ సర్పంచ్ అత్తి మురళీమోహన్ హాజరై ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. స్పెల్‌బీకి ఎంపికైన విద్యార్థి కార్తీక్‌ను ప్రత్యేకంగా సన్మానించారు. విద్యార్థులు ఆటపాటలు, నృత్యాలతో అలరించడంతో కార్యక్రమం ఉత్సాహంగా ముగిసింది.ద

## ఒకరోజు ముందే ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ



ప్రజాభూమి ప్రతినిధి-వి.ఆర్.పురం.

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు, రంపచోడవరం నియోజకవర్గం శాసన సభ్యురాలు మిరియాల శిరీష దేవి సూచనల మేరకు శనివారం ఒకటో తారీకు ఇవ్వాల్సిన ఎన్టీఆర్ భరోసా పింఛన్లను సచివాలయ అధికారులు ఆధ్వర్యంలో మండలంలో లబ్ధిదారులకు, కూటమి నాయకుల చేతుల మీదుగా పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఒకటో తేదీ ఆదివారం రావడం వల్ల ఒక్కరోజు ముందుగానే కూటమి ప్రభుత్వం ఈ ఫేంక్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఒకరోజు ముందుగానే పెంక్షన్లను అందుకున్న లబ్ధిదారులు ఇది మంచి ప్రభుత్వం అని, ఒక రోజు ఆలస్యం కాకుండా ముందుగానే ఫించన్ అందించటం చాలా సంతోషంగా ఉంటుందని, కూటమి ప్రభుత్వం ఇలాగే ప్రజల అవసరాలను తెలుసుకొని మసులుకొంటే ఈ ప్రభుత్వానికి తిరుగులేదని కొనియాడారు. పంపిణీ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బొర్రా నరేష్ కుమార్, బీసీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు ముత్యాల సిద్ధార్థ, రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి సవలం రాజేంద్రప్రసాద్, బొర్రా నరసింహారావు, ఎస్సీ సెల్ అధ్యక్షులు అచ్చిరాజు, బీసీ సెల్ అధ్యక్షులు శ్రీనివాస్, మైనార్టీ సెల్ అధ్యక్షులు పులి సాహెబ్, పంచాయతీ అధ్యక్షులు సోడి వెంకటరమణమూర్తి, వాణిజ్య విభాగ అధ్యక్షులు బీరకా సూర్యప్రకాష్ రావు, శ్రీను, అప్పారావు , సింహాచలం, సత్తిబాబు, జోగారావు, ఎన్ సత్యనారాయణ, శ్రీరామ రాజు,విదుర్గారావు, సచివాలయం సిబ్బంది, అగ్రికల్చర్ డిపార్ట్మెంట్ విహెచ్ఓ తదితరులు పాల్గొన్నారు.

## అంబటి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావు

ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట.



వైసీపీ నాయకుడు, మాజీ మంత్రి అంబటి రాంబాబు చేసిన వ్యాఖ్యలు సభ్య సమాజం తలదించుకునేలా ఉన్నాయని, ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు విమర్శించారు. ఈ మేరకు ఆయన శనివారం పత్రికా ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపై వ్యక్తిగత దూషణలకు దిగడం రాజకీయ సంస్కృతి కాదని, భిన్నాభిప్రాయాలు వ్యక్తపరచడం సహజమైనప్పటికీ అవమానకర వ్యాఖ్యలు చేయడం సమర్థనీయం కాదన్నారు. బాధ్యతాయుతమైన పదవుల్లో ఉన్న నాయకులు మాటల్లో పరిమితి, గౌరవం పాటించాలని సూచించారు. రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ప్రభుత్వం ముందుకు సాగుతుండటాన్ని చూసి తట్టుకోలేక ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని ఆరోపించారు. అంబటి రాంబాబు తన భాషను అదుపులో ఉంచుకుని బాధ్యతగా మాట్లాడాలని హెచ్చరించారు.

## వేదోక్త మంత్రోచ్ఛారణల మధ్య ముచ్చు మిల్లి శివాలయ సంప్రోక్షణ

**భక్తి పరవశంతో పాల్గొన్న మంత్రి సుభాష్**

ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం

రామచంద్రపురం మండలంలో ముచ్చు మిల్లి గ్రామంలో ఉన్న శివాలయంలో నిర్వహించిన ఆలయ సంప్రోక్షణ మహోత్సవ కార్యక్రమం వేదోక్త మంత్రోచ్ఛారణలు, శైవ ఆగమ శాస్త్ర పద్ధతుల మధ్య అత్యంత వైభవంగా జరిగింది. ఈ పవిత్ర కార్యక్రమంలో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పాల్గొని ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి శివుని ఆశీస్సులు పొందారు.వేద పండితుల మంత్రోచ్చారణలతో ఆలయం ఆధ్యాత్మిక శోభతో నిండిపోయింది. కలశాభిషేకం, మహా మంగళహారతి కార్యక్రమాల్లో మంత్రి భక్తి పరవశంతో పాల్గొని, శివ నామస్మరణతో పూజలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ వేద సంస్కృతి మన భారతీయ ఆత్మకు ప్రాణం. దేవాలయాలు కేవలం ఆరాధనా కేంద్రాలు మాత్రమే కాదని అవి సమాజానికి ధర్మం, శాంతి, ఐక్యతను అందించే కేంద్రాలు” అని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆలయాల అభివృద్ధి ద్వారా ఆధ్యాత్మిక చైతన్యం పెరుగుతుందని ఆయన పేర్కొన్నారు.ముచ్చు మిల్లి శివాలయం సంప్రోక్షణ గ్రామ ప్రజలందరిలో భక్తి



భావాన్ని, శుభ సంకల్పాలను పెంపొందించిందని మంత్రి తెలిపారు. ఆలయ అభివృద్ధికి ప్రభుత్వ పరంగా అవసరమైన సహకారం అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, వేద పండితులు, గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

## రావులపాలెంలో ఘనంగా బల్లల పండుగ వేడుకలు.



ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట

రావులపాలెం భక్తాంజనేయ రజక సంఘం ఆధ్వర్యంలో బల్లల పండుగ వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. రావులపాలెంలోని పంచాయతీ వెనుక గల రజకులపేటలో వినాయకుడు, పరమేశ్వరుడు విగ్రహాలు దుర్గాదేవి ఫోటోలకు 11 రోజులపాటు ప్రత్యేక పూజలు చేశారు. ఆ పూజలు చేసిన దేవుళ్లతో శనివారం ఊరేగింపు కార్యక్రమాన్ని బాణసంచ కాల్పుల మధ్య ఘనంగా నిర్వహించారు. రావులపాలెంలోని ప్రధాన వీధుల గుండా ఊరేగింపు సంబరాల మధ్య జరిగింది. అనంతరం పంచాయతీ వద్ద గల కాలువ రేవుకు చేరుకుని పూజలు చేసిన విగ్రహాలను నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా రజకులు దైవంగా భావించే బట్టలు ఉతికే బల్లలకు ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఊబలంక విగ్నేశ్వర రావు, బట్నవిల్లి శ్రీను, అవిడి సుబ్బారావు, ఊబలంక శ్రీను, ఊబలంక దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## గద్దర్ జాతీయ సేవా పురస్కారం అందుకున్న మన్యం కవి నూనే రమేష్

ప్రజాభూమి ప్రతినిధి-వి.ఆర్.పురం.

మమత స్వచ్ఛంద సేవా సమితి ఆధ్వర్యంలో ఎడ్యూటెక్ స్టడీ సెంటర్ పి గన్నవరం నందు ప్రజా గాయకుడు గద్దర్ 77 వ జయంతి సందర్భంగా రెండు తెలుగు రాష్ట్రాల్లో కొందరు సామాజిక సంఘ సేవకులు కవులకు ప్రజా గాయకుడు గద్దర్ జాతీయ సేవా పురస్కారము ప్రదానం చేశారు. ఈ సందర్భంగా మన్యం కవి నూనే రమేష్ ను గద్దర్ జాతీయ సేవా పురస్కారంతో సత్కరించారు. నూనే రమేష్ సాహిత్యంలో సామాజిక సేవలో చేస్తున్న సేవలను గుర్తించి ఈ పురస్కారం ప్రదానం చేశారు. మమత చారిటబుల్ ట్రస్టు



అధినేత కోరుకొండ జాన్, సభాధ్యక్షులు శ్రీశ్రీ కళా వేదిక సిఈఓ. కళారత్న డా కత్తిమండ ప్రతాప్ కుమార్, విశిష్ట అతిథులు కళా రత్న డా. కొండా నరసింహారావు, శంఖారావం వరల్డ్ ఫేమస్ కామాండెంట్/ ఎస్పీ ఏ పి ఎస్ పి యఫ్. ప్రత్యేక ఆహ్వానితులు డా. ఐఈ కుమార్, అన్నా మినిస్ట్రీస్ ఫౌండర్డ చైర్మన్ తదితరులు మన్యం కవి నూనే రమేష్ ను సన్మానించారు. రమేష్ జాతీయ పురస్కారం అందుకోవడంతో వారి స్వగ్రామం రేకపల్లిలో బంధువులు గ్రామస్తులు మండల పెద్దలు నూనే రమేష్ ను అభినందించారు. మరిన్ని పురస్కారాలు పొంది ఉన్నత స్థాయికి చేరుకోవాలని అభిలషించారు. తమ కుమారుడిని జాతీయ పురస్కారం వరించడం పట్ల నూనే రమేష్ తల్లిదండ్రులు నూనే అజరయ్య, శాంతి దంపతులు ఆనందం వ్యక్తం చేశారు.



ప్రజాభూమి ప్రతినిధి-కాజులూరు

## జగన్మోహనరావు సేవలు మరువలేనివి

**పదవీవిరమణ సభలో వక్తలు ప్రశంసలు.**

మాష్టారు జగన్మోహన్ రావు సేవలు మరువలేనిదని పలువురు వక్తలు ప్రశ్నించారు. ఈమేరకు శనివారం కాజులూరు మండలం కోలంక గ్రామంలో శ్రీ దంతులూరి వెంకటరాయప రాజా హైస్కూల్ లో ఉపాధ్యాయునిగా పనిచేసిన పేకేటి జగన్మోహనరావు పదవీ విరమణ సన్మానము ఘనం గా జరిగింది.ఈ కార్యక్రమానికి హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు వి .శివకుమారి అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథి గా స్కూల్ కరస్పాండెంట్ దంతులూరి అనంత వర్మ హాజరయ్యారు. గత 32 సంవత్సరాలు సైన్స్ ఉపాధ్యాయుడు గా పనిచేసి,విద్యార్థులను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దడంలో జగన్మోహనరావు చాలా కృషి చేశారని,చాలా మంది ఉన్నతమైన స్థాయిలో స్థిరపడ్డారని ఈసంధర్భంగా అనంత వర్మ అన్నారు.పదవీ విరమణ అనేది కేవలం వృత్తికి మాత్రమే అని జగన్మోహనరావు శేషజీవితం ఆరోగ్యంగా సంతోషంగా గడపాలని హెడ్మాస్టర్ శివకుమారి అన్నారు.ఓల్డ్ స్టూడెంట్స్ తరుపున ఓలేటి రమణ మూర్తి , హైస్కూల్ డైరెక్టర్ కొటికెలపూడి వెంకటరావు లు జగన్మోహనరావు కు ప్రత్యేక అభినందలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్లు డి కొండరాజు, బి రాముురాజు,డి దేవదానం రాజు, యాళ్ళ సత్యనారాయణలతో పాటు హైస్కూల్ సిబ్బంది వి ఎస్ ఆర్ వి ఎస్ ఎస్ మూర్తి ,కనుమూరి రామకృష్ణ, పి ఎం రామనాథ , ఎమ్ ఎస్ విజయరాణి, ఎస్ ఏ యున్నీసా, మంజు మరియు స్నేహితులు,గ్రామస్థులు,ఓల్డ్ స్టూడెంట్స్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం కి విచ్చేసిన అందరికీ జగన్మోహనరావు కృతజ్ఞతలు తెలిపారు.

## తిరుపతి లడ్డుపై కూటమి ప్రభుత్వం విష ప్రచారం

ప్రజాభూమి ప్రతినిధి-వి.ఆర్.పురం.

మహా పుణ్యక్షేత్రమైన కలియుగ వైకుంఠంగా భావించే తిరుమల తిరుపతి దేవస్థానం ప్రసాదం లడ్డూ తయారీలో వాడిన నెయ్యిలో జంతువుల కొవ్వు కలిసిందని ఆంధ్ర ప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి మాట్లాడడం, భక్తుల మనోభావాలకు భంగం కలిగించే విధంగా కూటమి ప్రభుత్వం విష ప్రచారం చేస్తుందని వైసీపీ మండల కన్వీనర్ మాదిరెడ్డి సత్తిబాబు అన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు రంపచోడవరం నియోజకవర్గంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఎమ్మెల్సీ అనంత బాబు, రంపచోడవరం నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు నాగులపల్లి ధనలక్ష్మి సూచనల మేరకు శనివారం చింతూరు, ఎటపాక, విఆర్ పురం, కూనవరం మండలాల మండల కన్వీనర్ల ఆధ్వర్యంలో వెంకటరెడ్డి పేట వెంకటేశ్వర స్వామి వారి గుడిలో వినతి పత్రం ఇచ్చే కార్యక్రమంనీ నిర్వహించారు. ఈసందర్భంగా వైసీపీ మండల కన్వీనర్ మాట్లాడుతూ



తిరుపతి లడ్డు విషయంలో సిబిఐ నివేదికలో ఎక్కడా కూడా నెయ్యిలో కల్తీ జరగలేదని ధ్రువీకరించిందనీ, అంతేకాకుండా సుప్రీంకోర్టు కూడా నెయ్యిలో కల్తీ జరగలేదని స్పష్టంగా తేల్చి చెప్పిందనీ అన్నారు. విషప్రచారం చేస్తున్న కూటమి ప్రభుత్వానికి ఆ వెంకటేశ్వర స్వామి వారు మంచి బుద్ధిని ప్రసాదించాలని భగవంతుణ్ణి ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో ఆర్టిఐ విభాగం జిల్లా అధ్యక్షులు బొడ్డు సత్యనారాయణ, జిల్లా అధికార ప్రతినిధి చిక్కాల బాలకృష్ణ, ఎస్సీ సెల్ నాయకులు చీమల కాంతారావు, మండల నాయకులు వడ్డాణపు రాజారావు, మోడెమ్ నరేష్, ముంజపు రాంబాబు, గూటాల ముత్యాలరావు, రేఖపల్లి ఎస్సీ కాలనీ యూత్ చీమల శంకర్, పరకా రాజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో కూటమి పెరుగుతూ సంక్షేమం అభివృద్ధి పదంలో దూసుకుపోతున్నాయి..

**- ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ**

ప్రజా భూమి ప్రతినిధి-ఏలేశ్వరం



ఏలేశ్వరం మండలం కొత్త యర్రవరం గ్రామంలో ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా చేతులు మీదుగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ లు వృద్ధులకు, వితంతువులకు, వికలాంగులకి శనివారం అందజెసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్తిబాబు మాట్లాడుతూ ఫిబ్రవరి నెలలో మొదటి రోజున ఆదివారం కావడంతో ఒక్కరోజు ముందుగానే జనవరి 31వ తేదీ శనివారం కూటమి ప్రభుత్వం లబ్ధిదారులకు పెన్షన్ అందజేయడం జరిగిందన్నారు. పింఛన్ తీసుకున్న ప్రతి ఒక్కరూ వాళ్ళ ఆనందాన్ని వ్యక్తం చేసారు. కూటమి ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమంలో ముందుకు దూసుకుపోతుందని ఎమ్మెల్యే తెలిపారు. లబ్ధిదారులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మంచి ప్రభుత్వం సంతోషాన్ని వ్యక్తం చేశారు. అలాగే ఈ ప్రభుత్వంలో సంక్షేమం, అభివృద్ధి రెండు సమానంగా జరుగుతున్నయని అని చెప్పారు.ఈ కార్యక్రమంలో బస్వా ప్రసాద్, మైరాల కనకారావు , ఆకుల నాని గంగిరెడ్ల మణికంఠ , గంగిరెడ్ల చిన్నా,నక్కా క్రిష్ణ చిలకమర్తి మునియ్య ,కోన సూరిబాబు ,కేలంగి చిన్నయ్యమ్మ ,యర్రా సత్తిబాబు ,కొలిమళ్ళ చంటి ,ఉగ్గిన సతీష్,చెన్నా ఏసు , కోసూరి శ్రీను , కర్రి వరలరావు , పుర్రె వీరబాబు ఆర్సీ శ్రీను ,కొసిరెడ్డి బాబ్జీ ,బాలెం రాంబాబు ,రాజు ,గోపు రాజా,ఎం పి డి ఓ డిప్యూటీ ఎంపీడీఓ సెక్రటరీ గోవిందు , స్వర్ణ పంచాయతీ సిబ్బంది,వి ఆర్ ఓ ,మండలం నాయకులు ,కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాపికొండల పర్యటనలో ఓఎస్డి ఆకుల వెంకట రమణ



ప్రజాభూమి, ప్రతినిధి-వి.ఆర్.పురం

గతంలో చింతూరు ఐటీడీ పీవోగా విధులు నిర్వహించిన ఆకుల వెంకటరమణ, ప్రస్తుతం మంత్రి నారా లోకేష్ వద్ద ఓఎస్డి గా విధులు నిర్వహిస్తున్న ఆయన స్నేహితులతో కలిసి శనివారం పాపికొండల అందచందాలను తిలకించేందుకు వచ్చారు. రాజమండ్రి వైపు నుంచి స్నేహితులతో కలిసి పాపికొండలను సందర్శించేందుకు వచ్చిన సందర్భంగా వి.ఆర్.పురం మండల జడ్పిటిసి వాల్ల రంగారెడ్డి, శ్రీరామగిరి రామాలయ దేవస్థాన కమిటీ చైర్మన్ పెందుర్తి సుదర్శన్, టీడీపీ మాజీ మండల అధ్యక్షుడు ఆచంట శ్రీనివాసరావు, పలువురు నాయకులు, స్థానికులు ఆయనను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మండలంలో ప్రస్తుతం ఎదురవుతున్న మౌలిక వసతుల కొరత, అభివృద్ధి పనుల ఆలస్యం, ప్రజలకు సంబంధించిన ఇతర సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఈ విషయాలను మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. దీనికి స్పందించిన ఆకుల వెంకటరమణ ప్రజల సమస్యలపై సానుకూలంగా స్పందిస్తూ, వీలైనంత త్వరగా మంత్రి లోకేష్‌ను కలిపే విధంగా ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారానికి తనవంతు సహకారం అందిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా తమ సమస్యల పై సానుకూలంగా స్పందించిన ఆయనకు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.